


న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 65 వెల : 4 మంగళవారం 18 ఫిబ్రవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# మోడీకి మాత్రమే మర్యాదా?
## భారతీయులకు ఉండదా?

**అమెరికా :**కలిసినంతనే పొగడ్తలు.. ఆత్మీయ ఆలింగనాలు.. మిత్రుడిగా గొప్పగొప్ప మాటలు. ఇలాంటివన్నీ భారత ప్రధాని నరేంద్ర మోడీ.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కలిసిన ప్రతి సందం ర్భంలోనూ చూస్తాం. భారతదేశంతో అమెరికాకు ఉన్న అనుబ ంధం గురించి కానీ.. ఇద్దరి మధ్య ఉన్న ఆత్మీయ బంధం గురి ంచి అదే పనిగా మాట్లాడే అమెరికా అధ్యక్షుడు.. చేతల వరకు వచ్చేసరికి మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించటం దేనికి నిదర్శనం?నిజమే కొందరు భారతీయులు అక్రమ మార్గంలో అగ్రరాజ్యానికి చేరుకోవటం.. తప్పుడు పద్ధతుల్లో వెళ్లిన వారిని అధికారులు అదుపులోకి తీసుకోవటాన్ని కాదనలేం. దాన్ని సమర్థించుకోవటం కూడా సరి కాదు. కాకుంటే.. అలా తప్పులు చేసే వారిని తిరిగి వారి దేశానికి పంపించే క్రమంలో



గౌరవపూర్వకంగా తిరిగి పంపితే పోయేదేముంది? అలా పంపే దేశాల విషయంలో అమెరికా వ్యవహరించే తీరును కొన్ని దేశాలు తప్పు పట్టటమే కాదు.. అమర్యాదగా తమ ప్రజల్ని తిరిగి పంపిన పక్షంలో విమానాల్ని తమ భూభాగంలోకి అనుమతిం చమంటూ కరాఖండిగా చెప్పేసిన వైనాల్ని చూస్తున్నాం.దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమెరికాకు వెళ్లి.. అగ్రరాజ్య అధినేత ట్రంప్ ను కలిసి.. కుశల ప్రశ్నలు వేసి.. ముచ్చట్లు పెట్టుకో వటం.. మోడీ కోసం మంచి విందును ఏర్పాటు చేయటం లాం టివి చాలానే చేశారు. తన కంటే మంచి బేరగాడిగా మోడీకి కితాబు కూడా ఇచ్చారు. ఇన్ని చెప్పిన ట్రంప్ ను .. ఎప్పటిలానే భుజం మీద ఆత్మీయంగా చరిచే మోడీ.. తన వాళ్లను తిరిగి పంపే విషయంలో గౌరవంగా పంపాలన్న మాటను గట్టిగా చెప్పి ఉండొచ్చు కదా? మిత్రుడిగా ఆ మాత్రం చేయలేరా? తాజాగా దేశానికి వచ్చిన రెండు విమానాల్లోని భారతీయుల చేతులకు.. కాళ్లకు బేడీలు వేయటం..

# కొత్త రేషన్ కార్డులపై
## సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్ :**తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికి రేవంత్ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. ఆలస్యం చేయకుండా కొత్త రేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలని నిర్ణయం తీసు కుంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులందరికీ కార్డులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు లేని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయా జిల్లాల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. సోమవారం కొత్త రేషన్ కార్డులకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి పలు డిజైన్లను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల గురించి చర్చ నడుస్తున్న సంగతి తెలిసిందే. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఇప్పటిదాకా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితాలను ప్రభుత్వం సిద్ధం చేసింది. నూతనంగా దరఖాస్తులు చేసుకునే వారికి కూడా ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది.

# ఫామ్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై నిషేధం
## కొనుగోలుదారులను హెచ్చరించిన హైడ్రా చీఫ్



**హైదరాబాద్:**హైదరాబాద్ నగరంలో, చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్లాట్లు కొనుగోలు చేసే వారికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక సూచన చేశారు. ఫామ్ ప్లాట్ల పేరిట అనుమ తులు లేని లేఔట్లలో ప్లాట్లను కొన ుగోలు చేయవద్దని హితవు పలికారు. అనుమతులు లేని లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే ఆ తర్వాత ఇబ్బందులు పడాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఫామ్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై నిషేధం ఉందని, అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలంలోని లక్ష్మీగూడ గ్రామ సర్వే నెంబర్ 50లోని 1.02 ఎకరాల్లో ఫామ్ ప్లాట్ల పేరిట లేఔట్ వేసి అమ్ముతున్నారంటూ హైడ్రాకు ఫిర్యాదు అందిందని రంగనాథ్ వెల్లడించారు. నిబంధనల మేరకు ఎక్కడా ఫామ్ ప్లాట్లను విక్రయించడానికి లేదని ఆయన వెల్లడించారు. ఫామ్ ల్యాండ్ అంటే 2 వేల చదరపు మీటర్లు లేదా 20 గుంటల స్థలం ఉండాలని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఫామ్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయరాదని స్టాంపులు అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

# అట్టుంటాది ట్రంప్ తోని...
## కారు రేసులో బీస్ట్...



**అమెరికా:**తన సొంత రాష్ట్రమైన ఫ్లోరిడాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా మొదలైన "ది డెటోన-500" మోటార్ రేసు ప్రారంభానికి డొనాల్డ్ ట్రంప్అమెరికా అధ్యక్షుడిగా బాధ్య తలు స్వీకరించిన తర్వాత తనదైన నిర్ణ యా లతో ట్రంప్ దూకుడు ప్రదర్శిస్తోన్న సంగతి తెలిసిందే. అయితే.. ఈ దూకుడు పరిపా లనలోనే కాదు.. మిగిలిన విషయాల్లోనూ చూపిస్తుండటం గమనార్హం. అందుకు తాజా ఉదాహరణ తన సొంత రాష్ట్రమైన ఫ్లోరిడాలో జరిగిన "ది డెటోనా-500" మోటర్ రేసు ప్రారంభ వేడుకల్లో చోటు చేసుకుంది. అవును... తన సొంత రాష్ట్రమైన ఫ్లోరిడాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా మొదలైన "ది డెటో న-500" మోటార్ రేసు ప్రారంభానికి డొనా ల్డ్ ట్రంప్ అధ్యక్షుడి మోటర్ కేడ్ లో వాడే తన కారు "ది బీస్ట్"ను కూడా పంపారు. ఈ సమ యంలో అది ప్రేక్షకులను ఉత్సాహపరుస్తూ రెండు ల్యాప్ లను కూడా పూర్తి చేసింది.ఇక్కడ మరింత ఆసక్తికర విషయం ఏమిటంటే... ఆ సమయంలో ప్రెసిడెంట్ ట్రంప్ తన మనమరాలు కరోలినాతో కలిసి ఆ కారులోనే ఉన్నట్లు వైట్ హౌస్ విడుదల చేసిన వీడి యోను బట్టి తెలుస్తోంది.(

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..
### త్వరలోనే 25 వేల పోస్టులతో ఉద్యోగ నోటిఫికేషన్లు!



**హైదరాబాద్ :**మరో 15-20 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకొస్తామని మంత్రి దామో దర రాజనర్సింహ వెల్లడించారు. సుప్రీంకోర్టు తీర్పు, రాష్ట్ర సర్కారు కృతనిశ్చయంతో ఎస్సీ వర్గీక రణ సాధ్యం అయిం దని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టం రాగానే వెంటనే 25 వేల పోస్టులతో వివిధ పోస్టుల భర్తీకి ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని మంత్రి చెప్పారు.

## విద్యార్థులకు కూటమి సర్కారు తీపికబురు..
### త్వరలోనే అకౌంట్ల లోకి 15 వేలు



**ఆంధ్రప్రదేశ్:**ఆంధ్రప్రదేశ్ లోని విద్యార్థులకు సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఎన్నికల హామీ ప్రకారం సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్క టిగా నెరవేరుస్తున్న ప్రభుత్వం.. త్వరలోనే మరో హా మీని కూడా నిలబెట్టుకోనుందని తెలుస్తోంది. తల్లికి వందనం.. ఈ పథకంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు శ్రీకారం చుట్టింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా దీన్ని అమలు చేయాలని చంద్రబాబు నాయుడు భావిస్తున్నారట. ఈ పథకం కింద బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15000 అందిస్తామని సీఎం వెల్లడించారు.

# కేసీఅర్ అంటే యునానిమస్

**హైదరాబాద్ :**ఆ తరువాత 1982లో తెలుగుదేశం పార్టీని ఎన్టీఅర్ పెట్టడంలో అందులో చేరి 1983లో టికెట్ సాధించి సిద్దిపేట నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఆనాటికి ఆయన వయసు 29 ఏళు ్ళ. అయితే ఆ ఎన్నికల్లో ఆ యన ఓటమి పాలు అయ్యారు. అయితే 19 85లో మొదటిసారి గెలిచి అసెంబ్లీకి వెళ్ళారు. అలా 1989, 1994, 1999లలో ఏకంగా నాలుగు సార్లు ఇరవై ఏళ్ళ పాట్లు సిద్ధిపేటను ఏలారు.చంద్రబాబు సీఎం గా ఉండగా రవా ణా శాఖ మంత్రిగా పనిచేశారు. 1999లో ఆయనకు మంత్రి పదవి దక్కలేదు ఉప సభాపతి హోదా లభించింది. అది కాస్తా అసంతృప్తిగా మారి 2000లో ఆయన పార్టీ నుంచి బయటకు వచ్చారు. 2021లో టీఆర్ఎస్ అన్న పార్టీని పెట్టారు. ఇక అక్కడ నుంచి కేసీఅర్ లో ఉద్యమకారుడు



బయటకు వచ్చారు. ఆయన పద్నాలుగేళ్ళ పాటు చేసిన పోరాటానికి ఫలితంగా తెలం గాణా రాష్ట్రం వచ్చింది. రెండు సార్లు కేసీఅర్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. తెలంగా ణాను కొట్లాడి తీసుకుని వచ్చిన నేతగా ప్రసిద్ధం అయ్యారు.ఇక 2004 నుంచి 2014 మధ్యలో కేసీఆర్ కేంద్రంలో మంత్రిగా కొన్నాళ్ళు పనిచేశారు. ఇలా ఆయన రాజకీయ జీవితం పరిపూణంగానే సాగింది. ఇక కేసీఆర్ తాజా పుట్టిన రోజుతో 71 ఏళ్ళు నిండి 72వ ఏట అడుగుపెడుతున్నారు. మరో మూడేళ్ళలో తెలంగాణాకు ఎన్నికలు ఉన్నాయి. మరోసారి బీఆర్ఎస్ గెలిస్తే కేసీఆర్ 75 ఏళ్ళ వయసులో అచ్చం చంద్రబాబు మాదిరిగానే మూడవసారి సీఎం అవుతారు అని అంటున్నారు.ఇదిలా ఉంటే కేసీఅర్ ని రాజకీయంగా ఎంతలా విభేదించినా ఆయనతో స్నేహాన్ని అను బంధాన్ని అంతా కోరుకుంటారు. ఆయనకు అందరూ ఇష్టులే ఉన్నారు. ఇక ఉమ్మడి ఏపీని విడదీసి తెలంగాణాను సాధించినా ఏపీలో ఆయనకు మంచి ఫాలోయింగ్ ఉంది.
కేసీఅర్ కి ఏపీ రాజకీయ నాయకత్వాలు కూ డా అంతా యునానిమస్ గా గ్రీట్ చేస్తారు. ఆ యన పుట్టిన రోజున ఏపీలోని కూటమి ఎ ార్టీల పెద్దలతో పాటు వైఎస్సార్ నుంచి కూడా గ్రీటింగ్స్ రావడం విశేషం.

# కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్
## దాన్ని బండకేసి బాదండి..
### మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే ప్రభు త్వం ఉంటుందో ఊడుతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యా నించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి ఒక్క తప్పు చేయాలని అంటేఐఏఎస్ లు మూడు తప్పులు చేస్తున్నారని వ్యాఖ్యానించడం సిగ్గు చేటన్నారు. సీఎంగా ఉంటూ అవినీతిని, తప్పులను నిరోధించాల్సింది పోయి తప్పులు చేయాలని చెప్పడమేంటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రే అవినీతి, తప్పులు జరుగుతున్నాయని ఒప్పుకున్నట్లయిందన్నారు. రాష్ట్రంలో మంత్రుల మధ్య, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చిందన్నారు.కొందరు మంత్రులు సొంత దుకాణాలు ఓపెన్ చేసి ప్రతి పనికి 15శాతం చొప్పున కమీషన్లు దండుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రతి నిరుద్యోగికి రూ.56 వేల నిరుద్యోగ భృతి, ప్రతి మహిళకు స్కూటీ, తులం బంగారం, ప్రతి ఉద్యోగికి పీఆర్సీ, 4 డీఏలు, రైతులకు రైతు భరోసా, బోనస్, రుణమాఫీ బాకీ పడిందన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదినం



**నారాయణపేట్/మద్దూర్, ఫిబ్రవరి 17:** మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు జన్మదినాన్ని సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపు కున్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కా ర్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఆ తర్వాత జిల్లా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వేపూరి రాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి ఉన్నారు. అదేవిధంగా, దామరగిద్ద మండల కేంద్రంలోని సంజీవరాయ గుడి వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుభాష్ కేక్ కట్ చేశారు. అనం తరం ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, మొక్కలు నాటారు. కానుకుర్తి గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కరకుమారి, వెంకట్‌రెడ్డి, ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మరికల్ మండల కేం ద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య కేక్ కట్ చేశారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ధన్వాడలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు గండి బాల్‌రాజు, నాయకులు పాల్గొన్నారు. కోస్గి ప్రభుత్వ ఆసుపత్రిలో బీఆర్ ఎస్ నాయకులు రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. కొత్తపల్లిలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, నాయకులు ఉన్నారు. కృష్ణలో జడ్పీటీసీ మాజీ సభ్యురాలు అంజనమ్మ తనయుడు శివరాజ్ పాటిల్ కేక్ కట్ చేశారు.

# సింగరేణి ఉన్నతి కోసం కృషి చేసేవాళ్లకే ప్రాధాన్యం
## అధికారులతో సిఎండి బలరామ్ స్పష్టం

**హైదరాబాద్ :** సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్తే ప్రతీ ఒక్క అధికారి, ఉద్యోగికి ప్రథమ కర్తవ్యం కావాలని.. ఇందుకోసం అందరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిందేనని.. అలసత్వం ప్రదర్శించే వాళ్లకు కంపెనీలో స్థానం ఉండదని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి వీలుగా సంస్థ భవిష్యత్ కోసం వచ్చే పదేళ్లకు అవసరమైన ప్రణాళికలను ప్రతీ విభాగం అధిపతులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణిలో పని చేస్తున్న అందరికీ కంపెనీ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పునరుద్ఘాటించారు.సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల జీఎంలు, 39 గనులకు సంబంధించిన ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లతో తొలిసారిగా సింగరేణి భవన్ లో నేడు ఒక్కొక్క ఏరియా జీఎంతో ముఖాముఖి సమీక్ష నిర్వహించారు. ఇందులో ఆయా ఏరియాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు.. ఇప్పటి వరకు సాధించిన పురోగతిని తెలుసుకొని.. రానున్న 43 రోజుల్లో మిగిలిన లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా సాధించాలని ఆదేశించారు. రోజుకు 2.6 లక్షల టన్నుల బొగ్గు




ఉత్పత్తి, రవాణా జరగాలన్నారు. అలాగే 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తిలో రక్షణ, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అదే సమయంలో రవాణా విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బొగ్గు రవాణా సాఫీగా జరిగేలా రైల్వే, వినియోగదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉండాలన్నారు. నూతన గనుల విషయంలో అపరిష్కృతంగా ఉన్న భూ సేకరణ, పర్యావరణ అనుమతులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్పోరేట్ జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు.ఇటీవల తాను బెల్లంపల్లి, రామగుండం రీజియన్లలోని 20 గనుల్లో చేపట్టిన పర్యటనలో కార్మికుల నుంచి తెలుసుకున్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల్లో నైపుణ్యాల పెంపుదల, గనుల్లో మ్యాన్ రైడింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావడం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అన్ని అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు.సంస్థ నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్పోరేట్ జీఎంలు తోడ్పాటు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, నాణ్యత పెంపుదలతోపాటు, భూ గర్భ గనులకు సంబంధించి టబ్బులను అందుబాటులో ఉంచేలా చూడటం, ప్రాసెస్డ్ ఓవర్ బర్డెన్ నిల్వలను ఉంచుకోవడం, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, గైర్హాజరీలను నివారించేలా కౌన్సిలింగ్ నిర్వహించడం తదితర అన్ని చర్యలను చేపట్టడం ద్వారా ఉత్పత్తికి దోహదపడవచ్చన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మళ్లీ జైలుకు మాజీ ఎంపీ నందిగం సురేశ్..



**పల్నాడు జిల్లా:**వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ మళ్లీ జైలుకు వెళ్లనున్నారు. ఓ కేసు విషయంలో పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో కోర్టులో లొంగిపోయిన ఆయనకు న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. అమరావతిలో ఓ మహిళపై దౌర్జన్యం చేశారని నందిగం సురేశ్ పై కేసు నమోదైంది. అయితే ఈ కేసులో పోలీసుల చర్యలకు ముందుగానే మాజీ ఎంపీ సురేశ్ కోర్టులో లొంగిపోయారు. కోర్టులో లొంగిపోతే బెయిల్ వస్తుందన్న ఆలోచనతో ఆయన రాగా, న్యాయమూర్తి అనూహ్యంగా రిమాండ్ విధించినట్లు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాజీ ఎంపీ సురేశ్ పై వరుస కేసులు నమోదవుతున్నాయి. మంగళగిరిలో పార్టీ కార్యాలయంపై దాడి కేసులో తొలుత అరెస్టు అయిన సురేశ్ జైలుకు వెళ్లారు. ఆ కేసులో బెయిల్ వచ్చిన వెంటనే 2020లో వెలగపూడిలో చోటుచేసుకున్న ఓ హత్యకేసులో మాజీ ఎంపీని అరెస్టు చేశారు. దీంతో ఈ కేసులో బెయిల్ వచ్చేవరకు ఆయన 145 రోజులు రిమాండ్ ఖైదీగా జైలు జీవితం గడిపారు.వెలగపూడికి చెందిన మరియమ్మ హత్యకేసులో బెయిల్ వచ్చిన నందిగం సురేశ్ జనవరి 30న విడుదలయ్యారు. దాదాపు 17 రోజులుగా బయటే ఉన్న ఆయనపై తాజాగా అమరావతికి చెందిన మహిళ ఫిర్యాదు చేయడంతో మళ్లీ జైలుకు వెళ్లాల్సివచ్చిందంటున్నారు. అయితే ఈ కేసులో పోలీసు చర్యలకు ముందే ఆయన కోర్టులో లొంగిపోవడం గమనార్హం.

## 12 రోజుల తర్వాత ఢిల్లీకి కొత్త సీఎం..




**ఢిల్లీ:**ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడిన ఢిల్లీలో ఇప్పటికీ సీఎం ఎవరో తేలలేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. తమ పరిధిలోని ప్రాంతానికి సీఎంను ఎంపిక చేయడంలో జాప్యం చేస్తోంది. 27 ఏళ్ల తర్వాత దేశ రాజధానిలో గెలిచిన బీజేపీ.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 12 రోజుల సమయం తీసుకుంటోంది.ఢిల్లీ చిన్న రాష్ట్రం. అక్కడ ఉన్నదీ 70 సీట్లే. మహారాష్ట్ర వంటి అతిపెద్ద రాష్ట్రంలోనే.. పోటీ అధికంగా ఉన్నచోటనే కొద్ది రోజుల్లో ముఖ్యమంత్రి ఎవరో తేల్చేసింది బీజేపీ. ఢిల్లీలో మాత్రం 12 రోజుల సమయం తీసుకుంటోంది. కాగా, గురువారం కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం జరిగే అవకాశం ఉంది. ముందుగా బుధవారం బీజేపీ శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. ప్రమాణం.. ప్రఖ్యాత రాంలీలా మైదానంలోనే జరిగే అవకాశం ఉంది.వాస్తవానికి సోమవారమే ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశం తలపెట్టారు. కానీ, అంతలోనే వాయిదా వేశారు. కొన్ని రోజులుగా ఢిల్లీ సీఎం పదవికి ఉన్నత స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. పర్వేష్ వర్మ, ఆశిష్ సూద్, రేఖా గుప్తా సహా పలువురి పేర్లపై ఊహాగానాలు వస్తున్నాయి. ప్రధాని మోదీ అమెరికా నుంచి తిరిగి వచ్చేవరకు సమయం తీసుకున్నారు.సీఎం రేసులో పర్వేష్ వర్మ ముందంజలో ఉన్నా.. జాతీయ నాయకులతో సన్నిహిత సంబంధాలున్న ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యదర్శి, జనక్ పురి ఎమ్మెల్యే ఆశిష్ సూద్ పేరు కూడా వినిపిస్తోంది. మహిళా నేతల్లో షాలిమార్ బాగ్ ఎమ్మెల్యే రేఖా గుప్తా పేరునూ పరిశీలిస్తున్నారు. అత్యంత సీనియర్ నాయకుడు, ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రోహిణి ఎమ్మెల్యే విజేందర్ గుప్తా, మాలవీయనగర్ ఎమ్మెల్యే సతీష్ ఉపాధ్యాయ, ఆర్ఎస్ఎస్ మద్దతు బలంగా ఉన్న జితేంద్ర మహాజన్, గ్రేటర్ కైలాష్ నుంచి గెలిచిన శిఖా రాయ్ ను కూడా పరిగణిస్తున్నారు.మహిళ లేదా పూర్తిగా కొత్త వ్యక్తిని సీఎంగా ఎంపిక చేసే చాన్స్ ఉందని సూచనప్రాయంగా చెబుతున్నారు. మంత్రి పదవులకు 15 మంది ఎమ్మెల్యే పేర్లను షార్ట్ లిస్ట్ చేసినట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి. కొత్త ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి ఉండే అవకాశం లేదట.

## 'చైనా శత్రువు కాదు'... కాంగ్రెస్ నేత వ్యాఖ్యలపై మొదలైన దుమారం!



**చైనా:**భారత్ చైనా మధ్య కోల్డ్ వార్ నడుస్తున్న సంగతి తెలిసిందే! బోర్డర్ లో చైనా సైన్యం కవ్వింపు చర్యలు.. ముందుకు దూసుకు వచ్చే పనుల నడుమ భారత్ తో ఆ దేశానికి సమస్యలు చాలానే ఉన్నట్లు చెబుతారు. అయితే.. చైనా విషయంలో భారత్ వైఖరిపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెను దుమారం రేపుతున్నాయి.అవును... చైనాను భార తదేశం శత్రువులా చూడొద్దని.. చైనా నుంచి వచ్చే ముప్పు ఊహించని విధంగా ఉంటుందని.. ఆ దేశాన్ని గౌరవించాల్సిన సమయం ఆసన్నమైందని.. భారత్ తన వైఖరి మార్చుకొని చైనాను శత్రువులా చూడటం మానుకోవాలని.. తొలి నుంచి చైనాతో అనుసరిస్తున్న వైఖరి ఇరు దేశాల మధ్య శత్రుత్వాన్ని పెంచుతోందని సూచించారు శామ్ పిట్రోడా.ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర వివాదాస్పదమవుతున్నాయి. ఈ సందర్భంగా బీజేపీ నేతలు కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడాపై విరుచుకుపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి చైనా పట్ల ఉన్న వ్యామోహానికి మూలకారణం 2008లో చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ (సీసీపీ) తో కాంగ్రెస్ పార్టీకి కుదిరిన అవగాహన ఒప్పందం అని భారతీయ జనతా పార్టీ పేర్కొంది.మన భూమిలో 40,000 చదరపు కిలోమీటర్లను చైనాకు వదులుకున్న వారికి ఇప్పటికీ డ్రాగన్ నుంచి ఎలాంటి ముప్పు కనిపించడం లేదు.. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బీ.ఆర్.ఐ) ప్రకటించడానికి ఒకరోజు ముందు కాంగ్రెస్ చేసిన ఈ వ్యాఖ్యల్లో రహస్యం దాగి ఉందని బీజేపీ జాతీయ ప్రతినిధి తుహిన్ సిన్హా తెలిపారు.ఇదే సమయంలో... రాహుల్ గాంధీ కుడిభుజం అయిన శామ్ పిట్రోడా.. చైనా మన శత్రువు కాదని చెబుతూ ఆ దేశంపై అంతులేని ప్రశంసలు కురిపిస్తున్నారని.. వీరికి ఎల్లప్పుడూ చైనా, పాకిస్థాన్ ప్రయోజనాలకంటే ఎక్కువగా ఉంచడం వెర్రితనమని మరో బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి ఆరోపించారు.

## ఇంటర్ హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్..
### స్కాన్ చేస్తే చాలు అడ్రస్ చెప్పేస్తుంది!



**హైదరాబాద్:**ఈ ఏడాది తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ఇంటర్ బోర్డు గుడ్ న్యూస్ చెప్పింది. ఈ సారి హాల్ టికెట్లపై పరీక్షా కేంద్రం అడ్రస్ క్యూఆర్ కోడ్ రూపంలో ఉండనుంది. హాల్ టికెట్ పై ఉన్న ఆ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయగానే పరీక్షా కేంద్రం వివరాలు, అడ్రస్ తెలిసిపోతాయి. ప్రతి ఏడాది విద్యార్థులు పరీక్షా సెంటర్లకు చేరుకోవడానికి ఇబ్బందులు పడుతూ పరీక్షలకు దూరం అవుతుండగా.. ఆ సమస్యలకు తావు లేకుండా ఇంటర్ బోర్డు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తోంది. ఆ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయగానే.. విద్యార్థులు ఉన్న లొకేషన్ నుంచి పరీక్షా కేంద్రం ఎంత దూరమో.. ట్రాఫిక్ ఎలా ఉందో.. ఎంత సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకోగలరో వంటి వివరాలు తెలుసుకోవచ్చు. వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు సులభంగా పరీక్షా కేంద్రాన్ని చేరుకునేందుకు ఇంటర్ బోర్డు ఇలా ప్రత్యేక ఏర్పాట్లను చేస్తోంది.అనేక కళాశాలలకు ఒకేలాంటి పేర్లు ఉన్నప్పటికీ సెంటర్ కోడ్ భిన్నంగా ఉండడం వల్ల విద్యార్థులు తరచూ గందరగోళానికి గురవుతారు. అలాంటి వారికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది. క్యూఆర్ కోడ్ తో పాటు ఇంటర్ హాల్ టికెట్ల పై ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్(ఐవీఆర్), పరీక్షా కేంద్రం, జిల్లా అధికారి, రాష్ట్ర హెల్ప్ లైన్ కాంటాక్ట్ నంబర్లు కూడా ఉంటాయి. వారికి ఫోన్ చేసి కూడా అడ్రస్ తెలుసుకోవచ్చు. ఇంటర్ హాల్ టికెట్ పై ఐవీఆర్ నంబర్ ను మొదటి సారిగా ముద్రిస్తున్నారు. హాల్ డౌన్ లోడింగ్ సహా ఇతర సాంకేతిక సమస్యల పరిష్కారానికి ఇది ఉపయోగపడుతుంది. పరీక్షా కేంద్రం అడ్రస్.. కాలనీ, ఏ ప్రాంతంలో ఉందో పూర్తి వివరాలు హాల్ టికెట్ పై ఉండనున్నాయి. ఈ ఏడాది 4,88,336 మంది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు,చేసుకున్నారు.

# విద్యారంగం అభివృద్ధిపై నీతి ఆయోగ్ ఆసక్తికర నివేదిక!

**హైదరాబాద్:**మనకు స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకూ దేశంలో విద్యా వ్యవస్థ అంచెలంచెలుగా విస్తరిస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కేంద్ర విద్యాశాఖ వెల్లడించింది.దేశానికి స్వాతంత్రం వచ్చే సమయానికి గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో (జీఈఆర్) 0.4 శాతంగా ఉండగా.. అది 2021-22 నాటికి ఏకంగా 71 రెట్లు పెరిగి 28.4 శాతానికి చేరినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇక.. క్వాక్వారెల్లి సైమండ్స్ (క్యూఎస్) వరల్డ్ ర్యాంకింగ్స్ తో దీన్ని పోల్చుకుంటే.. భారతీయ విద్యా వ్యవస్థ 318 శాతం పెరుగుదలను నమోదు చేసిందని కేంద్ర విద్యాశాఖ వెల్లడించింది.అవును... మనకు స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకూ దేశంలో విద్యా వ్యవస్థ అంచెలంచెలుగా విస్తరిస్తూ అభివృద్ధి పథంలో దూసుకు పోతోందని కేంద్ర విద్యాశాఖ వెల్లడించింది. ప్రధానంగా పదేళ్ల ఎన్డీయే హయాంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చామని.. అందువల్ల గ్రామ స్థాయి నుంచి దేశ రాజధాని వరకూ ఈ




పురోగతి సాధ్యమైనట్లు తెలిపింది. ఈ మేరకు ఘణాంకాలు విడుదల చేసింది.ఇలా క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్స్ తో దీన్ని పోల్చుకుంటే ఇండియన్ ఎడ్యుకేషన్ సిస్టం 318 శాతం పెరుగుదలను నమోదు చేసిందని.. ఇది జీ-20 దేశాల్లోనే అత్యధిక వృద్ధి, పురోగతి అని కేంద్ర విద్యాశాఖ ప్రకటించింది. ఈ సందర్భంగా దేశంలోని యూనివర్శిటీలు నాణ్యమైన విద్యను అందించడంపై నీతి ఆయోగ్ ఈనెలలో ఓ నివేదిక విడుదల చేసింది.

ఈ నివేదికలో స్టేట్ పబ్లిక్ యూనివర్శిటీలు (ఎస్.పీ.యూ) సుమారు 3.25 కోట్ల మంది విద్యార్థులకు సేవలు అందిస్తున్నట్లు పేర్కొంది. 2035 నాటికి ఈ సంఖ్యను రెట్టింపు చేసే లక్ష్యంతో నూతన విద్యా విధానం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు వివరించింది.వాస్తవానికి 1947లో స్వాతంత్రం వచ్చేనాటికి దేశంలో ఉన్న విశ్వవిద్యాలయాలు, కళాశాలల ద్వారా 2.38 లక్షల మంది విద్యార్థులు మాత్రమే విద్యను అభ్యసిస్తున్నారని.. అప్పట్లో యూనివర్శిటీల్లో విద్యార్థుల హాజరు నమోదు కేవలం 14 శాతం ఉండటంతో ఆ రోజుల్లో విద్యా వ్యవస్థ ఆందోళనకరంగా ఉండేదని నీతి ఆయోగ్ తెలిపింది.అయితే... నాటి నుంచి నేటి వరకూ ప్రభుత్వాల చర్యల కారణంగా భారతదేశ విద్యారంగం చెప్పుకోదగ్గ పురోగతి సాధించిందని.. ఇందులో భాగంగా ప్రస్తుతం విద్యార్థుల హాజరు వెల్లడించింది.

# లోకేశ్ డివోషనల్ ట్రిప్..

**ప్రయాగరాజ్ :**ఏపీలో కూటమి నేతలు వరుస డివోషనల్ ట్రిప్స్ ఆసక్తికరంగా మారుతున్నాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కేరళ, తమిళనాడు ఆలయాల సందర్శన పూర్తి చేసుకుని రెండు రోజుల క్రితమే రాష్ట్రానికి రాగా, తాజాగా యువనేత, మంత్రి నారా లోకేశ్ ఉత్తరాది యాత్రకు వెళ్లారు. ఫ్యామిలీతో సహా ఆధ్యాత్మిక యాత్రకు వెళ్లిన లోకేశ్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో మహా కుంభమేళా జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రపంచం నలుమూలల నుంచి కోట్లాది మంది భక్తులు ఈ మహాక్రతువుకు వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. జనవరిలో ప్రారంభమైన ఈ మహాకుంభమేళా ఈ నెల 26 వరకు కొనసాగుతుంది. ఇప్పటివరకు సుమారు 50 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం చెబుతోంది. కాగా, ఈ మహాక్రతువులో పాల్గొనేందుకు యువనేత లోకేశ్, భార్య బ్రాహ్మణి, కుమారుడు దేవన్ష్ ను తీసుకుని వెళ్లారు.త్రివేణి సంగమంలో స్నానాలు చేసిన అనంతరం పూర్తిగా డివోషనల్ గెటప్ లో లోకేశ్ కుటుంబంతో సహా తీసుకున్న ఫొటో వైరల్ అవుతోంది. ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలో చదువుకున్న లోకేశ్ హిందూ మత విశ్వాసాలను పక్కాగా ఆచరించడం ఆసక్తి రేపుతోంది. మహాకుంభమేళాలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. కాగా, మహాకుంభమేళాకు వెళ్లిన లోకేశ్ అనంతరం వారణశిలో శ్రీ కాశీవిశ్వనాథుడిని దర్శించుకుంటారు. కాశీవిశ్వేశ్వరుడి సన్నిధి నుంచి గంగమ్మకు పూజలు చేస్తారని సమాచారం. మరోవైపు ఈ పర్యటనలోనే మంత్రి లోకేశ్ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ను కలవనున్నట్లు చెబుతున్నారు. ఇక లోకేశ్ తోపాటు పలువురు టీడీపీ ప్రముఖులు కూడా మహాకుంభమేళాకు వెళ్లారు. కేంద్రసహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్,



డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు, మంత్రులు గొట్టిపాటి రవి, డోల బాలవీరాంజనేయస్వామి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి తదితరులు కుంభమేళాకు హాజరయ్యారు.

# ఔను.. చైతన్యరెడ్డి వచ్చింది నిజమే..
## దస్తగిరి కేసులో సంచలన విషయాలు



**కడప :**వైఎస్ వివేకా హత్యకేసులో అప్రూవరుగా మారిన దస్తగిరిని జైలులో బెదిరించిన కేసులో సంచలన విషయాలు వెలుగుచూసినట్లు సమాచారం. దస్తగిరి ఫిర్యాదు మేరకు ప్రభుత్వ ఆదేశాలతో కడప జైలులో విచారణ జరిపిన రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్ శ్రీరామ సుమారు 30 మంది సాక్షులను విచారించినట్లు సమాచారం. కడప జైలులో రెండు రోజులు విచారణ అనంతరం, ఇతర సాక్ష్యుల వాంగ్మూలాలను నమోదు చేసుకున్న విచారణాధికారి నేడో రేపో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. వివేకా కేసులో అప్రూవర్ దస్తగిరిని వేరే కేసులో 2023లో పోలీసులు అరెస్టు చేశారు. 2023 అక్టోబరు నుంచి 2024 ఫిబ్రవరి వరకు దస్తగిరి రిమాండ్ ఖైదీగా కడప జైలులో ఉన్నారు. అయితే 2023 నవంబర్ 28న సాయంత్రం జైలులో వైద్య శిబిరం నిర్వహించడానికి వచ్చిన డాక్టర్ చైతన్యరెడ్డి దస్తగిరిని బెదిరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వివేకా హత్యకేసులో నిందితుడు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడైన డాక్టర్ చైతన్యరెడ్డి కడప జైలులో దస్తగిరి బ్యారక్ లో ప్రవేశించి బెదిరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు.

ఈ విషయమై అప్పట్లోనే దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే అప్పటి వైసీపీ ప్రభుత్వం దస్తగిరి ఆరోపణలకు ప్రాధాన్యమివ్వలేదు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమి ప్రభుత్వం కొలువుదీరడంతో దస్తగిరి ఫిర్యాదు మళ్లీ తెరపైకి వచ్చింది. వివేకా హత్య కేసులో నిందితులకు అనుకూలంగా సాక్ష్యం చెప్పాలంటూ చైతన్యరెడ్డి తనను బెదిరించారని దస్తగిరి ఆరోపిస్తున్నాడు. నిందితులకు అనుకూలంగా వ్యవహరిస్తే రూ.20 కోట్లు ఇస్తామన్నారని, లేదంటే చంపేస్తామని బెదిరించినట్లు దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చైతన్యరెడ్డితోపాటు అప్పటి కడప జైలు సూపరింటెండెంట్ ప్రకాశ్, డీఎస్పీ నాగరాజు, సీఐ ఈశ్వరయ్యలపై దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో వీరు నలుగురిపై పులివెందుల పోలీసుస్టేషనులో కేసు నమోదు చేసి కడప రిమ్స్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఇక కేసును చాలెంజింగ్ తీసుకున్న ప్రభుత్వం రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్ శ్రీరామ్ ను విచారణాధికారిగా నియమించింది.ప్రభుత్వ ఆదేశాలతో బాధితులు, బాధ్యులు తోపాటు అనుమానితులు, ఖైదీల వాంగ్మూలాలను విచారణాధికారి రాహుల్ శ్రీరామ సేకరించారు. దీనిపై ఒకటి రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విచారణలో ఎక్కువ మంది జైలులో దస్తగిరి ఉన్న బ్యారెక్ లోకి డాక్టర్ చైతన్య రెడ్డి వెళ్లడం చూశామని చెప్పినట్లు సమాచారం. ప్రధానంగా ఆ సమయంలో జైలులోనే ఉన్న పులివెందుల టీడీపీ ఇన్ చార్జి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆన్ లైన్ లో తన వాంగ్మూలం సమర్పించారని సమాచారం. దస్తగిరి బ్యారక్ ఎదురుగా తనను వేరే బ్యారెక్ లో ఉంచారని, వైద్య శిబిరం పేరిట జైలుకు వచ్చిన డాక్టర్ చైతన్యరెడ్డి దస్తగిరి ఉన్న బ్యారెక్ లోకి వెళ్లడాన్ని తాను చూసినట్లు బీటెక్ రవి వాంగ్మూలమిచ్చారు.ఇక ఈ వ్యవహారంలో దస్తగిరితోపాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ చైతన్యరెడ్డి, జైలు సూపరింటెండెంట్ ప్రకాశ్ లను విచారణాధికారి విడివిడిగా ప్రశ్నించారని సమాచారం. దస్తగిరి తన ఆరోపణలకు కట్టుబడి ఉండటమే కాకుండా, పలు కీలక ఆధారాలు సమర్పించినట్లు చెబుతున్నారు. ఇక అప్పట్లో దస్తగిరి బ్యారెక్ భద్రతాధికారిగా పనిచేసిన జైలు సూపరింటెండెంట్ కూడా చైతన్యరెడ్డికి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చినట్లు చెబుతున్నారు.

## వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం!

**హైదరాబాద్:**గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించి ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఎల్-2(సొంత స్థలం లేనివారు) జాబితాలోని వారికి కేటాయించాలని రేవంత్ సర్కారు కసరత్తు ప్రారంభించింది. ఇందిరమ్మ ఇళ్ల జాబితాను ప్రభుత్వం ఎల్-1(సొంత స్థలం ఉన్న వారు), ఎల్-2(సొంత స్థలం లేనివారు), ఎల్-3(ఇళ్లు ఉన్నా దరఖాస్తు చేసుకున్నవారు)గా విభజించిన సంగతి తెలిసిందే. ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వే ద్వారా ఎల్-1 జాబితాలో సొంత స్థలం ఉన్న 21.93 లక్షల మందిని రేవంత్ సర్కారు చేర్చింది. వారికి ఇల్లు కట్టుకునేందుకు విడతల వారీ రూ.5లక్షలను అందించనుంది. ఎల్-2 జాబితాలో సొంత స్థలాలు లేని 19.96 లక్షల మందికి.. వచ్చే ఆర్థిక సంవత్సరంలో స్థలాన్ని



కేటాయించడంతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలను ఇవ్వనుంది. ఎల్-2 జాబితాలో ఉన్న 80 వేల మందికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చాలా మందికి డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించిన సంగతి తెలిసిందే. బీఆర్ఎశ్ సర్కారు పదేళ్లలో 2.36 లక్షల డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేసి.. 1.58 లక్షల ఇళ్లను పూర్తి చేసింది. పూర్తి చేసిన వాటిలోనూ 1.36 లక్షల ఇళ్లను పంపిణీ చేయగా..మిగతావి అలాగే ఉన్నట్లు తెలిసింది. మరికొన్ని నిర్మాణ దశల్లో ఉండగా.. వాటి నిర్మాణాలను పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లతో హౌసింగ్ బోర్డు సంప్రదింపులు జరుపుతున్నట్లు సమచారం. చాలా మంది కాంట్రాక్టర్లు బిల్లులు రాకపోవడంతో పనులను మధ్యలోనే ఆపేశారు. ఆ కాంట్రాక్టర్లు మళ్లీ ముందుకొస్తే ఇసుకతో పాటు ఇతర రాయితీలు ఇచ్చి నిర్మాణాలు పూర్తి బోర్డు భావిస్తోంది.

## కేశినేని నాని కొత్త ట్విస్ట్ నచ్చిన రూటు ?

**విజయవాడ :**అటువంటి విజయవాడ నుంచి 2014, 2019లలో రెండు సార్లు ఎంపీగా గెలిచిన వారు కేశినేని నాని. ఆయన టీడీపీ నుంచి ఈ ఘన విజయం సాధించారు. ఆయనకు పార్టీ ఎంతో విలువ ఇచ్చింది. అయితే ఆయన 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి గెలిచిన ముగ్గురు ఎంపీలలో తాను ఎంతో గ్రేట్ అనుకున్నారని చెబుతారు. వైసీపీ వేవ్ ని తట్టుకుని మరీ గెలిచిన తనకు పార్టీ కంటే ఎక్కువ జనాదరణ ఉందని భ్రమించారు అని అంటారు.మొత్తానికి ఆయన గత అయిదేళ్ళ ఎంపీ పదవిలో టీడీపీ అధినాయకత్వంలో గ్యాప్ పెంచుకున్నారని అంటారు. ఆయన స్వయంకృతాపరాధం అని అంటారు. ఆయన టీడీపీలో ఉండి ఉంటే ఈపాటికి మూడవసారి వరుసగా విజయవాడ నుంచి గెలిచి హ్యాట్రిక్ ఎంపీగా ఉండడమే కాదు కేంద్ర మంత్రిగా కూడా కీలక స్థానంలో ఉండేవారు అని అంటారు.ఆయన పార్టీకి దూరమై వైసీపీలో చేరి 2024 ఎన్నికల్లో ఓటమి పాలు అయ్యారు. దాంతో ఆయన ఓటమి పాలు అయిన తరువాత తనకొద్దీ రాజకీయం అని గుడ్ బై కొట్టేశారు. ఇది జరిగి ఎనిమిది నెలలు పై దాటుతోంది. కేశినేని నాని ఊసు అయితే ఎక్కడా లేదు.ఆయన ఇక ఇంతే కాబోలు అని అంతా అనుకున్నారు. కానీ సడెన్ గా ఆయన తెరపై ప్రత్యక్షం అయ్యారు. నందిగామలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాల నుంచి తప్పుకున్నాను కానీ ప్రజా సేవ నుంచి కాదని కొత్త ట్విస్ట్ ఇచ్చారు. అంటే తాను ఇక మీదట ప్రజలలో ఉండి ప్రజా




సేవ చేస్తాను అని చెబుతున్నారన్న మాట.అంతే కాదు తనకు విజయవాడ అంటే పిచ్చి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను రెండు సార్లు ఎంపీగా విజయవాడ చేసింది అని అన్నారు. నగరాభివృద్ధికి తన వంతుగా పాటుపడతాను అని ఆయన అంటున్నారు. ఇక ఎవరి వల్ల కాదు, ఎప్పటికీ అసాధ్యం అనుకున్న దుర్గ గుడి ఫ్లై ఓవర్ ను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో కలిసి మాట్లాడి నిజం చేశాను అని ఆయన చెప్పారు.ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో తాను చేసినా వాటిని వాటిని విస్మరించారని కేశినేని నాని ఆవేదన వ్యక్తం చేశారు. తాను నిజాయితీ పరుడిని అని తన రాజకీయ జీవితంలో ఎవరి దగ్గరా కప్పు కాఫీ తాగలేదని అంత నిబద్ధతతో పనిచేశాను అని నాని చెప్పుకున్నారు.మొత్తం మీద నాని మళ్ళీ జనంలోకి వచ్చారు. మరి ఆయనకు విజయవాడ అంటే పిచ్చి, ప్రజా సేవ చేస్తాను అని అంటున్నారు. ప్రజా సేవకు పర్యాయపదం రాజకీయాలే. పైగా ఆయన రాజకీయ నేతగా చాలా ఏళ్ళు ఉన్నారు. దాంతో ఆయన తొందరలో రాజకీయాల్లోకి తిరిగి ప్రవేశిస్తారా అన్న చర్చ సాగుతోంది.

## ఉద్యోగులకు రంజాన్ వెసులుబాటు.. గంట ముందే ఇంటికి..!



**హైదరాబాద్ :**తెలంగాణ ప్రభుత్వం ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు గుడ్ న్యూస్ చెప్పింది. రంజాన్ నెలలో ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు గంట ముందు తమ కార్యాలయాలు, పాఠశాలల నుంచి ఇంటికి వెళ్లడానికి అనుమతి ఇచ్చింది. ముస్లిం సోదరులకు ఈ అవకాశం కల్పిస్తూ తెలంగాణ సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. ఇది మార్చి 2 నుంచి మార్చి 31,2025 వరకు వర్తిస్తుంది. ఇది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, బోర్డు, ప్రభుత్వ రంగ ఉద్యోగులకు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు సాయంత్రం 4 గంటలకు ఇంటికి బయలుదేరవచ్చు.పవిత్ర రంజాన్ మాసం అంతా ముస్లిం ఉద్యోగులు సాయంత్రం 4 గంటలకు కార్యాలయాలు, పాఠశాలల నుంచి బయటకు వెళ్లడానికి అనుమతిని ప్రభుత్వం ఇచ్చింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా రోజుల్లో అత్యవసర పరిస్థితుల వల్ల వారు తప్పనిసరిగా హాజరుకావల్సి వస్తే తప్ప.. గంట ముందే వెళ్లిపోవడానికి సర్కారు అనుమతి ఇచ్చింది.పవిత్ర మాసం ప్రారంభ తేదీభారత్ లో పవిత్ర మాసమైన రంజాన్ ప్రారంభ తేదీని నిర్ణయించడానికి సదర్ మజ్లిస్-ఎ-ఉలమా-ఎ-డెక్కన్ కు చెందిన సెంట్రల్ రూట్-ఎ-హిలాల్ నిర్వహించనుంది.

## హైదరాబాద్ లో వింత లవ్ స్టోరీ.. నీ భార్యను నాకు ఇచ్చేయ్ అంటూ భర్తకు ప్రపోజల్



**హైదరాబాద్:**నీ భార్యను నాకు ఇచ్చేయ్.. జీవితాంతం సుఖంగా చూసుకుంటా.. ఈ డైలాగ్ విన్న వెంటనే ఇదేందయ్యా ఇది.. నేనెప్పుడూ వినలేదు అనుకుంటున్నారా.. షాకింగ్ గా ఉన్నప్పటికీ సినిమాల్లో మాత్రమే ఈ తరహా డైలాగ్ ని ఎక్స్ పెక్ట్ చేయగలం.. కానీ రియల్ లైఫ్ లో ఇంతటి సాహసం చేశాడు ఓ లారీ డ్రైవర్. ఇంతకీ ఈ స్టోరీ ఏంటి.. ఏం జరిగిందో తెలుసుకుందాం..
విశాఖపట్టణం సమీపంలోని ఆనందపురానికి చెందిన ఇద్దరు దంపతులు.. సినిమాలపై మక్కువతో నాలుగేళ్ళ క్రితం హైదరాబాద్‌కు వచ్చేశారు. యూసఫ్‌గూడ పక్కన యాదగిరి నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఇరువురు జూనియర్ ఆర్టిస్టులుగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే సదరు మహిళకు తన సమీప గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ సూర్యనారాయణ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త పెరగటంతో, ఐదు రోజుల క్రితం సూర్యనారాయణ ఏకంగా సదరు మహిళ ఇంటికి వవచ్చేశాడు.తన భార్య, కొడుకు, కూతురు తనను పట్టించుకోవడం లేదని వారితో చెబుతూ బాధపడ్డాడు సూర్యనారాయణ. ఈ పరిస్థితుల్లోనే సూర్యనారాయణకు, సదరు మహిళకు మధ్య ఇంకాస్త చనువు పెరిగింది.ఆమెపై ఇష్టం పెంచుకున్న ఆయన.. గత శనివారం రాత్రి మద్యం సేవించి వారి ఇంటికొచ్చి తన మనస్సులో ఉన్నదంతా దంపతుల ముందే చెప్పేశాడు. మీ ఆవిడ అంటే నాకు ప్రాణం.. ఆవిడ నా గుండె. ఆమె లేకపోతే నేనుండలేను. నాకు మీ ఆవిడ కావాలి. ఆమెను నాకు ఇచ్చేయ్.. నాతో పంపించు.. జీవితాంతం సంతోషంగా ఉండేలా మీ ఆవిడని నేను చూసుకుంటా అని ప్రియురాలి భర్తతో అన్నాడు.దీంతో ఒక్కసారిగా ఖంగుతిన్న ఆమె భర్త.. నా భార్యని ఇవ్వమని నన్నే అడుగుతావా ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యనారాయణను ఇంటి నుంచి గెంటేశాడు. ఆ రోజు రాత్రి ఆ ఇంటి బయటే నిద్రించిన సూర్యనారాయణ.. ఆదివారం తెల్లవారుజామున యూసుఫ్ గూడ పోలీస్ బెటాలియన్ పెట్రోల్ బంకుకు వెళ్లి.

# బోర్డు తిప్పేయడంలో ఇదో రికార్డు.. హైదరాబాద్ లో రూ.850 కోట్ల మోసం

**హైదరాబాద్ :**క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనుబంధ ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ కంపెనీ జనాన్ని నిలువునా ముంచింది.లక్షలు.. కోట్లు కాదు వందల కోట్లు.. వందలు వేలు కాదు.. 6 వేల మందిపైనే... బోర్డు తిప్పేయడం అంటే.. ఏమిటో అనుకున్నాం కానీ.. అందులోనూ రికార్డ నెలకొల్పడం అంటే ఇదేనేమో అన్నంతగా హైదరాబాద్ లో ఘరానా మోసం వెలుగుచూసింది. ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో.. రూ.850 కోట్ల భారీ మోసం వెలుగుచూసింది.క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనుబంధ ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ కంపెనీ జనాన్ని నిలువునా ముంచింది. దీంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన సైబరాబాద్ ఈవోడబ్ల్యూ (ఆర్థిక నేరాల విభాగం) పోలీసులు ప్రధాన కంపెనీ వైస్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ ఓదెల, డైరెక్టర్ కావ్య నల్లూరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ చైర్మన్ అమర్దీప్ కుమార్ కాగా, సీఈవోగా యోగేందర్ సింగ్ వ్యవహరిస్తున్నారు. వీరితోపాటు మరికొందరు నిందితులు దొరకలేదు. కాగా, అమర్దీప్, యోగేందర్, పవన్ కుమార్, కావ్య తదితరులు హైటెక్ సిటీ హుడా ఎన్ క్లేవ్‌లో క్యాపిటల్ ప్రొటెక్షన్




ఫోర్స్ పేరిట సంస్థను నెలకొల్పారు. దీనికి అనుబంధంగా ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ సంస్థ.. ఫాల్కన్ క్యాపిటల్ వెంచర్స్ సహా మరికొన్నింటిని నెలకొల్పారు.ఇన్వాయిస్ ల డిస్కౌంటింగ్ అంటే.. వ్యాపార వర్గాలు తక్షణ ఆర్థిక అవసరాలు తీర్చే వెసులుబాటు. సంస్థ తమ ఉత్పత్తిని మరో కంపెనీకి విక్రయించింది. దీనికి అవతలి సంస్థ వెంటనే డబ్బు చెల్లించకుండా కొన్ని రోజుల గడువుతో ఇన్వాయిస్ ఇస్తుంది. ఇలాంటి సమయంలో విక్రయ సంస్థకు డబ్బు అవసరం ఏర్పడితే ఆ ఇన్వాయిస్ ను మూడో సంస్థకు రాయితీకి అమ్మేస్తుంది. కానీ, ఇక్కడ ఈ పేరు ఉపయోగించి ఓ యాప్, వెబ్ సైట్ ద్వారా అధిక వడ్డీలు ఇస్తామని చెప్పి 2021 నుంచి డిపాజిట్లు సేకరించడం మొదలుపెట్టారు. తమకు ప్రఖ్యాత సంస్థలతో ఇలాంటి లావాదేవీలు ఉన్నాయంటూ నకిలీ ఒప్పంద పత్రాలను సృష్టించి ప్రచారం చేశారు. గడువును బట్టి కనిష్ఠంగా 11 శాతం.. గరిష్ఠంగా 21.95 శాతం వడ్డీ చెల్లిస్తామని ఇన్వాయిస్ లను అందుబాటులో ఉంచారు.ఇన్వాయిస్ ల డిస్కౌంటింగ్ పేరుతో దీనిని 2021లో మొదలుపెట్టారు. నాలుగేళ్లలో 6,979 మంది నుంచి రూ.1,700 కోట్లు వసూలు చేశారు. ప్రారంభంలో చెల్లింపులు సక్రమంగా సాగగా కొన్ని నెలలుగా నిలిపివేశారు. మొత్తం రూ.850 కోట్లు చెల్లించకుండా దానిని 14 కంపెనీల్లోకి మళ్లించారు. బాధితులు నిలదీయడంతో నిందితులు జనవరి 15న కార్యాలయాన్ని మూసేసి పరారయ్యారు.బాధితులు సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులను ఆశ్రయించడంతో మూడు కేసులు నమోదయ్యాయి. 40 మంది నిందితుల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. పవన్, కావ్యలను అరెస్టు చేయగా నింది తులు గతంలో బ్లూలైఫ్ ఇంటర్నేషనల్ కంపెనీ పేరుతో గొలు సుకట్టు మోసానికి పాల్పడడంతో 2022లా చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో పెడుతున్నారు.

# అమెరికాలో బహిష్కరణ.. ఇండియాలో అరెస్టు..



**అమెరికా:**అమెరికా డీపోర్టలైజేషన్ వ్యవహారంలో ఓ ఆసక్తికర సంఘటన వెలుగుచూసింది. అక్రమ మార్గాల్లో అమెరికా చేరుకున్న చొరబాటుదారులను ఆ దేశం బహిష్కరిస్తున్న విషయం తెలిసిందే. పలు దేశాలకు చెందిన అక్రమ వలసదారులను ప్రత్యేక విమానాల్లో వారివారి స్వదేశాలకు పంపుతున్నారు. ఇలా మన దేశం నుంచి అమెరికా వెళ్లిన 18 వేల మందిని తిరిగి పంపేందుకు ఆ దేశం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటివరకు మూడు ప్రత్యేక సైనిక విమానాలు అమెరికా నుంచి భారత్ కు వచ్చాయి. ఇలా మొత్తం మూడు విమానాల ద్వారా 332 మంది భారతీయులను అమెరికా పంపించింది. అయితే తాజాగా అమృతసర్ విమానాశ్రయానికి వచ్చిన మూడో విమానంలో ఇద్దరు హత్య కేసు నిందితులు ఉన్నారు. దీంతో వీరు దేశంలో అడుగుపెట్టగానే పోలీసులు అరెస్టు చేశారు.అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులను ఆ దేశం బహిష్కరిస్తోంది. ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే విదేశీ అక్రమ వలసదారులపై బహిష్కరణ వేటు వేశారు. మన దేశం నుంచి కూడా వేలాది మంది డంకీ మార్గాల్లో అమెరికా చేరుకున్నారు. ఇప్పుడు అమెరికా బహిష్కరణ వేటుతో వారంతా తిరిగి స్వదేశాలకు వస్తున్నారు. అమెరికా నుంచి రక్షణ విమానాల ద్వారా మన దేశానికి వస్తున్నవారు చాలా మంది ఏజెంట్ల మోసాలకు బలైన వారే. కానీ, తాజాగా అమృతసర్ చేరుకున్న విమానంలో ఓ ఇద్దరు మాత్రం మహా కిలాడీలుగా పోలీసులు చెబుతున్నారు.2023లో పటియాలాలో ఓ హత్య చేసిన ఇద్దరు నిందితులు.. ఆ తర్వాత పరార్ అయ్యారు. వీరి కోసం పోలీసులు చాలా చోట్ల గాలించారు. ఇలా రెండేళ్లుగా వారి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నా, వారు ఎక్కడున్నారో తెలియలేదు. అయితే తాజాగా అమెరికా నుంచి వస్తున్న విమానంలో ఆ ఇద్దరి పేర్లు చూసి పోలీసులు కంగుతిన్నారు. దీంతో వారు దేశంలో అడుగుపెట్టిన వెంటనే అరెస్టు చేశారు. అమెరికా బహిష్కరణ వేటుతో ఇండియాలో ఓ హత్య కేసు పరిష్కారమవడం తీవ్ర చర్చనీయాంశమైంది.పటియాలాకు చెందిన సందీప్, ప్రదీప్ సమీప బంధువులు. ఈ ఇద్దరూ కలిసి 2023 జూన్ 26న పటియాలాలో ఓ హత్య చేసి పారిపోయినట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. ఈ సంఘటన తర్వాత పోలీసుల కళ్లు కప్పి అమెరికా పారిపోయిన నిందితులు ఆదివారం అనూహ్యంగా దొరికిపోవడం విశేషం. ఈ ఇద్దరి అరెస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ఈ ఐదింటిని ఫాలో అవుతున్నారా? మీ విజయాల్ని ఆపలేరు

**హైదరాబాద్ :**జీవితంలో గెలుపు సాధించాలన్నా.. ఆరోగ్యంగా ఉండాలన్నా ఏం చేయాలి? ఈ ప్రశ్నలకు సింపుల్ సమాధానం ఒప్పులు చేయకున్నా ఫర్లేదు కానీ తప్పులు చేయొద్దని. నిజమే..ఏం చేయకూడదో తెలిస్తే.. ఏం చేయాలో ఆటోమేటిక్ గా అర్థమవుతుంది కదా? ఇదే విషయాన్ని కొందరు ప్రముఖులు తమదైన శైలిలో చెప్పటం.. వాటిని చదివినంతనే మనసుకు అర్థమవ్వాల్సిందంతా అర్థమయ్యేలా ఉండటం వీరి మాటల ప్రత్యేకత. ఇంతకూ ఈ ఐదు సూత్రాలేంటి? ఆ చెప్పినోళ్లు ఎవరన్నది చూస్తే..కోపం.. ద్వేషించే గుణాలకు మించిన మైనస్ పాయింట్లు ఎవరికి ఉండదు. ఇదెంత తప్పు అన్న విషయాన్ని ప్రముఖ పాడ్ కాస్టర్ జో రోగన్ చెబుతారు. ఆయన మాటల్లో చదివితే.. “ఎవరినైనా మీరు ద్వేషిస్తున్నారంటే.. మీకు మీరు హాని చేసుకుంటున్నట్లే. ఎందుకంటే మీరు మీ గురించి కంటే వారి గురించే ఎక్కువ సమయాన్ని కేటాయిస్తుంటారు. దీనివల్ల మీ పురోగతి కోసం వెచ్చించాల్సిన విలువైన టైంను కోల్పోతారు. దీనికి తోడు ద్వేషమనే భావన మనశ్శాంతిని హరిస్తుంది. అం దుకే.. ఎవరి మీదనైనా కోపం వస్తే వారిని ద్వేషిస్తూ కూరో్చకండి. ఆ విషయాన్ని ఎంత త్వరగా మర్చిపోతే అంత మంచిది” అని ఆయన సలహా ఇస్తారు. నిజమే కదా?చేసే పని ఏదైనా సరే.. దాన్ని మరింత బాధ్యతగా చేస్తే వచ్చే ఫలితం వేరుగా ఉం టుంది. నిజానికి ఏ వయసు వారైనా.. వారు చేసే పనికి సంబంధించి కీలకమైన ఒక సూత్రాన్ని మిస్ అవుతుంటారు. ఆ



పాయింట్ ను ఎంత చక్కగా చెప్పారో వ్యాపారవేత్త హర్ష్ మారీవాలా. గుజరాత్ కు చెందిన ఈ బిజినెస్ టైకూన్.. ఫార్చ్యూన్ ఇండియా 500 కంపెనీలో ఒకటైన మారికో వ్యవస్థాపకుడే కాదు ఛైర్మన్ కూడా. ఈయన చెప్పేదేమంటే.. “కెరీర్ లోఉన్నత స్థాయికి ఎదగాలంటే మీరు ఉద్యోగిలా పని చేయొద్దు. ఒక నాయకుడిలా ఆలోచించాలి. మీకు అప్పగించిన పనిని చేయటం వరకే పరిమితం కాకుండా అవసరమైన అన్ని విష యాల్లోనూ సహాయ సహకారాలు అందించాలి. ఎలాంటి పరిస్థి తులు ఎదురైనా.. పనులు పూర్తయ్యేలా చూడటం బాధ్యతగా తీసుకోవాలి’ అని చెబుతారు. ఉద్యోగి కాస్తా సారథిలా వ్యవ హరించానికి మించిన గొప్ప గుణం ఏముంటుంది? ఎవరు మాత్రం గుర్తించకుండా ఉంటారు?ఒక సామాన్యుడికి.. ప్రము ఖుడికి మధ్య ఉండే వ్యత్యాసం ఏమిటి? మామూలుగా ఉండే వారికి గొప్పోళ్లకు మధ్య ఉండే తేడా ఏంటి? వారికి ఉండే గుణం ఏమిటో ఆసక్తికరంగా చెబుతారు ప్రముఖ వ్యాపారవేత్త మోతీలాల్ ఓస్వాల్. ఫైనాన్షియల్ సర్వీసెస్ కు పెట్టింది పేరుగా ఉండే ఆయన మాటలకు ఉండే విలువ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన ఏమంటారంటే? “మామూలు మనుషుల్ని గొప్పవారిగా మార్చే అద్భుత శక్తి.. సమస్యల్ని అవకాశాలుగా చూడటం. జీవితం సాఫీగా సాగుతుంటే మెదడుకు పదును పెట్టం. కానీ.. సమస్యలు ఎదురైనప్పుడు దాని నుంచి బయట పడేందుకు దారులు వెతుకుతాం. ఆ ప్రయత్నంలో వినూత్నంగా ఆలోచిస్తాం. ఇది మనలోని శక్తిసామర్థ్యాల్ని పూర్తిస్థాయిలో బయటకు తీస్తాం. అవే.. మనల్ని విజేతలుగా మారుస్తాయి. అందుకే.. సమస్యల్ని కష్టాలుగా కాకుండా అవకాశాలుగా చూడండి” అని చెబుతారు. దేవుడ్ని ప్రార్థించేటప్పుడు సమస్యల్ని ఇవ్వాలని కోరుకుంటే..? కాస్త తేడా ఉన్నా.. ఆ ఆత్మవిశ్వాసం మీలో మారిన వ్యక్తిని మీకే చూపిస్తుంది కదా?ఏదైనా కొత్త పని చెప్పినంతనే.. టైం సరిపోవ ట్లేదన్న మాట వినిపిస్తుంది. అంతేకాదు.. ముఖ్యమైన వారిని కలిసినప్పుడు కూడా.. కాస్తంత బిజీగా ఉండటంతో కలవలేదన్న మాటను చెప్పటం చూస్తాం. ఆ మాటకు వస్తే.. మనం కూడా అలాంటి మాటలు చాలామందితో అంటుంటాం. కానీ.. అది నిజమా? అన్నది మనల్ని మనం ప్రశ్నించుకుంటే అదెంత తప్పు అన్నది ఇట్టే అర్థమవుతుంది.

# రూ.40 లక్షల ఆఫర్.. బంధువుల ద్వారా ట్రాప్.. వంశీ ఎపిసోడ్ లో ట్విస్టులే ట్విస్టులు!

**హైదరాబాద్:**గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్టు వ్యవహారంలో పోలీసులు కీలక ఆధారాలు సంపాదించినట్లు చెబుతున్నారు. బాధితుడు సత్యవర్ధన్ చెప్పిన విషయాలతోపాటు నిందితుడు వంశీ హైదరాబాద్ నివాసంలో లభించిన ఆధారాలు ప్రకారం పోలీసులు ఈ కేసు దర్యాప్తులో చాలా పురోగతి సాధించారని అంటున్నారు. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసును ఉపసంహరించుకుంటే బాధితుడు సత్యవర్ధన్ కు రూ.40 లక్షలు ఇస్తామని ఆఫర్ చేయడంతోపాటు అడ్వాన్సుగా రూ.20 వేలు చెల్లించారని పోలీసులకు ఆధారాలు లభ్యమైనట్లు తెలుస్తోంది.టీడీపీ కార్యాలయంపై దాడి కేసుతోపాటు,
ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఉపసంహరించుకోవాలని వంశీతోపాటు ఆయన అనుచరులు తనకు డబ్బు ఆఫర్ చేశారని బాధితుడు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చినట్లు చెబుతున్నారు. కేసు విత్ డ్రా చేసుకోకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారని బాధితుడు ఆరోపించినట్లు సమాచారం. నిందితుల బెదిరింపులతో తాను కోర్టుకు వచ్చి మేజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం ఇచ్చినట్లు తెలిపాడు.

బంధువుల ద్వారా హైదరాబాద్ నుంచి సత్యవర్ధన్ ను పిలిపించిన వంశీ అనుచరులు బాధితుడితో మాట్లాడి.. ఆ తర్వాత వంశీ వద్దకు తీసుకువెళ్లినట్లు చెబుతున్నారు. మెజిస్ట్రేట్ వద్దకు వంశీ అనుచరుల కారుపైనే వచ్చిన బాధితుడు.. తిరిగి వారితోనే వెళ్లినట్లు పోలీసులకు సమాచారం అందింది. అదేసమయంలో తమ సోదరుడు కనిపించడం లేదని, సత్యవర్ధన్ తమ్ముడు ఫిర్యాదు చేయడంతో మొత్తం డొంక కదిలినట్లు చెబుతున్నారు.ఈ కిడ్నాప్ కేసులో మొత్తం ఆరుగురి హస్తం నేరుగా ఉందని చెబుతున్నారు. వీరిలో ఐదుగురిని అరెస్టు చేయగా, మిగిలిన నిందితుడు కోసం పోలీసులు గాలిస్తున్నారు. కోర్టులో లొంగిపోయేందుకు అతడు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, సత్యవర్ధన్ ను బెదిరించి కేసును ఉపసంహరించుకునేలా చేసిన వంశీ, హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేసి కేసు నుంచి తప్పించుకోవాలని చూసినట్లు పోలీసులు చెబుతున్నారు.
అందుకే అనుచరుల ద్వారా తన ప్లాన్ ను పకడ్బందీగా అమలు చేయించినట్లు పోలీసులు ఆరోపిస్తున్నారు. ఈ మొత్తం ఎపిసోడ్ లో ఎవరి పాత్ర ఏంటన్నది తెలియాలంటే.. వంశీ మొబైల్ ఫోన్ ప్రధాన




ఆధారమని చెబుతున్నారు. అయితే ఈ ఫోన్ ప్రస్తుతం కనిపించకపోవడంతో పోలీసులు సవాల్ ఎదుర్కొంటున్నారు. వంశీ అరెస్టు సమయంలో ఫోన్ ఆయన వద్దే ఉండేదని పోలీసులు చెబుతున్నారు. అరెస్టు నోటీసు అందుకున్నాక, బట్టలు మార్చుకుని వస్తానని చెప్పిన వంశీ సుమారు 40 నిమిషాలు తన గదిలోనే గడిపాడని పోలీసులు చెబుతున్నారు. ఆ సమయంలో కొందరు వైసీపీ నేతలు, మీడియా ప్రతినిధులకు వంశీ ఫోన్ చేసి సమాచారం చేరవేసినట్లు పోలీసులు చెబుతున్నారు.
ఆ తర్వాతే ఫోన్ ఏం చేశారన్నది మిస్టరీగా మారింది. ఈ ఫోన్ స్వాధీనం చేసుకుంటే ఎవరి పాత్ర ఏంటన్నది స్పష్టంగా తెలుస్తుందని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు బాధితుడు సత్యవర్ధన్ ను ఈ రోజు మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టే అవకాశం ఉందని అంటున్నారు.
గతంలో తాను ఇచ్చిన స్టేట్ మెంటును ఉపసంహరించుకోవడంతోపాటు కిడ్నాప్ కేసుపైనా ఆయన వాంగ్మూలం నమోదు చేయించే అవకాశాలు ఉన్నాయంటున్నారు.

# ఎవరు ఎటువైపో..?
# కూటముల్లో 'మహా' గందరగోళం




**మహారాష్ట్ర:**పెద్ద రాష్ట్రం.. కీలక నగరాలు.. రెండు జాతీయ పార్టీలు.. నాలుగు ప్రాంతీయ పార్టీలు.. అన్నీ బలమైనవే.. బహుశా దేశంలో మరే రాష్ట్రంలోనూ పరిస్థితి మహారాష్ట్రలో కనిపిస్తుంటుంది. శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లు మూడేళ్లలో రెండు ముక్కలు కాగా.. వేరుపడిన ఆ ముక్కలే ప్రధాన పార్టీలయ్యాయి. ఇక గత ఏడాది జరిగిన ఎన్నికల్లోనూ విజయం సాధించాయి. ప్రభుత్వంలోనూ భాగమయ్యాయి. అయితే, మహారాష్ట్ర రాజకీయాలు ఇప్పుడు గందరగోళంగా మారాయి.కేంద్రంలో అధికారంలో ఉన్నది బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ. అయితే, మహారాష్ట్రలో ఉన్నది మాత్రం బీజేపీ సార థ్యంలోని మహాయుతి. గత ఏడాది ఎన్నికల్లో మహాయుతి నెగ్గ గా.. కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్ పవార్), శివసేన (ఉద్ధవ్) పార్టీల మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) ఘోరంగా ఓడింది. తాజాగా ఈ రెండు కూటముల్లోని పార్టీల నేతల వ్యవహార శైలి చర్చనీయాంశం అవుతోంది. కార్యకర్తల్లో అయోమయానికి దారితీస్తోంది.మహాయుతిలో మహారాష్ట్ర సీఎంగా పనిచేసి.. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న శివసేన అధినేత ఏక్ నాథ్ శిందేను ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ ప్రశంసించగా.. సీఎం దేవేంద్ర ఫడణవీస్ తో శివసేన (ఉద్ధవ్) వర్గం భేటీ అవడమే దీనికి కారణం.నవంబరులో జరిగిన ఎన్నికల్లో మహాయుతి, మహా వికాస్ అఘాడీ హోరాహోరీగా తలపడ్డాయి. మహాయుతి ఘన విజయం తర్వాత సీఎం అభ్యర్థి విషయంలో అధికార కూటమిలో, ఓటమిపై ప్రతిపక్ష కూటమిలో విభేదాలు తలెత్తాయి. అవన్నీ సర్దుకున్నా మళ్లీ రాజకీయ ప్రత్యర్థులతో భేటీలు చర్చలకు తావిస్తున్నాయి.ఫడణవీస్ తో శివసేన (ఉద్ధవ్) నేతలు మూడుసార్లు సమావేశమయ్యారు. మాజీ సీఎం ఉద్ధవ్ కుమారుడు, పార్టీ కీలక నేత ఆదిత్య ఠాక్రే రెండుసార్లు భేటీ అయ్యారు. ఫడణవీసే శివసేను చీల్చారని గతంలో తీవ్రంగా ఆరోపించారు ఉద్ధవ్ వర్గం నేతలు.సీఎం ఫడణవీస్ మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ ఠాక్రేతోనూ భేటీ అయ్యారు. మామూలుగా అయితే ఇదేమంత విషయం కాదు. మహారాష్ట్రలో స్థానిక ఎన్నికల నేపథ్యంలో కీలకంగా మారాయి. దీంతో రెండు కూటముల్లోని పార్టీలు ప్రత్యర్థి పార్టీలతో అంటకాగుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మీరు దారికి రాకుంటే వేరే మార్గాలు ఉన్నాయని భాగస్వాములను హెచ్చరికలు పంపడానికే ఈ సమావేశాలువ్యక్తం చేస్తున్నారు.

# భూమన, వైవీ సేఫ్?! వైసీపీ ముఖ్యనేతకు ముప్పు




**తిరుమల:**తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న కేసులో దర్యాప్తు చేపట్టిన సిట్ అధికారులు కీలక ఆధారాలు సేకరించినట్లు చెబుతున్నారు. ఇప్పటికే ఈ కేసులో నలుగురు ప్రధాన నిందితులను అరెస్టు చేయగా, వారిలో రాష్ట్రానికి చెందిన వారు కానీ, తిరుమల ఆలయానికి సంబ ంధించి కానీ ఎవరూ లేరు. అయితే టీటీడీలో కీలకంగా పనిచేసిన ఓ అధికారితోపాటు వైసీపీకి చెందిన ఓ ముఖ్య నేతకు ఈ వ్యవహారంతో లింకు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఏ క్షణమైనా వారిని అరెస్టు చేస్తారంటూ చెబుత న్నారు. అంతేకాకుండా ఆ ఇద్దరు దేశం విడిచి పారిపోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేసేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు.కల్తీ నెయ్యి సరఫరా ఆరోపణలో బోలేబాబా డెయిరీతోపాటు వైష్ణవి, ఏఆర్ డెయిరీ డైరెక్టర్లు, సీఈవోలను సిట్ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వీరిని కస్టడీకి తీసుకుని ప్రశ్నిస్తున్న పోలీసు అధికారులు.. ఈ వ్యవహారంతో లింకులున్న ఇతరులకు సంబంధించిన ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారంటున్నారు. ప్రస్తుతానికి పాత్రధారులు అరెస్టు అయినా, సూత్రధారులను అరెస్టు చేయాల్సివుందని అంటున్నారు. కస్టడీలో ఉన్న నిందితులు ఇచ్చిన సమాచారం ప్రకారం గతంలో టీటీడీలో కీలకంగా వ్యవహరించిన ఇద్దరి పాత్రపై స్పష్టమైన ఆధారాలు లభించినట్లు చెబుతున్నారు. గత ప్రభుత్వంలో పాలకమండలి సభ్యుడిగా నియమితుడైన ఓ సభ్యుడితోపాటు అప్పట్లో తిరుమల వ్యవహారాల్లో చక్రం తిప్పిన ఓ ఉన్నతాధికారిపై సిట్ అధికారులకు అనుమానాలు ఉన్నాయంటున్నారు.వీరిద్దరిని విచారించేందుకు త్వరలో నోటీసులు ఇస్తారని, అప్పుడే అరెస్టు చేస్తారని ప్రచారం జరుగుతోంది. కల్తీ నెయ్యి సరఫరా ఒప్పందాల్లో ఈ ఇద్దరికి ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయని ప్రధాన పత్రికల్లోనూ వార్తలు వస్తున్నాయి. గత పాలకమండలిలో అత్యంత కీలకంగా వ్యవహరించిన పాలక మండలి సభ్యుడితో టీటీడీ అధికారికి మంచి సంబంధాలు ఉండేవని, వీరిద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు బంధుత్వంగా మారే వరకు వెళ్లిందని అంటున్నారు. దీంతో వీరిద్దరి బ్యాంకు అకౌంట్స్ డిటైల్స్ ను సిట్ పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు. అదేవిధంగా డెయిరీ నిర్వాహకులు, టీటీడీ అధికారులు, వీరి మధ్యపరిచయానికి ఉపయోగపడిన వ్యక్తుల ఫోన్ కాల్ డేటాను తెప్పించుకున్నారని అంటున్నారు. మొత్తంగా కల్తీ నెయ్యి వ్యవహారంలో ఆ ఇద్దరి అరెస్టుతో ఈ ఎపిసోడ్ కు ఫుల్ స్టాప్ పడుతోందని అంటున్నారు.తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి జంతువుల కొవ్వు కలిసిన నెయ్యి వాడారంటూ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే బయటపెట్టింది. గత జూలైలో ఈ విషయం వెలుగుచూడగా, లడ్డూ నాణ్యతపైన తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ కేసులో వైసీపీ ముఖ్యనేతలను టార్గెట్ చేస్తూ ప్రభుత్వం పావులు కదిపిందనే అభిప్రాయం వ్యాపించింది. అయితే దీనిపై కొందరు వ్యక్తులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయగా, కోర్టు సీబీఐ, ఏపీ పోలీసులతో కలిపి ప్రత్యేక దర్యాప్తునకు ఆదేశించింది. దీంతో గతంలో టీటీడీ పాలకమండలి అధ్యక్షులుగా పనిచేసిన వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిని టార్గెట్ చేసినట్లు వైసీపీ ఆరోపణలు చేసింది. ఈ వ్యవహారంలో తన నిజాయితీని నిరూపించుకునేందుకు శ్రీవారి ఆలయం ఎదుట ప్రమాణం చేస్తానని భూమన ప్రకటించడం, అప్పట్లో ప్రభుత్వం అందుకు అనుమతి ఇవ్వకపోవడం రాజకీయంగా దుమారం రేపింది. ఇలాంటి పరిస్థితుల్లో పాలకమండలి అధ్యక్షులకు ఈ వ్యవహారానికి సంబంధం లేనట్లు సిట్ దర్యాప్తులో నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. కేవలం ఓ అధికారి, పాలకమండలి సభ్యుడు కలిసి ఈ తతంగం నడిపినట్లు సిట్ తేల్చినట్లు తాజా వార్తలు బయటపెడుతున్నాయి. దీంతో వైవీ, భూమన ప్రస్తుతానికి సేఫ్ అంటూ చెబుతున్నారు. ఇక కల్తీ నెయ్యి డీల్ కుదర్చిన పాలకమండలి మాజీ సభ్యుడు ఎవరంటూ అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా, టీటీడీకి జంబో పాలకవర్గం నియమించింది. దీంతో ఎవరు ఏం చేస్తున్నారనే విషయమై ప్రభుత్వానికి నియంత్రణ లేక పోయిందని అంటున్నారు. మొత్తానికి అంటున్నారు.

# జగన్ అప్పులు.. లోకేశ్ తాజా లెక్కలు




**ఆంధ్రప్రదేశ్:**ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అప్పులు ఎంత అన్న చర్చే ఎక్కువగా జరుగుతోంది. టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా, రాష్ట్రం 14 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని ప్రచారం చేసింది. ఇక అధికారంలోకి వచ్చాక ఆ లెక్కను కాస్త సవరించి చూపించింది. అయితే ఎన్నికల ప్రచారంలో చెప్పిన మొత్తం కన్నా, ప్రభుత్వం శ్వేతపత్రాల ద్వారా వెల్లడించిన అప్పుల మొత్తం తక్కువగా ఉండటంతో వైసీపీ ప్రతిదాడికి దిగింది. అయితే లెక్కల్లో చూపని అప్పులతో కలిపితే రూ.14 లక్షల కోట్లు పైనే అప్పులు ఉంటాయని ప్రభుత్వం ఎదురుదాడి చేసింది. ఇలా తొమ్మిది నెలలుగా ఏపీ అప్పులపై కూటమి, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం జరుగుతుండగా, తాజాగా టీడీపీ యువనేత, హెచ్ఆర్డీ మంత్రి నారా లోకేశ్ వెల్లడించిన లెక్కలు మరింత ఆసక్తికరంగా మారాయి.రాష్ట్రాన్ని ఐదేళ్లు పాలించిన వైసీపీ అన్నిరకాలుగా భ్రష్టుపట్టించిందని ఆరోపించిన మంత్రి లోకేశ్.. వైసీపీ అప్పులపై తనదైన స్టైల్ లో లెక్కలు బయటపెట్టారు. ఏపీని పాలించిన ముఖ్యమంత్రులు అందరూ కలిపి 58 ఏళ్లలో చేసిన అప్పులకు రూ.14,155 కోట్లు వడ్డీగా చెల్లించేవారమని చెప్పిన లోకేశ్.. గత ప్రభుత్వంలో చేసిన అప్పుల వల్ల వడ్డీ మొత్తం రూ.24,944 కోట్లకు చేరిందని వెల్లడించారు. 2019 వరకు ఉన్న ముఖ్యమంత్రులు చేసిన అప్పుపై కట్టిన వడ్డీకంటే జగన్ చేసిన అప్పుపై చెల్లించే వడ్డీనే దాదాపు రూ.11 వేల కోట్లు ఉందని లోకేశ్ చెప్పడం వైరల్ అవుతోంది.వైసీపీ అప్పులు రాష్ట్రాన్ని ఎంతలా కుదేలు చేశాయో చూపడానికి లోకేశ్ ఈ సారి వెరైటీ రూట్లో వచ్చారంటున్నారు. ఐదేళ్ల పాలనలో కేవలం అప్పులు చేస్తూ కాలం వెల్లదీసిన వైసీపీ నేతలు.. రాష్ట్ర ప్రజలపై తీవ్ర భారాన్ని మోపారని ప్రభుత్వం ఆరోపిస్తోంది. తెచ్చిన అప్పులలో మూలధన వ్యయం తక్కువగా ఉండటం వల్ల సంపదను సృష్టించలేకపోయారని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే విమర్శిస్తున్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పణంగా పెట్టి అప్పులు చేయడమే కాకుండా, తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని వైసీపీ విమర్శించడాన్ని ముఖ్యమంత్రి తప్పుబడుతున్నారు. తాను సంక్షేమ పథకాలు అమలు చేయలేకపోవడానికి వైసీపీ పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసమే కారణమని ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు కూటమి నేతలు ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా రెండు రోజుల క్రితం గల్లపెట్టి ఖాళీ అంటూ సీఎం తన నిస్సహాయతను వ్యక్తం చేయగా, తాజాగా మంత్రి లోకేశ్ 58 ఏళ్ల పాటు పాలించిన ప్రభుత్వాలు చేసిన అప్పులు, ఐదేళ్లలో వైసీపీ చేసిన అప్పులకు మధ్య తేడాను వివరించే ప్రయత్నం చేస్తున్నారు. రూ.14 లక్షల కోట్లు అప్పుచేశారని పాత లెక్కలు చెప్పి ప్రజలను బోర్ కొట్టించడం కన్నా, వెరైటీగా ఈ సారి వడ్డీ లెక్కలు బయటపెట్టి వైసీపీని మరింత వ్యక్తమవుతోంది.

# ఏపీలో జీబిఎస్ విజృంభణ 59కి పెరిగిన కేసులు




**ఆంధ్రప్రదేశ్:**ఏపీలో గులియన్ బారే సింర్డోమ్ (జీబీఎస్) కలకలం రేపుతోంది. స్వల్ప వ్యవధిలోనే వైరస్ విజృంభిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 59 మంది ఈ వ్యాధి లక్షణాలతో బాధపడుతున్నారు. మరోవైపు మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. కొద్దిరోజుల కిందట జీబీఎస్ లక్షణాలతో ఆరేళ్ల బాలుడు మరణించడగా, ఆదివారం ప్రకాశం జిల్లాకు చెందిన 50 ఏళ్ల మహిళ కూడా మరణించింది. దీంతో వైద్య, ఆరోగ్య శాఖ హైఅలర్ట్ ప్రకటించింది.కరోనా మహమ్మారిని మరచిపోక ముందే జీబీఎస్ వైరస్ సవాల్ విసురుతోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 59 కేసులు నమోదయ్యాయి. అయితే వీరిలో కేవలం 14 మంది మాత్రమే చికిత్స పొందుతున్నారు. మిగిలిన వారు చికిత్స అనంతరం కోలుకుని ఇళ్లకు వెళ్లిపోయినట్లు వైద్యాధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో జీబీఎస్ కేసులు పెరుగుతుండటంతో ప్రభుత్వం రంగంలోకి దిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక పర్యవేక్షణతో మంత్రి సత్యకుమార్ యాదవ్ నిరంతరం వైద్యాధికారులతో సమీక్షిస్తున్నారు. దీంతో వైద్యాధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.అయితే ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కేసులు నమోదు అవుతున్నా, కొన్ని ఆస్పత్రుల్లో మాత్రమే ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేశారు. కేసులు పెరుగుతున్నందున అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రత్యేక బెడ్స్ ఏర్పాటు చేయాలని బాధితులు కోరుతున్నారు. కరోనా కంటే జీబీఎస్ ప్రమాదకమంటూ హెచ్చరికలు జారీ అవుతుండటంతో రాష్ట్రంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. వ్యక్తిగతంగా జీబీఎస్ పై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. కరోనా సమయంలో కనీసం వ్యాధి లక్షణాలపై అందరికీ అవగాహన కల్పించారు. కానీ జీబీఎస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన లోపించింది. వ్యాధి లక్షణాలు విచిత్రంగా ఉండటంతో బాధితులు వెంటనే తెలుసుకోలేకపోతున్నారని చెబుతున్నారు. వ్యాధి లక్షణాలపై ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా మరణించే ప్రమాదం ఉందని జరుగుతున్న ప్రచారం ప్రజలను భయపెడుతోంది.కాగా, జీబీఎస్ మరణాలపై ప్రభుత్వం అప్రమత్తమైంది. వ్యాధిని సరైన సమయంలో గుర్తించకపోవడం వల్లే మరణాలు సంభవిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. శ్రీకాకుళంలో ఆరేళ్ల బాలుడు, ప్రకాశం జిల్లాలో మరణించిన మహిళను నాలుగైదు ఆస్పత్రులకు తిప్పడం, చివరగా ప్రభుత్వ ఆస్పత్రికి తేవడం వల్ల ఆరోగ్యం క్షీణించి మరణించినట్లు చెబుతున్నారు. దీంతో ఈ వ్యాధి నిర్ధారణకు ప్రభుత్వం ప్రత్యేక పరీక్షలను నిర్వహిస్తోంది. జీబీఎస్ లక్షణాలు అందరికీ ఒకేలా ఉండటం లేదు. కొంత మందికి దగ్గు,పట్టేస్తున్నాయి.

# నూజివీడులో ఈ అన్నల్ని ఏం చేసినా తక్కువే.. ఎంత దారుణానికి ఒడికట్టారంటే?




**ఏలూరు జిల్లా :**అనుబంధాలు అన్నవి అంతకంతకూ లేకుండా పోతున్నాయి. కనురెప్పల మాదిరి చెల్లెలు వరుస అయ్యే అమ్మాయిని కాపాడాల్సిన అన్నలే.. ఆమె పాలిట కీచకులుగా మారిన సంచలనం నూజివీడులో చోటు చేసుకుంది. ఏలూరు జిల్లా నూజివీడులో చోటు చేసుకున్న ఈ అరాచకం గురించి విన్నోళ్లంతా ముక్కున వేలేసుకుంటున్నారు. వరుసకు అన్నలన్న నమ్మకానికి జీవితానికి సరిపడా షాక్ ను ఇచ్చిన వైనం గురించి తెలిస్తే ఒళ్లు మండక మానదు.శనివారం సాయంత్రం జరిగిన ఈ దారుణ ఉదంతం కాస్త ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ వ్యవహారంలో పోలీసులు ప్రశ్నలు ఎదుర్కొంటున్నారు. నిందితుడ్ని వైద్య పరీక్షలకు పంపని వైనాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇంతకూ అసలేం జరిగిందన్న విషయంలోకి వెళితే.. పోలీసులు వెల్లడిస్తున్న సమాచారం ప్రకారం.. నూజివీడు ప్రభుత్వ కాలేజీలో బాధితురాలు చదువుతోంది.ఇంటర్ చదువుతున్న ఆమెకు వరుసకు అన్నలు సంతోష్.. ప్రదీప్ లు. శనివారం కాలేజీ నుంచి బయటకు వచ్చిన బాధితురాలిని ఫాలో అయ్యారు. మాయమాటలు చెప్పి ఆమె దగ్గరున్న పుస్తకాల్ని మరో అమ్మాయికి అప్పజెప్పి తమతో బండి మీద తీసుకెళ్లారు. అనంతరం అజరయ్యపేటలో ఉన్న సమాధుల వైపు తీసుకెళ్లారు.అప్పటికే వారిద్దరు మద్యం మత్తులో ఉండటం.. గంజాయి కూడా తాగి ఉంటారన్న అనుమానం వ్యక్తమవుతోంది. వారి తీరు తేడాగా ఉండటం.. తాను ఇంటికి వెళతానన్న ఒప్పుకోకపోవటం ఒక ఎత్తు.. ఆమెపై అఘాయిత్యానికి పాల్పడే ప్రయత్నంలో వారితో పోరాడి.. అక్కడి నుంచి ఆమె తప్పించుకుంది. అనంతరం ఇంట్లో వారికి వారిద్దరి గురించి చెప్పటంతో వారు పోలీసుల్ని ఆశ్రయించారు. ఈ క్రమంలో వరుసకు అన్నలైన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. అయితే.. మద్యం మత్తులో ఉన్న వారిని వైద్య పరీక్షలకు ఎందుకు పంపలేదన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# కాసుల కక్కుర్తి.. బీమా చేయించి మరీ బావను చంపించాడు



**హైదరాబాద్ :**'బావమరిది బ్రతక గోరును.. దాయాది చావగోరును' అన్న పాత కాలం సామెత గురించి తెలిసిందే. బావమరిది గొప్ప తనా న్ని చెబుతూ.. బంధువులంతా ఒక దిక్కు.. బావమరిది ఇంకొక దిక్కు అంటూ గొప్పగా చెబుతుంటారు. ఈ పైసల ప్రపం చంలో ఈ బంధాలన్నీ ఉత్త ట్రాష్ గా మారా యా? అన్న అనుమానం కలిగేలా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా పైసల కోసం బావను చంపించాడో బావమరిది. స్థానికంగా సంచలనంగా మారిన ఈ ఉదంతం హైదరాబాద్ శివారులోని అమీన్ పూర్ లో చోటు చేసుకుంది.బీమా పాలసీ చేయించి మరీ.. ఆ పైసలు కోసం చంపేసిన దారుణం గురించి తెలిస్తే నోట మాట రాదంతే. అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ హత్య గురించి షాకింగ్ అంశాలు వెలుగు చూస్తున్నాయి. మెదక్ జిల్లాలోని సోమ్లాతండాకు చెందిన గోపాల్ నాయక్ పదేళ్ల క్రితం బతుకుదెరువు కోసం అమీన్ పూర్ కు ఫ్యామిలీతో పాటు వచ్చాడు. కష్టపడుతూ కాస్తంత డబ్బుల్ని కూడబెట్టాడు.బావమరిది విస్లావత్ నరేశ్ నాయక్ తో కలిసి ఏడాది క్రితం జేసీబీని కొనుగోలు చేశారు. మూడునెలల క్రితం బావ పేరు మీద పోస్టల్ బీమా కూడా చేయించాడు. బీమా ఉంటే ఆర్థికంగా భరోసాగా ఉంటుందని మాయమాటలు చెప్పాడు. బావ మరణిస్తే.. బీమా డబ్బులతో పాటు.. జేసీబీ మీద ఉన్న వాయిదాలు కట్టకుండా తప్పించుకోవటంతో పాటు.. బీమా పైసలు కూడా సొంతమవుతాయని ప్లాన్ చేశాడు.ఇందులో భాగంగా తన మేనమామ దేవీసింగ్ తో కలిసి ఈ నెల పద్నాలుగున రాత్రి వేళలో.. హత్యకు పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న చెత్తను బయటపడేసి వస్తానంటూ ఇంట్లో నుంచి రాత్రి వేళ బయటకు వెళ్లిన గోపాల్ నాయక్ ఇంటికి తిరిగి రాలేదు. తర్వాతి రోజు అమీన్ పూర్ శివారులోని శ్మశాన వాటిక వద్ద చనిపోయి పడి ఉండటాన్ని గుర్తించారు. దీంతో అనుమానాస్పద మరణంగా కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణలో భాగంగా లోతుగా విచారించిన క్రమంలో ఈ దారుణం బయటకు వచ్చింది. దీంతో.. బావమరిదిని చేశారు.

# హస్తినను కుదిపేసిన భూకంపం!



**ఢిల్లీ:**దేశ రాజధాని ఢిల్లీని భూ కంపం భయపెట్టింది. తెల్లవారు జామున 5.30 నిమిషాలకు భూ ప్రకంపనలు రావడంతో నగర వాసులు హడలెత్తిపోయారు. భూమి లోపల నుంచి భారీ శబ్దాలు రావడంతో అంతా భయాందోళన చెందారు. ఈ భూకంప కేంద్రం ఢిల్లీకి సమీపంలో చూపించింది. కాగా, రిక్టర్ స్కేల్ పై 4.0గా భూకంపం తీవ్రత నమోదైంది.భూ కంప తీవ్రత తక్కువగానే ఉన్నప్పటికీ కాళ్ల కింద నేల కదిలిపోవడంతో జనం ఇళ్లలోంచి పరుగులు తీశారు. భూ కంపం వచ్చినప్పుడు అరుదైన శబ్దాలు వినిపించాయని స్థానికులు చెప్పారు. భూమిలోంచి భారీ శబ్దాలు రావడంతో ఏమవుతుందోనని భయాందోళన కనిపించింది. అయితే భూమిలోపల ఐదు కిలోమీటర్ల లోతులో భూమి కంపించడం వల్ల భారీ శబ్దాలు వచ్చాయని శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు.సాధారణంగా తక్కువ లోతులో సంభవించే భూకంపాలు ఎక్కువ లోతులో వచ్చేవాటికంటే చాలా తీవ్రమైన ప్రభావం చూపుతాయంటారు. భూ ప్రకంపనలు భూమిపై వేగంగా చేరుకోవడమే ప్రధాన కారణం అంటున్నారు. అయితే ఢిల్లీలో వచ్చిన భూ కంపం తక్కువ లోతులో ఉన్నప్పటికీ పెద్దగా ప్రమాదం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకుంటున్నారు. రాజధాని నగరాన్ని భయపెట్టిన భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం వాటిల్లకపోవడంతో ప్రభుత్వం కూడా ఉపశమనం పొందింది.

# యాదగిరిగుట్ట వార్షిక బ్రహ్మోత్సవాల వేళ మహాక్రతువు

**యాదగిరిగుట్ట:**తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలను జరుపుకోవడానికి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం ముస్తాబవుతోంది . మార్చి ఒకటవ తేదీ నుండి 11వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి దేవస్థానం ఏర్పాట్లను ప్రారంభించింది. యాదగిరిగుట్టలో అత్యంత వైభవంగా నిర్వహించే ఈ ఉత్సవాల కోసం దేశ విదేశాలతో పాటు స్థానిక భక్తులు హాజరుకానున్నారు.యాదగిరి గుట్టలో మహా క్రతువుయాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి ఒకటవ తేదీన స్వస్తివచనంతో ప్రారంభమవుతాయి. డోలోత్సవంతో ముగుస్తాయి. వానమామలై రామానుజ స్వామి చేతుల మీదుగా ఐదు రోజుల ఉత్సవాలను నిర్వహిస్తారు. ఇక ఈ క్రమంలో 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఒక మహాక్రతువును నిర్వహించనున్నారు. ఇప్పటికే ఆలయ విమాన గోపుర స్వర్ణ తాపడం పనులు పూర్తికాగా, 108 మంది రుత్వికులతో ప్రత్యేక పూజలను నిర్వహించ నున్నారు.పుణ్య నదుల పవిత్ర జలాలతో మహా సంప్రోక్షణదేశంలోని పుణ్య నదుల నుంచి పవిత్ర జలాలను తీసుకువచ్చి మహాకుంభ సంప్రోక్షణ చేయనున్నారు. కొండపైన ఐదు హోమగుండాలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున శ్రీ సుదర్శన నరసింహ, శ్రీ లక్ష్మీ హవన హోమాలను నిర్వహించనున్నారు. 23వ తేదీన సుమారు లక్ష మందికి పులిహోర ప్రసాదాన్ని వితరణ చేసి యాదగిరిగుట్టలో బంగారు తాపడంతో చేసిన విమాన గోపురానికి సంబంధించి మహాక్రతువును పూర్తి చేయనున్నారు.బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక ఆకర్షణ ఇదేఇక ఈసారి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో బంగారు తాపడంతో చేసిన విమాన నిలవబోతోంది.



# ఆత్మకూరులో ఒక. జెడ్పీ టి సి ఏడు. ఎంపీటీసీలకు ఎన్నిక కావచ్చు



**వనపర్తి జిల్లా ఆత్మకూర్ ఫిబ్రవరి 16 :** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని త్వరలో రాబోయే జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించిన. ఒక జడ్పిటిసి. ఏడి ఎంపీటీసీల స్థానాలు ఉన్నట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీపాద ఒక ప్రకటనలో తెలిపారు ఆత్మకూర్ మండలానికి సంబంధించిన పోలింగ్ కేంద్రాల తుది జాబితా విడుదల చేస్తున్నట్లు ఆయన అన్నారు ఓటర్లు19,941 ఓట్లుండగా 32 బూతులు ఉన్నట్లు వారు తెలిపారు.

# గడ్డి మందు తాగి మరో యువరత్నం మృతి

**ఆన్లైన్ రమ్మీ గేమ్ ఆడి డబ్బులు పోగొట్టుకున్న యువకుడు**

**తీవ్ర మనస్థాపనతో ఆత్మహత్య ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి.....**



**: శంకరపట్నం / ఫిబ్రవరి 17 :**గడ్డి మందు త్రాగి యువకుడు మృతి చెందిన ఘటన శంకరపట్నం మండలంలో చోటుచేసుకుంది. కేశవపట్నం ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపిన వివరాల ప్రకారం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన పడిగ మధు s/o వీరయ్య వయస్సు(33) కులం ఆరే గత సోమ వారం సాయంత్రం ఎవరు లేని సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యా యత్నం చేయగా చికిత్స నిమిత్తం కరీంనగర్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో తరలిం చామని తెలిపారు, చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మరణించినట్లు తన భార్య పడిగ గీత తన భర్త ఆన్లైన్లో బెట్టింగ్లు కడుతూ గేమ్ ఆడి అప్పులు చేశాడని అప్పులు తీర్చే క్రమంలో ఆత్మహత్యకు పాల్పడి కనపడకుండా పోయాడని తన భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దార్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొత్తపెల్లి రవి తెలిపారు.

# ఘనంగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మాజీ సీఎం జన్మదిన వేడుకలు



**: శంకరపట్నం/ ఫిబ్రవరి17 :** మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కోసి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కే సీ ఆర్ ఫ్లెక్సీలను చించివేయడం దారుణం :ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి/(మేడ్చల్ డిస్టిక్) :** తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడి పోట్లాడి తెలంగాణ రాష్ట్రా న్ని సాధించిన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కూకట్ పల్లి నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే దానిని జిహెచ్ఎంసి అధికారులు తొలగిస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు.గత 14 నెలలగా గల్లీలలో రహ దారులలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు ఏర్పాటు చేస్తే దానికి తీయడా నికి అధికారులకు మాత్రం పట్టించు కోవట్లేదు. కెసిఆర్ పుట్టినరోజున కూడా ఫ్లెక్సీలను ఉంచకుం డా ఎలా తొలగిస్తారని అధికారులతో ఫోన్ కాల్ చేసి మాట్లాడితే కమిషనర్ ఆదేశాల మేరకే తొలగిస్తున్నామని అధికారులు మాట్లాడుతు న్నారు. ప్రభుత్వమే ఫ్లెక్సీలని తొలగించమని ఆదేశాల ను జారీ చేసిందని అధికారులు సమాధానం చెబుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను ఎక్కడ తొలగించకుండా కేవలం టిఆర్ఎస్ పార్టీని టార్గెట్ గా చేసి ఫ్లెక్సీలను తొలగించడం ప్రభుత్వానికి సరైన పద్ధతి కాదని ఇదే విధమైన ధోరణిలో అధికారులు ప్రభుత్వం పాల్పడడం దుర్మార్గమైన చర్యలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మధ్యతరగతి కుటుంబాల పాలిట గొప్ప వరం వెస్టీజ్

**నాగర్ కర్నూల్ -**నాగర్ కర్నూల్ జిల్లాలో సుఖ జీవన్ గార్డెన్ లో కేకే అసోసియేషన్ ఆధ్వర్యంలో దాదాపుగా 500 మందితో వెస్టీజ్ కంపెనీ మెగా సక్సెస్ సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రామ్ కి కర్ణాటక నుండి ముఖ్య అతిధిగా, సౌత్ ఇండియా సూపర్ స్టార్, డబుల్ యూనివర్సల్ క్రౌన్ డైరెక్టర్, సుబ్బయ్య శెట్టి గారు విచ్చేశారు. వారు మాట్లాడుతూ

నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతకు, మహిళలకు ఉపాధిని అందించడంలో వెస్టీజ్ కంపెనీ ముందంజ లో ఉందని పేర్కొన్నారు. ఈ వ్యాపారంలో మనకు ఇంట్లోకి కావాల్సిన వస్తువులను వాడుకుంటూ, నచ్చిన విషయాన్ని, వచ్చిన లాభాలను పదిమందికి పరిచయం చేస్తూ, వారి కుటుంబానికి అవసరం అయిన వస్తువులు వాడింప చేయడంతో ఈ వ్యాపా రం జరుగుతుందన్నారు.వెస్టీజ్ కంపెనీ ద్వారా డబ్బు పెట్టుబడి లేకుండా పెద్ద వ్యాపారాన్ని సృష్టించవచ్చు, ఎవరైతే ఈ బిజినెస్ గురించి తెలుసుకోని, బిజినెస్ ఎలా చేయాలో నేర్చుకుని, నేర్చు కునే వాళ్ళని తయారు చేసి, వాళ్లని లీడర్స్ గా తయారు చేసిన ప్పుడు పెద్ద వ్యాపార సామ్రాజ్యాన్ని తయారు చేయొచ్చు అన్నారు. జీవితంలో షార్ట్ కాట్ లో ఎదగడం, షార్ట్ కట్ లో డబ్బులు సంపాదించడం చాలా ప్రమాదకరమని సూచించారు.కార్యక్రమం అనంతరం సౌత్ ఇండియా సూపర్ స్టార్ సుబ్బయ్య శెట్టి గారిని కేక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్సల్ క్రౌన్ డైరెక్టర్ కవిత కిరణ్ గారు, యూనివర్సల్ క్రౌన్ డైరెక్టర్ సుమిత్ర వెంకటేశ్వర్లు గారు, క్రౌన్ డైరెక్టర్. పరమేష్ గారు, అలాగే స్టార్ డైరెక్టర్స్ & డైమండ్ డైరెక్టర్స్ - తెలంగాణ నలుమూలల నుండి అధిక సంఖ్యలో లీడర్స్ తో పాటుగా నిరుద్యోగ యువతి యువకులు, గృహిణులు పాల్గొన్నారు.

## తెలంగాణ మాజీ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కు

# ఘనంగా పుట్టినరోజు వేడుకలు


**వనపర్తి జిల్లా ఆత్మకూర్ ఫిబ్రవరి 16 :**తెలంగాణ ఉద్యమ రథ సారథి తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మక్తల్ తొలి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావు జన్మదిన ఆర్ అండ్ బి అతిథి గృహంలో బిఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు అనంతరం కేక్ కట్ చేస్తూ పార్టీ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ చేశారు ప్రభుత్వ హాస్పటల్లో పేషెంట్లకు పండ్లు పాలు బెడ్లు పంపిణీ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ఎంపీపీ బంగారు శ్రీనివాసులు వైస్ ఎంపీపీ కోటేశ్వర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షు లు రవికుమార్ యాదవ్ మాజీ ఎంపీపీలు శ్రీధర్ గౌడ్ వీరేశ లింగం కౌన్సిలర్లు చెన్నయ్య రామకృష్ణ లొల్లి శీను మాసన్న పాండు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





# ఘనంగా కె సి ఆర్ జన్మదిన వేడుకలు







**వనపర్తి జిల్లా ఆత్మకూర్ ఫిబ్రవరి 16 :** తెలంగాణ ఉద్యమ రథ సారథి తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖరరావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు మున్సిపాలి టీ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మక్తల్ తొలి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన ఆర్ అండ్ బి అతిథి గృహం లో బిఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు అనంతరం కేక్ కట్ చేస్తూ పార్టీ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ చేశారు ప్రభుత్వ హాస్పటల్లో పేషెంట్లకు పండ్లు పాలు బెడ్లు పంపిణీ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ఎంపీపీ బంగారు శ్రీనివాసులు వైస్ ఎంపీపీ కోటేశ్వర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ మాజీ ఎంపీపీలు శ్రీధర్ గౌడ్ వీరేశలింగం కౌన్సిలర్లు చెన్నయ్య రామకృష్ణ లొల్లి శీను మాసన్న పాండు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యూనియన్లకు అతీతంగా కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఏర్పాటు..

**అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా దద్దు సురేష్ యాదవ్**



**కూకట్ పల్లి/ (మేడ్చల్ డిస్టిక్) :**ల(యూనియన్లకు అతీతంగా) ప్రెస్ క్లబ్ కూకట్ పల్లి అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గ చిత్తారమ్మ ఆలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ (యూనియన్లకు అతీతంగా) అధ్యక్షులుగా ఎర్రయాకాయను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులందరికి సంక్షేమ పథకాలు అందజేయడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావును కలిశారు. ఈ సందర్భంగా వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పివి నాగరాజు కుమార్, కిషోర్ చారి, సలహాదారులు మధుసూదనాచారి, అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా దద్దు సురేష్ యాదవ్, కోశాధికారిగా బెల్లం శంకర్ తో పాటు ఉపాధ్యక్షులుగా శ్రీరామ్, ధనుంజయ్ చారి, ఆనందరావు, జాయింట్ సెక్రెటరీ నగేష్, సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చందు, లక్ష్మి, నాగమణి, కార్య వర్గ సభ్యులుగా రవీందర్ రెడ్డి, పబ్లిసిటీ సెల్ కార్యదర్శిగా దుర్గాప్రసాద్, నియమితులయ్యారు. కార్యక్రమంలో జర్నలిస్టులు సురేష్, మహేందర్, చంద్రశేఖర్, అంజి బాబు, వీరారెడ్డి, ,వినీల్ గౌడ్, శ్రీధర్, రంజిత్, ప్రభాకర్ రెడ్డి, కూరాకుల నరసింహారావు, హేమంత్, సునీల్ వినీల్ గౌడ్, వీరేంద్ర, రవీందర్ రెడ్డి, సురేష్,తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# యూనియన్ రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని ధిక్కరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు : టియుడబ్ల్యూజే 143 రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్కే దయాసాగర్

**కూకట్ పల్లి/ (మేడ్చల్ డిస్టిక్) :** యూనియన్ రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని ధిక్కరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని టియుడబ్ల్యూజే 143 రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్కే దయాసాగర్ అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 143 సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ సారథ్యంలో టి జెఎఫ్ ఉద్యమ సంఘంగా, తదనంతరం టియుడబ్ల్యూజే గా రూపాంతరం చెంది క్రమ శిక్షణ గల సంఘంగా ముందుకు సాగుతున్న విషయం సభ్యులందరికీ తెలిసిందేనని, యూనియన్ కూకట్పల్లి కార్యవర్గం రద్దయిన నేపథ్యంలో నూతన కార్యవర్గం నియామక ప్రకటన తాజాగా రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీ సాగర్ ల చేతులమీదుగా వెలువడింది తెలియచేసారు. గత కమిటీ పనితీరు సరిగా లేనందున, ఇతర వ్యవహారాలను దృష్టిలో పెట్టుకొని పని చేసే బాధ్యులకు ఇక్కడ బాధ్యతలు అప్పగించాలని రాష్ట్ర కమిటీ గత కొంతకాలం క్రితమే నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. టీజేఎఫ్ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్న సీనియర్



జర్నలిస్టులకు అవకాశం ఇస్తే బాగుంటుందని రాష్ట్ర కమిటీ ఒక నిర్ణయానికి వచ్చిన నేపథ్యంలో కమిటీ ప్రకట కూకట్పల్లికి చెందిన యూనియన్ సీనియర్ నాయకులు రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్ళి వారికి బాధ్యతలు ఇప్పించడం జరిగిందని తెలియ చేసారు. త్వరలో యూనియన్ మొదటి నుంచి పని చేస్తున్న క్రియాశీలక సభ్యులందరితో చర్చించి మిగతా పూర్తిస్థాయి కార్య వర్గాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేసారు. ఇక్కడి సంఘంలో సభ్యులుగా ఉన్న ఒకరిద్దరు సభ్యులు కానీ మరి కొందరిని తీసుకెళ్ళి రాష్ట్ర అధ్యక్షులని కలిసి తప్పుడు సమా చారాన్ని పోస్ట్ చేయడం జరిగిందని, ఇలాంటి చర్యలు యూని యన్ నియమావళికి విరుద్ధంగా, క్రమశిక్షణ రహితంగా ఇష్టానుసారంగా అనని మాటలను అన్నట్లు ప్రచారం చేసి మాన సిక ఆనందం పొందుతున్న వారిని ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని రాష్ట్ర కమిటీ తెలియజేస్తుందని హెచ్చ రించారు. త్వరలోనే టీయూడబ్ల్యూజే సభ్యులుగా ఉన్న అందరం కలిసి పూర్తిస్థాయి కమిటీని నిర్మించుకుందామని, కూకట్ పల్లి ప్రాంతం నుంచి రాష్ట్ర బాధ్యులుగా తను వెల్లడిస్తున్నట్టు పేర్కొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రైతులకు స్ప్రింక్లర్స్ యూనిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి



**పూడూర్ మండల్ ఫిబ్రవరి 19:** పూడూరు మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గంలోని పలు మండలా లకు చెందిన రైతులకు స్ప్రింక్లర్స్ యూనిట్లను డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు.అనంతరం ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ k.సత్తయ్య మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు మరియు అండర్ డ్రైనేజ్ పనులు శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి




**పూడూరు మండల్ ఫిబ్రవరి 19 :** పూడూరు మండలం మీర్జాపూర్ లో 10లక్షల వ్యయంతో సీసీ రోడ్డు శంకుస్థాపన మరియు ఎంకేపల్లి గ్రామంలో 10లక్షల వ్యయంతో డ్రైనేజీ నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు షకిల్ భాయ్ ఆనందం వికారాబాద్ జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అజీమ్ పటేల్ పెంటయ్య శ్రీనివాస్ పూడూరు మండల్ సొసైటీ చైర్మన్ ఈ సతీష్ రెడ్డి గూడూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ వివిధ గ్రామాల డైరెక్టర్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు సీనియర్ నాయకులు యువజన నాయకులు పాల్గొనడం జరిగింది.

# పేటలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**పెద్ద శంకరంపేట ఫిబ్రవరి 18 :** మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలో సోమవారం లితెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు, కెసిఆర్ పేరు పైన మొక్కను నాటి, కేక్ కట్ చేసి ఒకరినొకరు అభినందనలు తెలుపుకున్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగం రాఘవులు, పార్టీ సీనియర్ నాయకులు సిద్ద రెడ్డి, భూతుకూరి సుభాష్, వెంకట్ రెడ్డి, మాజీ కోఆప్షన్ యాదుళ్ళ, మాజీ సర్పంచులు, గజవాడ నరసింహులు, శంకర్ గౌడ్, ప్రకాష్, విట్టల్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాకూబ్, పార్టీ శ్రేణులు నీల కంటి విట్టల్, భూమిరెడ్డి, విట్టల్ నాయక్, ఆగమయ్య, దుర్గేష్, ర్యాఖల శ్రీనివాస్, అంబటి వెంకట్, చిమ్మ రాములు, మహేష్, అశ్విన్ కుమార్, మహబూబ్, మల్లేశం, చిన్న కట్ట మల్లేశం, ప్రశాంత్, అట్కారి అభి, పండు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ని గెలిపించాలి. పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.



**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట ఫిబ్రవరి 18 :** కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల బిజెపి అభ్యర్థి అంజిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేటలో పట్టభద్రుల ఓటర్లను కలిసి కరపత్రం ఇవ్వడంతోపాటు ప్రచారం నిర్వహించారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. నిరుద్యోగుల తరఫున ప్రశ్నించే గొంతును అంజిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిం చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు బొగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

**లేనియెడల కాంగ్రెస్ పతనం**
**పరిగి నుంచే ప్రారంభిస్తాం**
**వికలాంగుల అట్రాసిటీ చట్టం అమలును**
**గాలికి వదిలిన కాంగ్రెస్**
**వికలాంగులకు ఉచిత ప్రయాణ హామీ అమలో**
**ప్రభుత్వ నిర్లక్ష్యం**
**వికాలంగుల పరిరక్షణ సమితి రాష్ట్ర**
**అధ్యక్షులు గిద్దె రాజేష్**



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 18 పరిగి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేసిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్ద రాజేష్,సోమవారం వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ ఆధ్వర్యంలో సంఘం మండల అధ్యక్షులు పసుల చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన రాజ్యాధికార సాధన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్,మాట్లాడుతూ రాజస్థాన్,చతిస్గడ్ తరహాలో తెలంగాణలోనూ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించేంత వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మేము పోరాటం చేస్తూనే ఉంటాం వికలాంగుల డిమాండ్ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి పరిగి నుండే ముహూర్తం పెడతామని ఆయన అన్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వికలాంగుల 6000 పెన్షన్ పెంచడంతోపాటు ఆర్టీసీలో వికలాంగులకు 100 శాతం ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు.రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016 సమర్థవంతంగా అమలు చేస్తామని రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని వికలాంగులకు హామీలు ఇచ్చి వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి వారి ఓట్లతో ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి తన 14 నెలల పాలనలో వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడమే కాకుండా అడుగడుగున వికలాంగుల సమాజంపై వివక్ష ప్రదర్శిస్తూ వికలాంగుల సమాజాన్ని చిన్న చూపు చూస్తున్నారని ఆయన మండి పడ్డారు. గత ప్రభుత్వ హాయంలో తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పరిశ్రమల రంగంలో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకువచ్చిన ఎం ఎస్ ఎం ఈ పాలసీల్లో వికలాంగులకు ఆ రిజర్వేషన్ సైతం తీసివేసిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం నెలకొంది. ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన రేవంత్ రెడ్డి వికలాంగులకు ఉచిత ప్రయాణ హామీని ఎందుకు అమలు పరచడం లేదని ప్రశ్నించారు.తెలంగాణలో వికలాంగుల అట్రాసిటీ చట్టం అమలును గాలికి వదిలేసిందని అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించే వికలాంగులు క్రీడలకు గత ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకు 70 వేలు కేటాయిస్తే రేవంత్ రెడ్డి 70 లను 50 వేలకు తగ్గించి వికలాంగుల సమాజం పట్ల వివక్ష ప్రదర్శించారన్నారు.తెలంగాణలో ఉన్న 12769 గ్రామ పంచాయితీల్లో 25 వేల 538 మంది వికలాంగులకు రాజకీయ అవకాశాలు కల్పించి ఏఐసీసీ వికలాంగులకు ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ సంఘం పరిగి నియోజకవర్గ ఇంచార్జ్ ఇప్పటూరి లక్ష్మయ్య దోమ మండల అధ్యక్షులు చుక్కయ్య పాల్గొన్నారు.

# పరిగి లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**తెలంగాణ చరిత్రలో ప్రత్యేక అధ్యాయం కేసీఆర్**
**గ్రీన్ చాలెంజ్ కార్యక్రమంలో మొక్కలు నాటిన**
**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 18 పరిగి :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఉద్యమ నేత తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దాత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకల్లో భాగంగా సోమవారం పరిగి పట్టణంలో గ్రీన్ చాలెంజ్ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటీ పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.తదనంతరం పరిగి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులతో కలిసి తన నివాసంలో కేక్ కటింగ్ చేసిన పరిగి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి,అదేవిధంగా కుల్కచర్ల దోమ పూడూర్, మండల కేంద్రాలలో మొక్కలు నాటి కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కెసిఆర్ జన్మదిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్..అనే ఈ మూడు అక్రరాలకు తెలంగాణ చరిత్రలో ప్రత్యేక అధ్యాయం ఉంటుంది.ఈ రోజున ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ మన కళ్ల ముందు ఉందంటే దానికి కారణం కేసీఆర్. ఉమ్మడి రాష్ట్రం భావన%శా%పెరిగిపోయి ఇక ప్రత్యేక రాష్ట్రం అన్నది అసాధ్యం అన్న వాతావరణంలోఆయన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధిస్తానని సొంత పార్టీ పెట్టుకున్నారు. సాహసోపేతమైన రాజకీయ అడుగు. ఆయనకు చంద్రబాబు మంత్రి పదవి ఇవ్వలేదని టీఆర్ఎస్ పార్టీని పెట్టారని అంతే తప్పు..తెలంగాణ కోసం కాదని కొంత మంది వాదిస్తారు. అందులో ఎంత నిజముందో కానీ ఆయన ఆ పార్టీ పెట్టడం వల్ల నే ఈ రోజు తెలంగాణ అనే స్వప్నం సాకారం అయింది. అవకా శాలను అందిపుచ్చుకోవడంలో కేసీఆర్ ను మించిన వారు లేరు. రాజకీయ పోరాటం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధన అనేది క్లిష్టమైన విషయం. అయినా ఎక్కడా దారి తప్పకుండా పోరాటం చేశారు. ప్రజల్లో సొంత రాష్ట్ర భావన పెంచేలా ఎప్పటికప్పుడు ఉపఎన్నికలతో రాజకీయాలు చేశారు.కొన్ని సార్లు ఎదురు దెబ్బ లు తిన్నారు కానీ ఆయన ఎప్పుడూ వెనుకబడిపోలేదు.ఓ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి రాజకీయంతో పార్టీ ఆయన చేతుల్లో నుంచి జారిపోయే ప్రమాదంలో పడింది.కానీ ఆ తర్వాత రెండు నెలల్లనే ఉద్యమం ఆకాశమంత స్థాయికి తీసుకెళ్లారు.ఆమరణ దీక్ష ప్రకటన తర్వాత కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేయక తప్పలేదు.తెలంగాణ ఏర్పాటు తర్వాత దాదాపుగా పదేళ్ల పాటు ఆయన సీఎంగా ఉన్నారు. దశాబ్దాలుగా తెలంగాణను పట్టి పీడిస్తున్న సమస్యలకు పరిష్కారం చూపించేందుకు ప్రయత్నించారు. తెలంగాణలో ఎంతో దిగువన ప్రవహించే గోదావరిని ఎత్తిపోసుకవడానికి అన్ని చోట్లకు తరలించడానికి కాళేశ్వరం నిర్వహించారు. అదే కాళేశ్వరం ఇవాళ ప్లాన్ చేయాలంటే కనీసం ఐదు లక్షల కోట్లు అవుతుంది. ఇక పదేళ్ల కాలంలో హైదరాబాద్ రూపరేఖలు మారిపోయాయి. విదేశీ నగరాల లుక్ వచ్చింది.పాలన విషయంలో అభివృద్ధి విషయంలో కేసీఆర్ ది వంక పెట్టలేని పాలన అందించారు. అంటూ కెసిఆర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వివిధ మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు,పిఎసిఎస్ మాజీ చైర్మన్లు వైస్ చైర్మన్లు మాజీ ఎంపీపీలో జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా రోడ్లమీద వ్యాపార కార్యకలాపాలను వెంటనే తొలగించాలి

**కమీషనర్ సిహెచ్ శశిధర్**

**వనపర్తి జిల్లా ఆత్మకూర్ ఫిబ్రవరి 16 :** ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి అయిన ఆత్మకూరు మహాత్మా గాంధీ నుండి అమరచింతకు వెళ్లే ప్రధాన రహదారిపై వివిధ రకాల చిరు వ్యాపారస్తులు ప్రజా జీవితానికి ఇబ్బందిగా మారిందన ప్రయాణికులకు వాహనాలకు ఇబ్బంది కలిగిస్తున్న చిరు వ్యాపారులను ఉపేక్షించేది లేదని వెంటనే వారి వ్యాపార కార్యకలాపాలను డ్రైనేజీలపై కాంపౌండ్ వాల్స్ పైన మెట్ల పైన వ్యాపారాలు చేస్తున్న చిరు వ్యాపారులను ఏడు రోజుల్లో గా తొలగించాలని లేనిచో మున్సిపల్ చట్టం ప్రకారం 2019 ప్రకార ము అట్టి వారిపై చట్టపరమైన తగు చర్యలు తీసుకుంటామని



మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శశిధర్ దుకాణాల యాజమా న్యానికి నోటీసులు ఇచ్చారు వారితోపాటు మున్సిపాలిటీ సిబ్బంది



పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో నకిలీ విత్తనాల కలకలం

**నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకున్న**
**వికారాబాద్ జిల్లా ట్రాన్స్ఫోర్స్ అధికారులు**
**10 లక్షల విలువ గల పత్తి విత్తనాలు స్వాధీనం**
**నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి**
**మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**




**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 18 తాండూర్ :** వికారాబాద్ జిల్లాలో పదిలక్షల విలువ గల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్న వికారాబాద్ జిల్లా టాస్ఫోర్స్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్,అండ్ టీమ్, వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలో ఓ వ్యక్తి నకిలీ విత్తనాలను విక్రయించేందుకు అనుమానాస్పదంగా తిరు గుతుండగా అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమా చారం ఇవ్వడంతో వెంటనే అక్కడికి చేరుకున్న పెద్దేముల్ పోలీ సులు,అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని దగ్గర ఉన్న సంచులను పరిశీలించగా అట్టి సంచుల్లో పత్తి విత్తనాల ప్యాకెట్లు లభ్యమవ్వడంతో వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు వ్యవ సాయ అధికారికి సమాచారం ఇవ్వగా వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న వ్యవసాయ అధికారి అట్టి విత్తనాలను పరిశీలించి నకిలీ పత్తి విత్తనాలుగా నిర్ధారించడంతో అతనిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి వికా రాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ నకిలీ విత్తనాలకు సంబంధించి వివరాలను జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా కోనంకి గ్రామానికి చెందిన ఉప్పల పాటి వసంత్రావు అనేవ్యక్తి గత 15 సంవత్సరాలుగా కర్ణాటక లోని యాద్గీర్ జిల్లా గాజుర్కోట్ గ్రామంలో నివసిస్తున్నాడు.అతను గత కొంతకాలంగా కర్ణాటకలోని గుర్మిట్కల్ నుంచి నకిలీ విత్తనాలను తీసుకొచ్చి వికారాబాద్ జిల్లాలో అమాయక రైతులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే పంటల సీజన్ అయిన జూన్, జూలై నెలల్లో పోలీసుల నిఘా ఎక్కువగా ఉంటుందనే ఉద్దేశంతో ప్రభుత్వ అధికారులకు అనుమానం రాకుండా ముందుగానే నకిలీ పత్తి విత్తనాలను తీసుకువచ్చి అమాయక రైతులకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలోనే వసంత్ నాలుగు ప్లాస్టిక్ సంచులలో నక్కిలి విత్తనాలను తీసుకువచ్చి పెద్దేముల్ అంబేడ్కర్ విగ్రహం వద్ద అనుమానాస్పదంగా కనిపించడంతో అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు సంపత్ ను అదుపులోకి తీసుకొని అతని దగ్గర ఉన్న సంచులను పరిశీలించగా ఎలాంటి లేబుల్స్, లాట్ నెంబర్,బ్యాచ్ నెంబర్స్,తయారుచేసిన తేది,గడువు లాంటివి లేని పత్తి విత్తనాల ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించి వెంటనే మండల వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి చేరుకున్న . ఆ వ్యవసాయాధికారి విత్తనాలను పరిశీలించగా అవి పూర్తిగా నకిలీ పత్తి విత్తనాలు అని తేల్చారు.దీంతో నిందితుడు సంపత్ ను అదుపులోకి తీసుకొని అతని అతని దగ్గర ఉన్నటువంటి నకిలీ పత్తి విత్తనాలకు సంబంధించి 4 నాలుగు సంచులు స్వాధీనం చేసుకోగా వాటిలో రూ.2.70,000 విలువ కల్గిన150 కేజీల నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లు తెలిపారు. కాగా అతను ఇచ్చిన సమాచారంతో కర్ణాటకలోని అతని ఇంటి నుంచి రూ.7,20,000 లక్షల విలువ కల్గిన 4 క్వింటల్లా నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇతనిపై గతంలో బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా కేసు నమోదు అయినట్టు తెలిపారు.రైతులు ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మీరు ఎలాంటి విత్తనాలు కొనుగోలు చేయాలన్న మీకు నమ్మకమైన వారి దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.జిల్లాలో ఎక్కడైనా అనుమానాస్పదంగా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్టు మీకు తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా టాస్క్ ఫోర్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

# క్రికెట్ పోటీలు

**బికెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీల కార్యక్రమం**





**//చేర్యాల:** చేర్యాల పట్టణ కేంద్రం లో కెసిఆర్ జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి ఆధ్వ ర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగినది అనంతరం రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తెచ్చిన కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని ఇలాంటి జన్మదిన వేడుకలు ఆయన మరె న్నో జరుపుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నానని అన్నారు కెసిఆర్ మరొకసారి తెలంగాణ ముఖ్య మంత్రిగా కావాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు ఆయన నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ముస్త్యాల బాల నరసయ్య, ముస్త్యాల నాగేశ్వరరావు,శివ గారి అంజయ్య, మల్లేశం, మంగోలు చంటి, సతీష్, తిరుపతి, పెద్ద ఎత్తున క్రీడాకారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా

**కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాలద బాల నరసయ్య అరుణ దంపతుల అన్నదాన కార్యక్రమం**



**చేర్యాల:** చేర్యాల పట్టణ కేంద్రంలో కెసిఆర్ జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నరసయ్య అరుణ దంపతులు స్థానిక మనో చేతన విక లాంగుల స్కూల్లో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది అనంతరం ముస్త్యాల బాల నరస య్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తెచ్చిన కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని ఇలాంటి జన్మదిన వేడుకలు ఆయన మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నానని అన్నారు కెసిఆర్ మరొకసారి తెలంగాణ ముఖ్యమంత్రిగా కావాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు ఆయన నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముస్త్యాల అరుణ బాల నరసయ్య, నాలుగు మండలాల బ్లాక్ అధ్యక్షుడు శివ గారి అంజయ్య, మండల అధ్యక్షుడు మల్లేశం, మనో చేతన ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, మరియు ఇతర నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు



**తిరుపతి జిల్లా:** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 12 మంది నిందితులకు ఒక్కొక్కరికి రూ.10,000/- ల చొప్పున మొత్తం రూ.1,20,000/- ల జరిమానా.ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు.

జిల్లా ఎస్పీ శ్రీ హర్షవర్ధన్ రాజు,ఐపీఎస్., ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణచారి, కేసుల వివరాలు వెల్లడించారు.తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 12 మంది ముద్దాయిలను 4 వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా గౌరవ జడ్జి శ్రీ గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10,000/- చొప్పున మొత్తం 12 మందికి 1,20,000/- జరిమానా తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ శ్రీ హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., గారు అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ బాధ్యత తో సిబ్బంది విధులు నిర్వర్తించాలని సూచించారు.

# సీఎం చంద్రబాబుకి ఘన స్వాగతం



**.//రేణిగుంట:**తిరుపతి వేదికగా జరుగుతున్న అంతర్జాతీయ దేవాలయాల సదస్సులో పాల్గొనేందుకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే పులివర్తి నాని.

# పిల్లల ప్రతిభకు పట్టం కట్టిన వేమన పద్యాలు

**శతక పద్యాలతో వేమన,సిపి.బ్రౌన్ లకు నివాళి ఘటించిన విద్యార్థులు**





**సత్తుపల్లి న్యూస్ ఫిబ్రవరి 17 :** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి మండలానికి చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు రెండు వందల మంది ఏకగళంతో చూడకుండా వంద వేమన పద్యాలను పఠించి తెలుగు భాషలో తమకు గల ప్రతిభను ప్రదర్శించి ప్రశం సలు పొందారు. సోమవారం జేవీఆర్ డిగ్రీ కళాశాల వేదికగా గార్లపాటి, బొల్లేపల్లి స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలుగు శాఖ,ఆషా స్వచ్ఛంద సంస్థ,లైవ్ స్వచ్ఛంద సంస్థ, సృజన, మండల విద్యా శాఖల సహకారంతో వేమన శతక పద్య గళార్చన జరిగింది. అరగంట సేపు విద్యార్థులు వంద వేమన పద్యాలను చూడకుండా చదివి తెలుగు భాషలో తమకు గల ప్రతిభను ప్రదర్శించి ఆహూతుల అభినందనలను కరతాళ ధ్వనుల మధ్య అందు కున్నారు.అనంతరం జేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.గోపి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల విద్యాధికారి ఎన్. రాజేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులలో తెలుగు భాషపట్ల ఆసక్తిని పెంపొందించే దిశగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రోత్సహిస్తున్న నిర్వాహకులను,సహకరిస్తున్న సంస్థలను అభినందించారు. కేవలం మూడు నెలల వ్యవధిలో విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను,పాఠశాలల యాజమాన్యాలను అభినందించారు. డాక్టర్ ఎన్.గోపీ మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యం నుండే సామాజిక స్పృహను, నైతిక విలువలను,జ్ఞాపక శక్తిని పెంపొందించు కోవడానికి వేమన శతకం ఉపకరిస్తుందన్నారు. ఆషా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సత్తుపల్లి పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద బాబు అద్భుతమైన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషం కలిగించింది అన్నారు.శాసన సభ్యురాలు డాక్టర్ మట్టారాగమయి దయానంద్ తరపున విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పాఠశాలలకు జ్ఞాపికలు అతిథుల చేతుల మీదుగా అందచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఇతర ప్రాంతాలు తిర్మలాయపాలెం మండలం కాకారవాయి ఉన్నత పాఠశాల,కల్లూరు ఎన్నెసి. పాఠశాల వుద్యార్థులతో పాటు సత్తుపల్లి మండలం నుండి పాల్గొన్న ప్రభుత్వ బాలుర హైస్కూల్, ఎన్టీఆర్ నగర్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ పాత సెంటర్, డాక్టర్ కెకెఆర్.గౌతమ్ స్కూల్, వివి.విద్యాలయం, కేపీఆర్.గౌతమ్ స్కూల్, విశ్వశాంతి విద్యాలయం మరియు టాలెంట్ స్కూల్ పాఠశాలలను నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమం లో నిర్వాహకు లు రామకృష్ణ,మధుసూదనరాజు,కిషోర్ రెడ్డి, నాగేశ్రరావు, జేవీఆర్ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పూర్ణచంద్రరావు, విశ్రాంత ఉపాధ్యాయులు కళ్యాణశర్మ, అయ్యదేవర శేషగిరిరావు, మాలతి, కళ్యాణ శర్మ,మల్లికార్జున రావు, రమణమూర్తి, స్వచ్ఛంద సంస్థల నుండి గట్టె వాసు,గంద్ర కిషోర్ కుమార్ రెడ్డి, దొడ్డా కృష్ణయ్య,పసుపులేటి నాగేశ్వరరావు, పల్లం పిచ్చయ్య,కాశీం, ఎన్.ప్రసాద్ కళాశాల సిబ్బంది పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చేర్యాలలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**/చేర్యాల:** చేర్యాల పట్టణంలోని స్థానిక అంగడి బజారులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తెచ్చిన కెసిఆర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం చాలా సంతోష దాయకమని అన్నారు కెసిఆర్ నిండు నూరేళ్లు ఆ భగవంతుడు చల్లగా చూడాలని మరల తెలంగాణ ముఖ్యమంత్రి గా కావాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అన్నారు స్థానిక పెద్ద చెరువు కట్టమీద కేసీఆర్ పుట్టినరోజు పురస్కరించుకొని మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లేశం, పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు, ముస్త్యాల బాల నరసయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకుగారి స్వరూప రాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, మంగోలు చంటి,సతీష్, తిరుపతి, అంజయ్య,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మహాసభల పోస్టర్ విడుదల

**ఫిబ్రవరి 21న హమాలీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ: టి.యు.సి.ఐ**



**సత్తుపల్లి ఫిబ్రవరి 17 :** ఈనెల 21న ఖమ్మం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని సత్తుపల్లి సివిల్ సప్లై కార్మికులతో ప్రచారం చేసి పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టి యు సి ఐ)జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 3 లక్షలకు పైగా వివిధ రంగాలలో హమాలీ అండ్ మిల్ కార్మికులు ఎగుమతి దిగుమతులు చేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుపుతున్న పాలకులు నేటికి ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించకపోవడం వల్ల పాలకుల నిర్లక్ష్యం అర్థం అవుతుందని ,కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమదోపిడికి గురవుతున్నారని, అంతేకాకుండా కార్మికుల యొక్క వేతన ఒప్పందాలు వ్యాపార వర్గాల దయాదాక్షిణ్యలపై ఆధారపడి ఉన్నాయని,పని భద్రత హక్కులు లేకపోవడం వల్ల చాలా దయనీయమైన స్థితిలో కార్మికులు జీవిస్తున్నారని అన్నారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని చట్టబద్ధహక్కులు కల్పించాలని అనేక పోరాటాలు ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చినా గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం మంత్రులకు ఎమ్మెల్యేలకు అధికారులకు దృష్టికి తెచ్చిన పట్టించుకోలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు వాగ్దానాలు ఇవ్వటం జరిగిందని అంతేకాకుండా హమాలీ అండ్ మిల్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి దాని ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కనీస వేతనాలు నేటి ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోలను సవరిస్తామని అనేక సభలలో ప్రస్తావించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం కాలం అధికారం పూర్తవుతున్నా నేటికీ హమాలీలను పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. హమాలీల హక్కుల కోసం, హమాలి అండ్ మిల్ వర్కర్స్ సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 21న ఖమ్మంలో జరుగు రాష్ట్ర మహాసభకు హమాలీ కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీలు బిచ్చాలు కృష్ణ రమేష్ వెంకటేశ్వరరావు అత్తవాలి రాజు వీరయ్య రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కెసిఆర్ కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన కుమార్ యాదవ్**



**కొండపాక మండల్ :**తెలంగాణ తొలి ముఖ్య మంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు సోమవారం కొండపాక బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దుద్దెడ శంభు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు నాటి జన్మదిన సందర్భంగా కార్యకర్తల మధ్యలో కేక్ కట్ చేయడం జరిగిందన్నారు, అనంతరం హాజరైన మాజీ ఎంపీపీ రాగుల దుర్గయ్య, బొద్దుల కనకయ్య, బైరెడ్డి రాధాకృష్ణారెడ్డి గార్లతో కలిసి కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలు లెక్కచేయకుండా ఢిల్లీతో పోట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడన్నారు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కేసీఆర్ గడిచిన 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టారని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల కు ఏదో రకంగా ప్రభుత్వ సాయం అందేలా చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలు అభిమానాన్ని గెలుపొందారు అన్నారు, తెలంగాణ రాష్ట్రం మొత్తం మరోసారి కెసిఆర్ పాలన కోసం ఎదురు చూస్తుందని, రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారం చేపబడుతుందని ఆశ భవాని వ్యక్తం చేశారు. బుద్ధుడా శంభో దేవుని ఆశీస్సులతో కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారో గ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు జరగడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద శ్రీనివాసరెడ్డి, చిలుముల రామ్మోహన్, పెద్ద అంకుల్ శ్రీనివాస్, దోమల ఎల్లం, కోడెల యాదగిరి,గోన శ్రీనివాస్,గురజాడ బాలాజీ,రాజు రెడ్డి, కనకయ్య, ఐలయ్య, వెంకటేశం, సురేందర్ రెడ్డి, రాజు రెడ్డి, సాయిలు, నరసింహారెడ్డి, శ్రీశైలం, యాదగిరి, భాను, మజారుద్దీన్, ప్రభాకర్, బాబు, సుధాకర్, రమేష్, నరసింహారెడ్డి, మైపాల్ రెడ్డి, అంబటి బాలు, రవీందర్, భాస్కర్, లడే ముత్యం, తిరుపతి, ఆంజనేయులు, స్వామి, కనకయ్య, భాస్కర్, వంశీ, సీత రాజ్, కుమార్, చిక్కుడు భాను, పల్లె బాబు, రాకేష్ గౌడ్, శివ, అఖిల్, జైపాల్, ప్రసాద్, మైసయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.





న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సత్వర న్యాయం కోసం గ్రీవెన్స్ డే కార్యక్రమం

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**



**రాజన్నసిరిసిల్ల తేదీ, 17 ,ఫిబ్రవరి:**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్య క్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచు కుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 17 :**మెదక్ మండల చేగుంట పట్టణ కేంద్రం లోని గాంధీ చౌరస్తా లో టిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు పలుగ్రామాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేశారు. అనంతరం చౌరస్తా లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయంలో తెలంగాణ సస్యశ్యామలంగా ఉండేదని, అభివృద్ధితో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి అందరి మన్ననలను పొందారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్ లా ఫోరమ్ అధ్యక్షు లు మంచి కట్ల శ్రీనివాస్, అన్నం రవి, లక్ష్మణ్ బక్క దశరథం , కౌడి స్వామి,డాక్టర్ రమేష్,వడ్డేపల్లి నర్సింలు,మీరు గయాసుద్దీన్, అలీ, యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మల్లన్న స్వామి దీవెనలు ప్రజలందరికీ లభించాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మల్లన్న స్వామి దర్శించుకున్న తాడేపు వెంగల్ రావు**



**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 17 :**మెదక్ జిల్లా చేగుంట మండలం కాసానపల్లి గ్రామం లో మల్లన్న గుట్ట పై వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి వందల సంవత్సరాల నుండి ప్రజలు పూజలు నిర్వహిస్తూ కోరిన వారికి కొంగు బంగారంగా వెలిసినాడని గ్రామస్తులు తెలిపారు,స్థల పురాణం తెలుపుతున్నది,గుట్టపై వెలిసిన మల్లన్న స్వామికి ప్రతి సంవత్స రం మాగా మాసంలో జాతర ఉత్సవాలు అతి వైభవంగా కొనసా గుతాయి యాదవులు ఎనిమిది రోజులపాటు ఉపవాసాలు పరిశుభ్రంగా ఉంటూ స్వామివారికి బోనాలు, బండ్లు, అంగరంగ వైభవంగా ఈ పండుగను నిర్వహిస్తారని,ఈ సంవత్సరం మల్లన్న స్వామినీ దర్శించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, వెంగల్ రావు సోమవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి యాదవ సంఘం పెద్దమనుషులు, భక్తులు పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మల్లన్న స్వామికి పూజ నిర్వహించి మండల ప్రజలందరూ మల్లన్న స్వామి ఆశీస్సు లు అందరి పైన ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు విరిగి శాల్వతో సన్మానం చేశారు,ఈ కార్యక్రమంలో మొజామిల్,సంద్రుగు శ్రీకాంత్, సాయికుమార్ గౌడ్,పబ్బ నాగేష్ గుప్తా,బాసరాజు,మాధవ్ రెడ్డి, జగన్ గౌడ్,మాజీ సర్పంచ్ స్వామి శామాల,నర్సిమా రెడ్డి, శ్రీకాంత్ యాదవ్,దామోదర్ రెడ్డి,యాదవ్ సంఘం అధ్యక్షులు కావేటి స్వామి, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ గారి 71వ జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్యే మల్లారెడ్డి,పార్టీ అధ్యక్షులు కొండల ముదిరాజ్, మాజీ మేయర్ కావ్య, మాజీ కార్పొరేటర్లు**

**మేడ్చల్ జవహర్ నగర్:**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ తొలి ముఖ్య మంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి పుట్టిన రోజు సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కె సి ఆర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి మర్యాదపూర్వకంగా జన్మది న శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండలు ముదిరాజ్, మాజీ మేయర్ మేకల కావ్య , మాజీ కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు బిఆర్ఎస్ శ్రేణులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# విమానాశ్రయంలో ఏపీ సిఎం బాబు ఘనంగా సన్మానించిన కోలా ఆనంద్

**తిరుపతి:**చంద్రబాబునాయుడు కీ ఘన స్వాగతం పలికిన కోలా ఆనంద్ కోలా ఆనంద్ ను ఆప్యాయతగా పలకరించిన ఏపీ సీఎం చంద్రబాబునాయుడు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెక్రెటరీ, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం లో కలంకారీ పట్టు వస్త్రంతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అదే విధంగా ముఖ్యమంత్రి కోలా ఆనంద్ ను ఆప్యాయతగా పలకరించారు. అనంతరం ముఖ్యమంత్రి శ్రీకాళ హస్తీశ్వరా స్వామివారి దేవస్థాన శేషవస్త్రం కప్పి, తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. తదుపరి శ్రీకాళహస్తి నియోజకవర్గ బీజేపీ నేతలు, కార్యకర్తలు పుష్పగుచ్చాలుతో ముఖ్యమంత్రి సత్కరిం చారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు తిరుపతి నందు జరుగు అంతర్జాతీయ దేవాలయాల సదస్సు, ప్రదర్శనకు ముఖ్యాతిథిగా పాల్గొనుటలో భాగంగా ఈ రోజు సాయంత్రం 4.00 గంటలకు ప్రత్యేక విమానంలో తిరుపతి విమానాశ్ర మానికి చేరుకున్నారు. నేడు దేవాలయాల సదస్సుకు నారా చంద్రబాబు నాయుడు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ గారు, గోవా సీఎం ప్రమోద్ సావంత్ మూడు రోజుల పాటు తిరుపతి వేదికగా జరుగుతున్న అంతర్జాతీయ దేవాలయాల సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. ఈ స్వాగత కార్య క్రమంలో బీజేపీ రాష్ట్ర సెక్రటరీ, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, పట్టణ అధ్యక్షులు రాఘవనాయుడు కుప్పం హరీష్ రెడ్డి, సజ్జల హరీష్ రాయల్, గిరిధర్ సాయి, సూర బిందు కుమార్, సిద్ధూ, వెంగళత్తూరు నాని, పేట సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కి ఆత్మీయ స్వాగతం పలికిన డాలర్స్ దివాకర్ రెడ్డి



**/రేణిగుంట:** సీఎం నారా చంద్రబాబు నాయుడు తిరుపతి ఆశ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్పో తిరుపతి కార్యక్రమం ప్రారంభోత్సవానికి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న నేపథ్యంలో తెదేపా రాష్ట్ర కార్యని ర్వహక కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. డాలర్స్ దివాకర్ రెడ్డి తో పాటు స్థానిక నేతలు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, జిల్లా అధికారులు, సీఎం చంద్రబాబు కలిసిన వారిలో ఉన్నారు.

# గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ





**కొమురవెల్లి:** నార్కటిక్స్ డాగ్స్ తో కొమరవెల్లి టెంపుల్ ఆవరణలోని కిరాణా షాపులు, పాన్ షాప్స్, హోటల్స్ ఇతర అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది.యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దు కొమురవెల్లి ఎస్సై రాజు, ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోవు మహాశివరాత్రి పర్వదిన పండుగ సందర్భంగా టెంపుల్ ఆవరణ తోటబావి అగ్ని గుండాలు నిర్వహించే ప్రదేశాలలో డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు.మరియు గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా సిద్దిపేట రూరల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ దేవాలయం వార్షికోత్సవం



**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 17 :** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని హనుమాన్,భవాని రామలింగేశ్వర స్వామి 16వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజు దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం నుండి దేవాలయంలో వేద పండితులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమము, శివపార్వతుల కళ్యాణం, శావా ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదములతో పాటు అల్పాహారం అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూన రాములు, అయిత పరంజ్యోతి, రఘురాములు దివాకర్ దంపతులతో పాటు కూన సంతోష్, కూన సురేష్, కాసం శంకర్, వంజరి శ్రీనివాస్, గోలి మహేష్, చేతన్, సుధాకర్, మాజీ ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు.



**మేడ్చల్ జవహర్ నగర్ :**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71 జన్మదిన వేడుకలు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐదవ డివిజన్ నోబెల్ స్కూల్ వద్ద సోమవారం జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఫేస్ టు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జక్కుల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదిన వేడుకలు కార్పొరేషన్ పరిధిలో నిర్వహించడం ఆనందంగా ఉందని, ఆ మహానుభావుని పుట్టినరోజులు వేడుకలు తెలంగాణ అంతట ఎంతో ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. అభివృద్ధి ప్రదాత తెలంగాణ ప్రపంచ పటంలో నిలబెట్టిన స్ఫూర్తి ప్రదాత మన కేసీఆర్ అని కేసిఆర్ హయాంలోని తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రోడ్డు డ్రైనేజీ నీటి సౌకర్యాల పథకాలతో జవహర్ నగర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంతో అభివృద్ధి చెందిందని, బి ఆర్ఎస్ ప్రభుత్వంలో జవహర్ నగర్ సర్వతో ముఖాభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ శ్రేణులు, బీసీ సెల్ అధ్యక్షుడు మూల సోమయ్య గౌడ్, సింగన్న బాలరాజు పటేల్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ వెంకట నరసయ్య, విక్రం,దిలీప్, సతీష్,చందు, సాయి, సిద్దులు యాదవ్, రమేష్,మురళి,అజీమ్,రాజు, అశోక్,జనలక్ష్మి ,యాదలక్ష్మి విమల,యాకమ్మ,కావ్య, బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు అమనగల్లులో కేటీఆర్ రైతు నిరసన దీక్ష

**ఏర్పాట్లు చేసిన బిఆర్ ఎస్ శ్రేణులు**
**గులాబీమయమైన ఆమనగల్లు**





**కడ్తాల్, ఫిబ్రవరి 17 :** రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడం నిరసిస్తూ కల్వకుర్తి నియోజకవర్గం బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీలో మంగళవారం రైతు నిరసన దీక్ష చేపట్టనున్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నారు. ఈ మేరకు సభ ఏర్పాట్లను పార్టీ నాయకులు పూర్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, నాయకులు సభ స్థలిని పరిశీలించారు.కేటీఆర్ సభ విజయవంతం చేసేందుకు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో రైతులను తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు.కేటీఆర్ సభ నేపథ్యంలో ఇప్పటికే ఆమనగల్లు పట్టణం గులాబీమయమైంది.


## విద్యార్థులు చదువుల్లో రాణించాలి

**జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి**



**కడ్తాల్, ఫిబ్రవరి 17 :** విద్యార్థులు చదువుల్లో రాణించాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు జంగం వెంకటేష్ గౌడ్ కుమారుడు భార్గవ్ రాజు గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గ్రామంలో జిల్లా పరిషత్, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు విద్య సామాగ్రితో పాటు టిఫిన్ బాక్స్ లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఆచారి హాజరై విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరయ్య, మాలే శ్రీశైలం గౌడ్, భగీరథ్, మహేష్ మాన్య నాయక్, రెడ్యా నాయక్, యాదయ్య, పాండు, నారాయణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా అప్పన్న స్వామి వారి నిత్య కల్యాణం





**విశాఖపట్నం,సింహాచలం ఫిబ్రవరి 17 పతినిధి :**ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్య క్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యం త వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింప జేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రా గమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు ,శేషవస్త్రాలు , స్వామివారిప్రసాదాలను అందజేశారు. అనంతరము స్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, గువ్వల బాల్ రాజ్**

**కడ్తాల్, ఫిబ్రవరి 17 :** బిఆర్ ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన వేదికపై కేకు కట్ చేశారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, గువ్వల బాల్ రాజ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పాల్గొన్నారు. రహదారిపై టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా రాష్ట్ర సర్పంచుల సంఘము అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్, మాజీ ఎంపీపీ నిర్మల, సింగల్ విండో చైర్మన్ వెంకటేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు సులోచన సాయిలు, గోపాల్ నాయక్, తులసీరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.









# సింగరేణి సుస్థిర భవిష్యత్తే ప్రతి ఒక్కరి ప్రథమ కర్తవ్యం

**సింగరేణి ఉన్నతికి అహర్నిశలు కృషి చేసే వారికే కంపెనీలో చోటు**
**రానున్న పదేళ్ల కోసం భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలి**
**లక్ష్యాల సాధనలో ఉద్యోగులను భాగస్వాములను చేయాలి**
**సింగరేణి సిఎండి ఎన్ బలరామ్**







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 :-**సింగరేణి సుస్థిర భవిష్యత్తే ప్రతీ ఒక్క అధికారి, ఉద్యోగికి ప్రథమ కర్తవ్యం కావాలని, ఇందుకోసం అందరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిందేనని, అలసత్వం ప్రదర్శించే వారికి కంపెనీలో స్థానం ఉండదని సిఎండి ఎన్ బలరామ్ స్పష్టం చేశారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల జిఎం లు, 39 గనులకు సంబంధించిన ప్రాజెక్టు అధి కారులు, ఏజెంట్లతో తొలిసారిగా సింగరేణి భవన్ లో సోమ వారం ఒక్కొక్క ఏరియా జిఎం తో ముఖాముఖి సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఇందులో ఆయా ఏరియాలకు సంబంధిం చి నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటి వరకు సాధించిన పురోగతిని తెలుసుకొని, రానున్న 43 రోజుల్లో మిగిలిన లక్ష్యాలను ప్రణాళికా బద్ధంగా సాధించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి వీలుగా సంస్థ భవిష్యత్ కోసం వచ్చే పదేళ్లకు అవసరమైన ప్రణాళికలను ప్రతీ విభాగం అధిపతులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణిలో పని చేస్తున్న అందరికీ కంపెనీ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పునరుద్ఘాటించారు. రోజుకు 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలన్నారు. అదేవిధంగా 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తిలో రక్షణ, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అదే సమయంలో రవాణా విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బొగ్గు రవాణా సాఫీగా జరిగేలా రైల్వే, వినియోగదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉండాలని సూచించారు. నూతన గనుల విషయంలో అపరిష్కృతంగా ఉన్న భూ సేకరణ, పర్యావరణ అనుమతులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్పోరేట్ జిఎం లకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల బెల్లంపల్లి, రామగుండం రీజియన్లలోని 20 గనుల్లో చేపట్టిన పర్యటనలో కార్మికుల నుంచి తెలుసుకున్న సమస్యలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. కార్మికుల సమస్యలు క్షేత్ర స్థాయిలో పరిష్కారం చేయకపోవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల్లో నైపుణ్యాల పెంపుదల, గనుల్లో మ్యాన్ రైడింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావడం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అన్ని అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. సంస్థ నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్పోరేట్ జిఎం లు తోడ్పాటు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, నాణ్యత పెంపుదలతోపాటు, భూ గర్భ గనులకు సంబంధించి టబ్బులను అందుబాటులో ఉంచేలా చూడటం, ప్రాసెస్డ్ ఓవర్ బర్డెన్ నిల్వలను ఉంచుకోవడం, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, గైర్హాజరీలను నివారించేలా కౌన్సిలింగ్ నిర్వహించడం తదితర అన్ని చర్యలను చేపట్టడంతో ఉత్పత్తికి దోహదపడవచ్చునని తెలిపారు.ప్రతీ ఉద్యోగి, అధికారి ఒక జట్టుగా పనిచేస్తూ, సంస్థను అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. ఉద్యోగులు, అధికారులు ప్రతీ ఒక్కరూ రోజుకు 8 గంటల పాటు ఖచ్చితంగా పని చేస్తూ, బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని స్పష్టం చేశారు. మస్టర్ పడి బయటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతీ ఉద్యోగి విధులకు సకాలం లో వచ్చేలా చూడాలని, గ్రేస్ టైమ్ వరకు మస్టర్ నమోదుకు అనుమతించొద్దన్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పనిచేస్తున్నామా, లేదా అన్నది ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఈ అండ్ ఎం డైరెక్టర్ డి సత్యనారాయణ, ఆపరేషన్స్ డైరెక్టర్ ఎల్వీ సూర్యనారాయణ, పి అండ్ పి డైరెక్టర్ కె వేంకటేశ్వర్లు, ఫారెస్ట్రీ అడ్వైజర్ మోహన్ పర్గేన్, కో ఆర్డినేషన్ జిఎం ఎస్డీఎం సుభానీ, సిపిపి జిఎం మనోహర్, మార్కెటింగ్ జిఎం డి రవి ప్రసాద్, అన్ని ఏరియాల జిఎం లు, ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# కెమెరామేన్ తండ్రి అంత్యక్రియలకు ఏపీజేయూ గౌరవాధ్యక్షులు డా.కంచర్ల చేయూత

**అంత్యక్రియలకు రూ.20వేలు ఆర్థిక సహాయం.**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 17:** విశాఖలో వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్(ఏపీజేయూ) రాష్ట్ర గౌరవాధ్యక్షు లు, ఉపకార్ ట్రస్టు చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు జర్న లిస్టుల కుటుంబాల కష్టాల్లోనూ ఇతోదికంగా పాలు పంచుకుంటున్నారు. విశాఖలో ఒక న్యూస్ ఛానల్ లో కెమెరామాన్ గా పనిచేస్తున్న చుక్కల విజయ్ కుమార్ తండ్రి, చుక్కల ఆంతోని మృతిచెందడంతో ఆ కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం రూ.20వేలు ఆర్థిక సహాయం చేశారు.అనునిత్యం సేవా కార్య క్రమాల్లో ముందుంటే డా.కంచర్ల అచ్యుతరావు జర్నలిస్టులు, కళాకారులు, సినిమా వర్గాలకు చెందిన వారి కుటుంబాల్లో ఎవరు కాలం చేసినా మట్టి ఖర్చుల క్రింద రూ.10వేలు ఆర్థిక సహాయం చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే జర్నలిస్టు తండ్రి పరమపదించడంతో తనవంతు సహాయంగా ఈ మొత్తాన్ని అందించి ఆర్థిక చేయూతనందించారు. దీనితో జర్నలిస్టుల కుటుంబాలకు పెద్దదిక్కుగా ఉంటూ తమ వెన్నుదన్నుగా నిలబడుతున్నారని కెమెరామేన్ విజయ్ కుమార్ ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీజేయూ గౌరవాధ్యక్షులు డా. కంచర్ల అచ్యుత రావు మాట్లాడుతూ, తనకు మీడియా అంటే ఆరోప్రాణమని తన పెద్ద కుటుంబమని అలాంటి కుటుంబంలో ఏ ఒక్కరికి ఆపదన్నా ఆదుకోవడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు.ఏ ఒక్క జర్నలిస్టుకి కష్టం వచ్చినా సదరు కుటుంబా ల్లోని వారు కాలం చేసిన సమయంలో ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. తాను ఇచ్చిన మాట మేరకు జర్నలిస్టు లకు అన్ని రకాలుగా సహాయం అందించేందుకు సిద్దంగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆది నుంచి జర్నలిస్టుల పక్షపాతిగా నిలుస్తూ రాష్ట్రంలో నే అత్యధిక మొత్తం లో వర్కింగ్ జర్నలిస్టులు, మీడియా లో ప ని చే సే జర్నలిస్టు ల కు ఆర్థిక సహాయం చేస్తున్న డా.కంచర్లపై మీడియా, కళాకారుల నుంచి పెద్ద మొత్తంలో ప్రశంసలజల్లు కురిపిస్తున్నారు

# వైజాగ్‌లో కలకలం.. వీధి రౌడీల్లా కొట్టుకున్న విజ్ఞాన్ కాలేజ్ స్టూడెంట్స్!!



**విశాఖపట్నం : ) :**ఏపీలో మరో ర్యాగింగ్ ఘటన కలకలం రేపుతోంది. దువ్వాడలో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీలో సీనియర్లు జూనియర్ విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..విశాఖలోని దువ్వాడ విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థు మధ్య గొడవ చోటు చేసుకుంది. కాలేజీలో ఏటా జరిగే యువతరంగ్ పోస్టర్ ఆవిష్కరణ సమయంలో విద్యార్థులందరు కలిపి డ్యాన్సులు చేశారు.రౌడీలా కొట్టుకున్న సీనియర్స్, జూనియర్స్:అయితే.. ఇంజనీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతున్న ఓ విద్యార్థి కాలు.. ఈ.ఈ.ఈ థర్డ్ ఇయర్ చదువుతున్న సూర్య అనే విద్యార్థికి తగిలింది. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణకు దారి తీసింది. కాలు తగిలించిన విద్యార్థి క్షమాపణలు చెప్పిన సీనియర్ విద్యార్థి వినలేదు. అతనిపై కోపం పెంచుకుని మరి తన స్నేహితులతో కలిసి ఆ విద్యార్థిని సీనియర్లు కలిసి కొట్టారు. దీంతో బాధిత విద్యార్థి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. స్నేహితులతో కలిసి దారుణంగా కొట్టినందరుకు బాధితుడు ఫిర్యాదుతో పేర్కొన్నారు.విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయని పోలీసులు తెలిపారు. ఎన్నిసార్లు జరిగిన విజ్ఞాన్ యాజమాన్యం మాత్రం విద్యార్థుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విజ్ఞాన కళాశాలలో విద్యార్థులపై పర్యవేక్షణ లేకపోవడం వలన తరుచు ఇలాంటి ఘర్షణలు జరుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఘర్షణపై దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేశారు. పలువురు విద్యార్థులపై బీఎన్ ఎస్ 324 సెక్షన్ క్రింద కేసు నమోదు చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆదాయపు పన్ను చెల్లింపు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 :-** జిల్లాలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్, మార్పుల ప్రక్రియలలో భాగంగా సబ్ రిజిస్ట్రార్ తో పాటు మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగే లావాదేవీలకు సంబంధించి వచ్చే ఆదాయానికి పన్ను చెల్లింపు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమ వారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, ఐటి అధికారి సూర్యభగవాన్ లతో కలిసి సబ్ రిజిస్ట్రార్, మండలాల తహశీల్దార్లతో ఆదాయపు పన్ను చెల్లింపు, రికార్డుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్, మార్పుల ప్రక్రియలలో భాగంగా సబ్ రిజిస్ట్రార్ తో పాటు మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగే లావాదేవీలకు సంబంధించి వచ్చే ఆదాయానికి పన్ను చెల్లింపు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో 10 లక్షల రూపాయల కంటే ఎక్కువ మొత్తంలో లావాదేవీ జరిగే సమయంలో పాన్ కార్డు సమర్పించని వారు ఫారం-60 జత చేయాలని, సంబంధిత రిజిస్ట్రార్, తహశీల్దార్ ఫారం-61 ద్వారా వివరాలు నమోదు చేయాలని, పాన్ కార్డ్ కలిగి ఉండి 30 లక్షల రూపాయల కంటే ఎక్కువ మొత్తంలో లావాదేవీ జరిగిప్పుడు సంబంధిత రిజిస్ట్రార్, తహశీల్దార్ ఫారం-61 (ఏ) ద్వారా వివరాలు నమోదు చేయాలని వివరించారు. కార్యాలయాలకు సంబంధించి ఐటి ఖాతా తెరిచేందుకు సంబంధిత కార్యాలయం టాన్ నంబర్, చిరునామా, ఈ-మెయిల్, కార్యాలయం తరుపున అధికారిక వ్యక్తుల పాన్ కార్డు నకలు ప్రతి జతపరచవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ ప్రియాంక, వివిధ మండలాల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

### బిఆర్ఎస్ నాయకుడు డాక్టర్ రాజా రమేష్
### ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు
### 71 కిలోల కేక్ కటింగ్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17:-**తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే, ప్రజలు సంతోషంగా ఉండా లంటే రాష్ట్రంలో మరల కేసీఆర్ పరిపాలన రావాలని సంవత్సం మున్నర కాంగ్రెస్ పరిపాలనలో విసిగిపోయిన ప్రజలకు అర్ధం అయిందని బిఆర్ఎస్ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ తెలిపారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ జన్మదిన వేడుకలను జిల్లాలోని చెన్నూరు పట్టణంలో డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చెన్నూరు పట్టణంలోని శివాలయంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్నూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం రక్తదానం శిబిరం నిర్వహించి, స్వయంగా రాజా రమేష్ రక్త దానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో డాక్టర్ రాజా రమేష్ తో పాటు సుమారు 30 మంది పార్టీ శ్రేణులు రక్తదానం చేశారు. అనంతరం ఐబి చౌరస్తాలోని దర్గాలో మైనార్టీ లతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూరు పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద 71 కిల్లోల కేక్ కట్ చేసి, తమ అభిమాని చాటి, అనంతరం కొత్త బస్టాండ్ సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, కేసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. బిఆర్ఎస్ అగ్ర నేత కేటిఆర్ పిలుపుమేరకు బాల్క సుమన్ ఆదేశానుసారం కెసిఆర్ జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. చెన్నూరు నియోజకవర్గంలోని నాయకులు, ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు కేసీఆర్ వెన్నంటే ఉండి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు పార్టీ ఆదేశాల మేరకు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని





ముందుండి నిర్వహిస్తూ, విజయవంతం చేస్తామని తెలిపారు. కేసీఆర్ ను మరల ముఖ్యమంత్రి చేసి, బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చేంత వరకు బిఆర్ఎస్ ప్రతి కార్యకర్త సైనికుడ ిగా అలసిపోకుండా, కష్టపడతామన్నారు. ఆరు దశాబ్దాలు సాధ్యం కానటువంటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ నాయకత్వంలో సాధించుకున్నామని కేసీఆర్ గొప్పతనాన్ని కొని యాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ నాయకులు నవాజోద్దీన్, మంత్రి బాపు, సాధబోయి న కృష్ణ, దామోదర్ రెడ్డి, సమ్మిరెడ్డి, నాయిని సతీష్, సాంబ గౌడ్, రివెల్లి మహేష్, సురేష్ రెడ్డి, మోతే తిరుపతి, మేడి తిరుపతి, విద్యాసాగర్, తుమ్మ రమేష్, అయోగ్, ఆరిఫ్, వేముల మహేందర్, వెంకట్ రాజం, నిమ్మల సంతోష్, సుధాకర్, భారతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ, యువజన, మైనార్టీ, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సహాయకంగా ఉపకరణాల పంపిణీకి చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 :-** జిల్లాలోని దివ్యాంగులకు ఉపయోగపడే విధంగా జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ, అలింకో సంస్థ సం యుక్త ఆధ్వర్యంలో సహాయ ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేసేందుకు అర్హులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, అలింకో సంస్థ ప్రస్తేటిస్ట్ ఆర్థోటిస్ట్ వైద్యులు డా, సునీత సుభాదర్శిని దాస్ లతో కలిసి 4 రకాల వైకల్యాలు కలిగిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేసేందుకు అర్హుల ఎంపిక కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగత్వ శాతం, అర్హతను బట్టి దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు ఈ కార్యక్రమానికి హాజరై వారి వివరాలు నమోదు చేసుకున్నారని, ఎంపిక ప్రక్రియ పూర్తి అయిన తరువాత అలింకో సంస్థ ద్వారా వారికి కావలసిన ఉపకరణములు త్వరలోనే అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ శిబిరంలో దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజనం, మజ్జిగతో పాటు త్రాగునీరు, హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 18వ తేదీన చెన్నూరు పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, నెన్నెల, భీమిని, కన్నెపల్లి, మందమర్రి రూరల్, అర్బన్ ప్రాంతాల వారికి ఫిబ్రవరి 19వ తేదీన బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ సమీపంలో గల సింగరేణి కళావేదిక, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల





వారికి ఫిబ్రవరి 20వ తేదీన లక్షెట్టిపేట మండల కేంద్రంలోని రైతు వేదిక (వ్యవసాయ మార్కెట్ యార్డు)లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్ చైర్, చంక కర్రలు, చేతి కర్రలు, బదిరులకు (మూగ, చెవిటి) శ్రవణ యంత్రాలు, అంధులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు, చేతి కర్రలు, మానసిక దివ్యాంగులకు ప్రత్యేక కిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మంచిర్యాల ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి, సూపర్వైజర్స్, అలింకో సంస్థ ప్రతినిధులు, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి ఎండి. ఫర్జానా బేగం, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్, సఖి సిబ్బంది, డి. హెచ్ఈడబ్ల్యు, చైల్డ్ లైన్ సిబ్బంది, సంబంధిత అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించాలి

**మందమర్రి, ఫిబ్రవరి 17 :-** పిల్లల్లో చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించేలా చూడాలని పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ తెలిపారు. సోమవారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ కార్య క్రమంలో భాగంగా ఫ్యామిలీ బ్లూమ్ నిర్వహించారు. ఈ సందర్భ ంగా ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలతో పిల్లల్లో విద్యను పెంపొందించడంతో పాటు వారిలో నైతిక విలువలు పెంపొందించేలా ఉపయోగపడుతు న్నాయని తెలిపారు శ్రీ చైతన్య యాజమాన్యం కేవలం విద్యనే కాకుండా పిల్లల్లో నైతిక విలువలను సైతం పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలు వారి తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించి, అనంతరం తల్లిదండ్రులపై వారి కున్న ప్రేమను చాటారు.



అదేవిధంగా ఇటీవల నిర్వహించిన క్యాట్ పరీక్షలో నగరు బహుమతి సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అంద జేశారు. అదే విధంగా సిఓఐపిఎల్ లో ఇద్దరు విద్యార్థులు, ఐపీఎల్ లో 8 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహించిన పాఠశాల యాజమా న్యాన్ని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజిఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి, సీ బ్యాచ్ ఇంచార్జ్ సంపత్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ లు నూకల సునీత, తిరుమల, కార్యక్రమ ఇంచార్జ్ మమత, శ్యామల, అదితి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లి దండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కేటాయించిన గది తెరుచుకునేది ఎప్పుడు

### సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 -** జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిలో ఆశా వర్కర్లు కేటాయించిన గది ఎప్పుడు తెరుచుకుం టుందని సంబంధిత అధికారులను సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి సోమవారం ప్రకటన లో ప్రశ్నించారు. ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుంచి డెలివరీ కేసులు తీసుకొని వచ్చే ఆశా వర్కర్లకు కనీసం కూర్చునేందుకు, రెస్ట్ తీసుకునేందుకు, భోజనం చేసేందుకు గది తో పాటు మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవ డం శోచనీయమన్నారు. ఎంతో శ్రమకోర్చి పని చేస్తున్న ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం, అది ్కారులు ఈ విధంగా వ్యవహరించడం సరి కాదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని, ఆశా వర్కర్లకు అన్ని వసతులతో కూడిన గదిని కేటాయించి, ఆశా వర్కర్లకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# ఆటోను అపహరించిన వ్యక్తి ఆరెస్ట్ -రిమాండ్ కు తరలింపు



**కడ్తాల్, ఫిబ్రవరి 17 :** ఆసుపత్రి ఎదుట పార్కింగ్ చేసిన ఆటోను అపహరించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని, రిమాండ్ కు తరలించినట్లు సీఐ శివ ప్రసాద్ తెలిపారు. సంఘటనకు సంబందించి సోమవారం సీఐ శివ ప్రసాద్ వెల్లడించిన వివరాలు.. రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం నేదునూర్ గ్రామానికి చెందిన సదానందంగౌడ్, రామచంద్రయ్య ఇరువురు కలిసి ఆటోలో ఈనెల 3వ తేదిన, కడ్తాల్ మండల కేంద్రంలోని ఆగస్త్య ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చారు. ఆనుపత్రి ఎదుట ఆటోను పార్కింగ్ చేసి, వైద్యుడిని కలసి వైద్యం చేయించుకుని, తిరిగి బయటకి వచ్చి చూసే నరికి పార్కింగ్ చేసిన ఆటోను గుర్తు తెలియని వ్యక్తులు ఆపహరించుకు పోయారు. దీంతో ఆందోళన చెందిన ఆటో డ్రైవర్ సదానందంగౌడ్,ఆటో అవహరణకు గురైందని కడ్తాల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాధు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని సీఐ శివప్రసాద్ ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేసి, నిందితున్ని పట్టుకునే ప్రయత్నం చేశారు. ఇది లా ఉండగా క్రైమ్ టీం కు చెందిన పోలీస్ సిబ్బంది రాజశేఖర్, రాంకోటీలు సాంకేతిక ఆధారాలతో, సోమవారం మండల కేంద్రంలోని తలకొండపల్లి క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ చేపట్టగా, నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం కోమటికుంటకు చెందిన నాగశేషు అనుమానస్పదంగా వ్యవహరించడంతో, అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా, ఆటో చోరీకి పాల్పడిన విషయాన్ని వెల్లడించాడని తెలిపారు. అనంతరం నిందితుడు నాగశేషును అదుపులోకి తీసుకుని, ఆటోను స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్ కు తరలించారు. ఆనంతరం నిందితుడు నాగశేషును రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించారు. ఈకేసులో నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన క్రైమ్ టీం కు చెందిన పోలీస్ సిబ్బంది రాజశేఖర్, రాంకోటీలను పోలీసు ఉన్నతాధికారులు అభినందించి నట్లు సీఐ శివప్రసాద్ పేర్కొన్నారు.

# చెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయండి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 :-** జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ కిడ్జి ఎలిమెంటరీ పాఠశాలలో ఫిబ్రవరి 22న చెస్ అసోసి యేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుందని చదరంగం అసోసియేషన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ఎండి సిరాజ్ ఉర్ రెహమాన్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య లు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర నూతన ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఆర్ జనార్ధన్ రావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మార్చి 1 నుండి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని చదరంగం క్రీడాకారులకు నూతనంగా ఏర్పాటు చేయబోయే కిడ్జి చెస్ అకాడమీ ద్వారా అండర్ - 7 నుండి అండర్ - 15 వరకు ఓపెనింగ్ లతో కూడిన చెస్ కోచింగ్ ఇవ్వడం గురించి చర్చించడం జరుగుతుందన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కడ్తాల్, ఫిబ్రవరి 17 :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కడ్తాల్ మండలం మద్దెలకుంటతండాలో 25కేవీ ట్రాన్స్ ఫారం స్థానిక రైతులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఓర్వలేని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని విఫర్శించడం మొదలు పెట్టారని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు బీమా, 24గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, విఠలయ్య గౌడ్, మహేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# రోహిత్ తిరుగులేని వ్యూహం.. పక్కా స్కెచ్‌తో విధ్వంసానికి ప్లాన్



వన్డే ఫార్మాట్‌లో రెండో అతిపెద్ద టోర్నమెంట్ అయిన చాంపియన్స్ ట్రోఫీకి అంతా రెడీ అవుతోంది. మరో రెండ్రోజుల్లో మెగా టోర్నీ మొదలవనుంది. ఫిబ్రవరి 19 నుంచి మొదలయ్యే ఈ మహా సంగ్రామంలో భారత్ గెలవాలని కోట్లాది మంది అభిమానులు కోరుకుంటున్నారు. టీ20 ప్రపంచ కప్-2024 ఫలితాన్ని రిపీట్ చేసి కప్పు సొంతం చేసుకోవాలని అంటున్నారు. అందుకు తగ్గట్లే భారత జట్టు కూడా సన్నాహకాల్లో బిజీ అయిపోయింది. టీమిండియా ఆటగాళ్లు నెట్స్‌లో తీవ్రంగా చెమటోడ్చుతున్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ అయితే ప్రాక్టీస్ చేస్తూనే వ్యూహాలకూ పదును పెడుతున్నాడు. దుబాయ్ వేదికగా భారత మ్యాచులు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో స్పిన్ వ్యూహంతో ప్రత్యర్థులను కట్టిపడేయాలని రోహిత్ స్కెచ్ వేస్తున్నాడు. అందుబాటులో ఉన్న ఐదురుగు స్పిన్నర్లు (వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్)లో నుంచి ముగ్గర్ని తప్పకుండా ఆడించాలని అనుకుంటున్నాడట. దీంతో పాటు టీమ్‌లో కనీసం 8 మంది బ్యాటింగ్ చేసేలా ప్లాన్ వేస్తున్నాడట. అందులో భాగంగానే యంగ్ పేసర్ హర్షిత్ రాణాతో హిట్టింగ్ ప్రాక్టీస్ చేయిస్తున్నాడని తెలిసింది. భారత ఆటగాళ్ల నెట్ సెషన్ వీడియో బయటకు వచ్చింది. ఇందులో ప్లేయర్లతో రోహిత్ చర్చిస్తున్న తీరు, సూచనలు ఇస్తున్న విధానం అంతా చూస్తే మెగా టోర్నీలో విధ్వంసానికి స్కెచ్ గీసే వచ్చినట్లు కనిపిస్తోందని నెటిజన్స్ అంటున్నారు. షాట్ ఆఫ్ ది డే!'అంచనా వేసి బాల్‌ను ఆడండి.. కవర్స్ ఫీల్డర్‌ను అధిగమిస్తే ఫోర్ పక్కా' అని రోహిత్ అనడం వీడియోలో చూడొచ్చు. హార్దిక్ పాండ్యా-రవీంద్ర జడేజా కూడా భారీ షాట్లు ఆడటం గురించి మాట్లాడుకుంటూ కనిపించారు. ఫీల్డింగ్ మీద కూడా ఫోకస్ పెట్టిన రోహిత్.. టెన్నిస్ బాల్‌తో క్యాచ్‌ల ప్రాక్టీస్ చేయిస్తూ దర్శనమిచ్చాడు. అటు పేస్ ఆల్‌రౌండర్ హర్షిత్ రాణా భారీ షాట్లు కొడుతూ నెట్స్‌లో హల్‌చల్ చేశాడు. అతడి షాట్ చూసిన పంత్.. 'క్యా షాట్ హై' అంటూ మెచ్చుకున్నాడు. మరోవైపు బ్యాటింగ్‌ను ఎలా ఎంజాయ్ చేయాలో గిల్‌కు సజెషన్ ఇస్తూ కనిపించాడు కోహ్లీ. మొత్తంగా ఆటగాళ్లలో దూకుడు పెంచుతూ ఒకవైపు స్పిన్ అస్త్రం, మరోవైపు హిట్టింగ్ ఆయుధాలను పదును పెడుతూ రోహిత్ విధ్వంసానికి గట్టిగానే ప్లాన్ చేస్తున్నట్లు సంకేతాలు ఇచ్చాడు. దుబాయ్.. ఊపిరి పీల్చుకో ఊచకోతకు సిద్ధమంటూ ఇన్‌డైరెక్ట్‌గా వార్నింగ్స్ ఇస్తూ దర్శనమిచ్చాడు.

# టార్గెట్ రోహిత్-కోహ్లీ.. కావాలనే ఇరికిస్తున్నారా..



అజింక్యా రహానె.. ఒకప్పుడు భారత జట్టులో స్టార్‌గా చలామణి అయిన ప్లేయర్. ముఖ్యంగా టెస్టుల్లో ఏళ్ల పాటు బ్యాటింగ్‌కు పెద్ద దిక్కుగా ఉంటూ వచ్చాడు. ఛతేశ్వర్ పుజారాతో కలసి ఎన్నో క్లిష్టమైన మ్యాచుల్లో టీమిండియాను ఒడ్డున పడేశాడు. అయితే గత రెండేళ్లుగా అతడు జట్టుకు దూరమయ్యాడు. యువ రక్తం రాక కోసం పాతవారిని సాగనంపింది బోర్డు. దీంతో దేశవాళీల్లో, ఐపీఎల్‌లో ఆడుతూ మళ్లీ సెలెక్టర్ల నుంచి పిలుపు కోసం ఎదురు చూస్తున్నాడు రహానె. అలాంటోడు రోహిత్ శర్మ-విరాట్ కోహ్లీని ఇరుకున పెట్టే వ్యాఖ్యలు చేశాడు. ఇంతకీ రహానె ఏం అన్నాడంటే..ఒక్క మాట కూడా చెప్పలేదు!వార్తల్లో నిలవాలని తనను కొందరు సూచించారని.. కానీ తాను అది పట్టించుకోలేదన్నాడు రహానె. తనకు పీఆర్ టీమ్ లేదన్నాడు. ఇన్నాళ్లూ క్రికెట్ మాత్రమే తన పీఆర్ అన్నాడు. కానీ ఇప్పుడు తన ఆలోచనా దృక్పథం మారుతోందని.. న్యూస్‌లో తరచూ కనిపించడం చాలా ముఖ్యమని గ్రహించానన్నాడు. ఒకవేళ మన ఫేస్ కనిపించకపోతే పనైపోయిందని భావించే ప్రమాదం ఉందన్నాడు రహానె. డబ్ల్యూటీసీ ఫైనల్-2023 తర్వాత తనను టీమ్‌లో నుంచి తీసేసిన విధానం మీదా అతడు సీరియస్ అయ్యాడు. కనీసం ఒక్క మాట కూడా చెప్పకుండా అలా చేయడం తట్టుకోలేకపోయానని తెలిపాడు. పరుగులు చేసినా డ్రాప్ చేయడం బాధేసిందన్నాడు.కొట్లాడినా దండగే!టీమ్‌లో నుంచి ఎందుకు తొలగించారని అడిగే మనస్తత్వం తనది కాదన్నాడు రహానె. అయినా అవతలి వాళ్లు వినడానికి సిద్ధంగా లేనప్పుడు వాళ్లతో ఎలా ఫైట్ చేయగలనని వాపోయాడు. ఈ వ్యాఖ్యలు విన్న నెటిజన్స్.. రోహిత్-కోహ్లీని టార్గెట్ చేస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ ఇద్దరు స్టార్ల పీఆర్ టీమ్స్ హల్‌చల్ చేయడం హాట్ టాపిక్‌గా మారడం తెలిసిందే. ఈ ఇద్దరితో పాటు ఇతర యంగ్ క్రికెటర్లకు కూడా పీఆర్ టీమ్స్ ఉన్నాయి. ఈ తరుణంలో రహానె వీళ్లను లక్ష్యంగా చేసుకొనే పీఆర్ టీమ్స్ కంటే క్రికెటే ముఖ్యమనేలా కామెంట్స్ చేశాడని నెటిజన్స్ అంటున్నారు. తనను టీమ్‌లో నుంచి తీసేయడం, సపోర్ట్‌గా నిలవకపోవడం విషయంలోనూ రోహిత్‌ను టార్గెట్ చేసే తాజా ఇంటర్వ్యూలో చేశాడని చెబుతున్నారు.

# 22 గజాల పిచ్‌పై రోహిత్ చదరంగం.. ఎత్తులు పారితే కప్పు ఖాయం



13 ఏళ్లుగా అందని ద్రాక్షగా ఉన్న ప్రపంచ కప్‌ను గతేడాది భారత్‌కు అందించాడు కెప్టెన్ రోహిత్ శర్మ. పొట్టి వరల్డ్ కప్-2024లో టీమిండియాను విజేతగా నిలిపి అందర్నీ గర్వించేలా చేశాడు. ఇప్పుడు అదే హిట్‌మ్యాన్ ముందు మరో బిగ్ చాలెంజ్ ఉంది. 12 ఏళ్లుగా ఊరిస్తున్న చాంపియన్స్ ట్రోఫీలో భారత్‌ను చాంపియన్‌గా నిలబెట్టడం. ఫిబ్రవరి 19 నుంచి మొదలయ్యే టోర్నీలో టీమిండియాను గెలిపించే బాధ్యత రోహిత్ మీద ఉంది. టీ20ల్లో అనుకున్నది సాధించాడు కాబట్టి ఇక వన్డేల్లో తన డ్రీమ్‌ను నెరవేర్చుకోవాల్సిన టైమ్ ఇది. వన్డే ప్రపంచ కప్-2023 ట్రోఫీ తృటిలో చేజారినందున చాంపియన్స్ ట్రోఫీని సొంతం చేసుకోవడం రోహిత్‌కు ఆవశ్యకంగా మారింది. అందుకే అతడు పాత ఆయుధాన్ని బయటకు తీస్తున్నాడు. రికార్డులు ఏం చెబుతున్నాయి?చాంపియన్స్ ట్రోఫీలో ముగ్గురు స్పిన్నర్ల ఫార్ములాను భారత్ ప్రయోగించనున్నట్లు తెలుస్తోంది. ముగ్గురు స్పిన్నర్లకు తోడుగా వెటరన్ పేసర్ మహ్మద్ షమి, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాతో కలిపి ఐదుగురు నిఖార్సయిన బౌలింగ్ యూనిట్‌తో బరిలోకి దిగాలని రోహిత్-కోచ్ గంభీర్ భావిస్తున్నారట. ఈ టోర్నీలో భారత మ్యాచులకు దుబాయ్ ఆతిథ్యం ఇస్తోంది. అక్కడి పిచ్‌లు స్పిన్ కంటే పేస్‌కు ఎక్కువగా అనుకూలిస్తాయి. ఇటీవల కాలంలో అక్కడ జరిగిన మ్యాచుల్లోనూ పేసర్లే ఎక్కువ ప్రభావం చూపారు. పైగా దుబాయ్ కండీషన్స్‌కు బంతి టర్న్ అయ్యే అవకాశాలూ తక్కువే. అయినా 22 గజాల పిచ్‌పై రోహిత్ మాత్రం స్పిన్ ఎత్తుతో ప్రత్యర్థులకు చెక్ పెట్టాలని భావిస్తున్నాడట.జైస్వాల్‌ను కాదని వరుణ్‌కు చాన్స్!చాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్‌లో తొలుత అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్‌ను తీసుకున్నారు సెలెక్టర్లు. అయితే అనూహ్యంగా జస్‌ప్రీత్ బుమ్రా గాయంతో దూరమవడం, ఇంగ్లండ్‌తో సిరీస్‌లో వరుణ్ చక్రవర్తి అదరగొట్టడంతో ఆ ప్లేస్‌లో అతడ్ని భర్తీ చేశారు. అప్పటికే స్క్వాడ్‌లో ఉన్న యశస్వి జైస్వాల్‌ను నాన్ ట్రావెలింగ్ రిజర్వ్‌కు షిఫ్ట్ చేసి మరీ వరుణ్‌ను జట్టులోకి తీసుకున్నారు. అతడి స్థానంలో మహ్మద్ సిరాజ్ లాంటి పేసర్‌ను తీసుకునే చాన్స్ ఉన్నా రోహిత్-గంభీర్ స్పిన్నర్ కావాలనే పట్టుబట్టారట. దుబాయ్ పిచ్‌లు ఇన్నింగ్స్ మధ్యలో నెమ్మదించడం, మ్యాచ్ విన్నర్ లాంటి స్పిన్నర్లు జట్టులో ఉండటం, బుమ్రా జట్టులో లేకపోవడంతో స్పిన్ ఫోకస్డ్‌గా వెళ్లాలని నిర్ణయించుకున్నాడట రోహిత్. ఒకవేళ అతడి ఎత్తులు గానీ పారితే భారత్ ఒడిలో మరో కప్పు వాలిపోవడం ఖాయం. మరి.. ఏం జరుగుతుందో ఇంకొన్ని వారాల్లో తేలిపోనుంది.

# ప్రాక్టీస్ మొదలుపెట్టిన క్రికెట్ గాడ్.. ఫ్యాన్స్‌కు పండగే



క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ మళ్లీ మొదలుపెట్టేశాడు. చాన్నాళ్లుగా బ్యాట్ పట్టని మాస్టర్ బ్లాస్టర్.. ఈసారి తలకు హెల్మెట్ పెట్టుకొని, కాళ్లకు ప్యాడ్స్ కట్టుకొని, చేతిలో బ్యాట్ పట్టుకొని రంగంలోకి దిగాడు. ప్రాక్టీస్ అని కూడా మర్చిపోయి బౌలర్లను ఉతికి ఆరేశాడు. రిటైర్మెంట్ ప్రకటించి దశాబ్దానికి పైనే అవుతున్నా అతడిలో అదే పస, కసి కనిపించాయి. బంతి మీద ఫోకస్ ఏమాత్రం తగ్గలేదు. పరుగు చేయాలనే దాహం కూడా అలాగే ఉన్నట్లు కనిపించింది. ఈ వయసులో అతడు ఏ సిరీస్ కోసం ఇలా ప్రిపేర్ అవుతున్నాడో ఇప్పుడు చూద్దాం..ఆ టోర్నీ కోసమే..!ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ 2025 కోసం సన్నద్ధమవుతున్నాడు సచిన్. క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన మాజీ ఆటగాళ్లంతా ఈ లీగ్‌లో పాల్గొననున్నారు. ఫిబ్రవరి 22 నుంచి మార్చి 16వ తేదీ వరకు ఈ లీగ్ జరగనుంది. దీంతో టోర్నీకి వారం ముందు నుంచి సన్నాహకాలు షురూ చేశాడు సచిన్. బ్యాట్ పట్టుకొని బరిలోకి దిగి కసి తీరా బంతిని బాదుతున్నాడు. అతడి ప్రాక్టీస్ ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఒకవైపు చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా కుర్రాళ్ల జోరు, అటు మాస్టర్స్ లీగ్‌లో సచిన్ మెరుపులతో క్రికెట్ లవర్స్‌కు ఫుల్ మీల్స్ ఖాయంగా కనిపిస్తోంది. కాగా, ఈ టోర్నీలో ఇండియా మాస్టర్స్ జట్టు తరఫున సచిన్‌తో పాటు యువరాజ్ సింగ్, సురేష్ రైనా, అంబటి రాయుడు, యూసుఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్ లాంటి ఇతర స్టార్లు కూడా దుమ్మురేపేందుకు రెడీ అవుతున్నారు.

# ధోని నుంచి రోహిత్ ఎరా వరకు.. ఈ స్పెషల్ డాక్యుమెంటరీ చూశారా..




వన్డేల్లో రెండో అతిపెద్ద టోర్నమెంట్ అయిన చాంపియన్స్ ట్రోఫీకి సమయం దగ్గర పడుతోంది. ప్రతిష్టాత్మక టోర్నమెంట్ మొదలవడానికి ఇంకా కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఫిబ్రవరి 19వ తేదీ నుంచి మెగా టోర్నీ స్టార్ట్ కానుంది. ఇదే ఆఖరి చాంపియన్స్ ట్రోఫీ అనే వ్యాఖ్యలు వినిపిస్తుండటంతో ఈసారి కప్పు ఎగరేసుకుపోవాలని, చరిత్రలో నిలిచిపోవాలని అన్ని జట్లు పట్టుదలతో ఉన్నాయి. అటు అభిమానులు కూడా కొదమసింహాల మధ్య యుద్ధాన్ని చూసేందుకు సై అంటున్నారు. మునివేళ్ల మీద నిల్చోబెట్టే హైటెన్షన్ మ్యాచుల కోసం సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో టీమిండియా ఫ్యాన్స్‌కు ఓ గుడ్ న్యూస్. అదేంటో ఇప్పుడు చూద్దాం..'భారత్ కా సఫర్'!చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ప్రయాణాన్ని వివరిస్తూ ఓ స్పెషల్ డాక్యుమెంటరీ సిరీస్‌ను తయారు చేశారు. ధోని ఎరా నుంచి ప్రస్తుత రోహిత్ జమానా వరకు ఈ టోర్నమెంట్‌లో టీమిండియా ఆడిన తీరు, ఈ ఎడిషన్ కోసం జట్టు ప్రిపరేషన్, గత జ్ఞాపకాలు.. ఇలా అన్నింటి మిళితంగా దీన్ని రూపొందించారు. 'భారత్ కా సఫర్' (భారత జట్టు ప్రయాణం) అనే పేరుతో దీన్ని అందుబాటులోకి తెస్తోంది. చాంపియన్స్ ట్రోఫీ మ్యాచుల్ని టెలికాస్ట్ చేయనున్న జియోహాట్‌స్టార్‌లోనే ఈ స్పెషల్ డాక్యుమెంటరీ సిరీస్ కూడా స్ట్రీమింగ్ కానుంది. దీనికి సంబంధించిన పోస్టర్ తాజాగా బయటకొచ్చింది. ఇందులో చాంపియన్స్ ట్రోఫీ-2013 విన్నింగ్ టీమ్ సభ్యులైన ధోని, కోహ్లీ, రోహిత్, జడేజా, భువనేశ్వర్, రైనా, పాండ్యా, ఇషాంత్ శర్మ, ఉమేశ్ యాదవ్, కేదార్ జాదవ్, రవిచంద్రన్ అశ్విన్ తదితరుల్ని చూడొచ్చు. ఈ సిరీస్‌ను ఎప్పుడెప్పుడు చూద్దామా అని అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు.

# ఎల్లుండి నుంచి చాంపియన్స్ ట్రోఫీ మొదలు.. ఉచితంగా చూసేయండిలా..



చాంపియన్స్ ట్రోఫీ సంరంభం మొదలవడానికి మరికొన్ని గంటల సమయమే మిగిలి ఉంది. గతేడాది టీ20 వరల్డ్ కప్ చూసి ఎంజాయ్ చేసిన అభిమానులు.. ఈసారి వన్డే ఫార్మాట్‌లో జరిగే మెగా ఈవెంట్‌ను చూసేందుకు రెడీ అవుతున్నారు. టాప్-8 టీమ్స్ పోటీపడే ఈ మెగా టోర్నీలో ప్రతి మ్యాచ్ థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియెన్స్ అందించడం ఖాయంగా కనిపిస్తోంది. ఫిబ్రవరి 19 నుంచి మొదలయ్యే ఈ టోర్నమెంట్‌లో భారత్ ఆడే మ్యాచులకు దుబాయ్ ఆతిథ్యం ఇస్తోంది. మిగతా మ్యాచులన్నీ పాకిస్థాన్‌లోనే జరుగుతాయి. ఈ నేపథ్యంలో ఈ మెగా టోర్నీని లైవ్ స్ట్రీమింగ్ ఎలా చేయాలో ఇప్పుడు చూద్దాం..స్ట్రీమింగ్ అందులోనే!చాంపియన్స్ ట్రోఫీ మ్యాచుల్ని ఉచితంగా చూసేందుకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అవకాశం ఇస్తోంది. ఐసీసీ.టీవీలో మెగా టోర్నీని ఫ్రీగా స్ట్రీమింగ్ చేసుకోవచ్చు. టోర్నీలోని అన్ని మ్యాచులను ఐసీసీ మ్యాచ్ సెంటర్‌లో చూడొచ్చు. ఐసీసీ-క్రికెట్ డాట్ కామ్ అనే వెబ్‌సైట్ ద్వారా బంతి బంతికి స్కోర్లను కూడా చెక్ చేసుకోవచ్చు. ఐసీసీ వెబ్‌సైట్, యాప్ ద్వారా టోర్నీలోని అన్ని మ్యాచులను రేడియోలో కూడా ఉచితంగా బ్రాడ్‌కాస్ట్ చేస్తున్నారు. మన దేశంలో చాంపియన్స్ ట్రోఫీ మ్యాచుల్ని జియోస్టార్ నెట్‌వర్క్ ప్రసారం చేయనుంది. 9 భాషల్లో..!డిజిటల్ ప్లాట్‌పామ్‌లో ఏకంగా 9 భాషల్లో చాంపియన్స్ ట్రోఫీ స్ట్రీమింగ్ కానుంది. ఇంగ్లీష్, హిందీ, మరాఠీ, హరియాణ్వీ, బెంగాలీ, భోజ్‌పురి, తమిళ్, తెలుగు, కన్నడ భాషల్లో మ్యాచుల్ని చూసేయొచ్చు. జియోస్టార్ యాప్‌లో మెగా టోర్నీ మ్యాచులు స్ట్రీమింగ్ కానున్నాయి. 4 మల్టీ కెమెరాల్లో మ్యాచుల్ని చూసే అవకాశం కల్పిస్తోంది జియోస్టార్.

# ఆపిల్‌ను అధిగమించిన రిలయన్స్.. ప్రపంచవ్యాప్తంగా రెండో స్థానం..

దేశంలోని ప్రముఖ వ్యాపార కంపెనీలలో రిలయన్స్ అదానీ, టీసీఎస్, మహీంద్రా వంటి పలు సంస్థల పేర్లు అనేక సందర్భాల్లో వింటుంటాం. అయితే రిలయన్స్ ఇండస్ట్రీస్ మాత్రం ఈసారి అరుదైన ఘనతను దక్కించుకుంది. ఫ్యూచర్ బ్రాండ్ ఇండెక్స్ 2024లో చరిత్ర సృష్టించింది. ఈ సూచికలో ప్రపంచంలోనే అతిపెద్ద కంపెనీల్లో ఒకటైన ఆపిల్‌ను వెనక్కి నెట్టి, రిలయన్స్ రెండో స్థానం దక్కించుకుంది.

ఒక భారతీయ కంపెనీ టాప్-3లో చోటు సంపాదించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ ర్యాంకింగ్‌లో రిలయన్స్ తన స్థానం



13 నుంచి ఏకంగా రెండో స్థానానికి ఎగబాకింది. ఈ క్రమంలో ఆపిల్, నైక్, వాల్ట్ డిస్నీ, నెట్‌ఫ్లిక్స్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్ వంటి కీలక సంస్థలను వెనక్కి నెట్టి ముందుకెళ్లింది.ఏడాదిలోనే..ఈ క్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రగతి అద్భుతంగా ఉందని చెప్పవచ్చు. ఒక సంవత్సరంలోనే ఈ కంపెనీ ర్యాంకింగ్‌లో 11 స్థానాలు ఎగబాకింది. 2023లో ఈ సంస్థ 13వ స్థానంలో ఉండగా, 2024లో ఆపిల్ వంటి ప్రపంచ బ్రాండ్లను వెనక్కి నెట్టి రెండో స్థానానికి చేరింది. కంపెనీ ప్రగతికి ప్రధాన కారణం పలు ఉత్పత్తులు సేల్స్ పెరగడంతోపాటు స్టాక్ మార్కెట్లో వాటి పనితీరు కూడా వృద్ధి చెందడమేనని తెలుస్తోంది. ఈ ర్యాంకింగ్‌లో మరో ప్రధాన మార్పు ఏమిటంటే అమెరికా ఆధిపత్యం తగ్గిపోవడం. 2014లో టాప్ 10 బ్రాండ్లలో ఎక్కువభాగం అమెరికాకు చెందినవే ఉన్నాయి. కానీ 2024 నాటికి టాప్ 10లో 4 మాత్రమే అమెరికా కంపెనీలు ఉన్నాయి.మొదటి స్థానంలో..2014లో టాప్ 10 బ్రాండ్లలో ఎక్కువభాగం అమెరికాకు చెందినవే ఉన్నాయి. కానీ 2024 నాటికి టాప్ 10లో నాలుగు మాత్రమే అమెరికా కంపెనీలు ఉన్నాయి. మరో ఐదు కంపెనీలు ఆసియా-పసిఫిక్‌మధ్యప్రాచ్య దేశాల నుంచి వచ్చాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బాలకృష్ణ మిస్సయిన మల్టీస్టారర్స్



తెలుగునాట అసలు సిసలు మల్టీస్టారర్స్ అంటే యన్టీఆర్ – ఏయన్నార్ కాంబినేషన్ లోనూ, తరువాత శోభన్ బాబు – కృష్ణ కలయికలోనూ రూపొందాయని చెప్పొచ్చు. ఆ తరువాత సమాన స్థాయి కలిగిన స్టార్స్ ఎవ్వరూ తెలుగు చిత్రాల్లో కలసి నటించలేదు. దాదాపు 37 ఏళ్ళ తరువాత జూ.యన్టీఆర్ రామ్ చరణ్ వంటి టాలీవుడ్ టాప్ స్టార్స్ కలసి నటించిన 'ట్రిపుల్ ఆర్' తోనే అసలైన మల్టీస్టారర్ వెలుగు చూసింది. అయితే ఒకానొక దశలో సూపర్ స్టార్ గా సాగుతున్న బాలకృష్ణ తనకు అన్ని విధాలా నాగార్జునపోటీదారుడు కావాలని కోరుకున్నారు. దాంతో కొందరు నిర్మాతలు బాలకృష్ణ– నాగార్జున కాంబోలో మల్టీస్టారర్ నిర్మించాలనీ ఆశించారు. ముఖ్యంగా 'గుండమ్మ కథ' రీమేక్ చేయాలని భావించారు. అయితే ఎందువల్లో అది కార్యరూపం దాల్చలేదు. కారణాలు ఏవైనా చిరంజీవి బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్ తరంలో ఎవరూ మరొకరితో కలసి నటించలేదు. అంతే కాదు తమ తరువాతి తరం స్టార్స్ తోనూ చిరంజీవి, బాలకృష్ణ కలసి నటించక పోవడం గమనార్హం! వెంకటేశ్ మాత్రం మహేశ్ కలసి 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు'లో నటించారు.సినిమా థియేటర్లు అదలా ఉంచితే బాలకృష్ణతోనూ మహేశ్ బాబు నటించే ఓ సినిమాకు ప్రయత్నాలు సాగాయట! ఆ ట్రయల్స్ వేసింది మరెవరోకాదు మహేశ్ కు 'పోకిరి'తో ఇండస్ట్రీ హిట్ అందించిన డైరెక్టర్ పూరీ జగన్నాథ్ మహేశ్ తో 'బిజినెస్ మేన్' అనే మరో మాస్ మసాలా చిత్రాన్ని కూడా తెరకెక్కించారు పూరి. ఆ తరువాత బాలకృష్ణ హీరోగా 'పైసా వసూల్' అనే సినిమానూ రూపొందించారు జగన్నాథ్. ఈ నేపథ్యంలోనే బాలయ్య, మహేశ్ కాంబోలో ఓ కథను రూపొందించి తెరకెక్కించే ప్రయత్నం చేశారు పూరి. ఆయన దర్శకత్వంలో నటించడానికి బాలయ్య, మహేశ్ ఇద్దరూ ఓకే చెప్పినట్టు సమాచారం. కాకపోతే, ఇద్దరు స్టార్స్ కు తగ్గ సబ్జెక్ట్ ను తయారు చేయడంలో పూరి విఫలమయ్యారు. అలా బాలయ్య, మహేశ్ కాంబో వెలుగు చూడలేకపోయింది.

# బాలీవుడ్ లో కేక పుట్టిస్తోన్న రశ్మిక!



ఎన్ని చెప్పినా సక్సెస్ ఇచ్చే కిక్కే వేరబ్బా! ప్రస్తుతం వరుస విజయాలతో కన్నడ భామ రశ్మిక మందణ్ణ (%=ఖంష్త్రఎఱఖ మీఖఅఖఅఖ%) బాలీవుడ్ లో కవాతు చేస్తోంది. రశ్మిక నాయికగా రూపొందిన తాజా హిందీ చిత్రం 'ఛావా' టాక్ ఎలా ఉన్నా భారీ వసూళ్ళు చూస్తోంది. దాంతో రశ్మిక కిట్ లో మరో హిట్ పడ్డట్టే! ఈ సినిమాకు ముందు రశ్మిక నటించిన 'ఏనిమల్' హిందీ చిత్రం బంపర్ హిట్ గా నిలచింది. ఇక 'పుష్ప–2' హిందీలో డబ్ అయి అక్కడా జయకేతనం ఎగురవేసింది. అలా వరుసగా మూడు బంపర్ హిట్స్ కొట్టేసిన రశ్మిక హిందీలో 'హ్యాట్రిక్' సొంతం చేసుకుందన్న మాట! ఇలా సౌత్ లాంగ్వేజెస్ లో సినిమాలు చేస్తూనే ఉత్తరాదిన కూడా విజయకేతనం ఎగరేసిన కన్నడ భామల్లో బి.సరోజాదేవి తరువాత రశ్మికనే ఆ స్థాయి సక్సెస్ సాధించిందని చెప్పవచ్చు.కన్నడసీమలో పుట్టిన భామలు, ఆ ప్రాంతానికి చెందిన ముద్దుగుమ్మలు సైతం బాలీవుడ్ ను భమ్ చిక భమ్ ఆడించిన వారున్నారు. అలాంటి వారిలో ఐశ్వర్యారాయ్ బచ్చన్ ముందుగా చెప్పుకోవాలి. ఈ మంగళూరు బ్యూటీ తమిళ చిత్రం 'ఇరువర్'తో పరిచయమైనా, బాలీవుడ్ బాట పట్టాకే బంపర్ హిట్స్ సొంతం చేసుకుంటూ సాగారామె. కొన్ని తెలుగు చిత్రాల్లోనూ మురిపించిన పొడుగుకాళ్ళ సుందరి శిల్పాశెట్టి సైతం మంగళూరు ముద్దుగుమ్మనే. ఆమె కూడా ఉత్తరాదిన సక్సెస్ రూటులో సాగిపోయారు. జెనీలియా డిసౌజా ముంబైలోనే కన్ను తెరచినా ఆమె కన్నవారు కన్నడనేలకు చెందినవారే! అలా ఆమె కూడా మంగళూర్ బ్యూటీ అని చెప్పొచ్చు. దీపికా పదుకొణే 'ఓం శాంతి ఓం' హిందీ చిత్రంతో బాలీవుడ్ కు పరిచయం అయ్యాక అక్కడే తన లక్ టెస్ట్ చేసుకుంటూ ఆమె కూడా వరుస విజయాలు చూశారు. ప్రస్తుతం బాలీవుడ్ టాప్ ఫైవ్ హీరోయిన్స్ లో తనకంటూ ఓ స్థానం సంపాదించారు దీపిక.సౌత్ లో ఒకప్పుడు టాప్ హీరోయిన్ గా వెలిగి, తరువాత తమిళనాడు ముఖ్యమంత్రి అయిన జయలలిత కూడా కన్నడనాటనే జన్మించారు. ఆమె మాతృభాష తెలుగు కావడం విశేషం! ఈమె కూడా ధర్మేంద్ర సరసన 'ఇజ్జత్' అనే సినిమాలో నటించి మురిపించారు.వీరందరి కన్నా మిన్నగా దక్షిణాది భాషల్లో నటిస్తూనే ఉత్తరాదిన సైతం తనదైన బాణీ పలికించిన కన్నడ నాయికగా బి.సరోజాదేవినే చెప్పుకోవాలి. "పైగామ్, ససురాల్, ఓపెరా హౌస్, హాంగ్ కాంగ్, ప్యార్ కియా తో డర్నా క్యా, బేటీ బేటే, దూజ్ కా చాంద్, ప్రీత్ న జానే రీత్, దిల్వార్, హరి దర్శన్" వంటి సినిమాల్లో బి.సరోజాదేవి నటించారు. అప్పటి టాప్ స్టార్స్ అయిన దిలీప్ కుమార్, రాజ్ కుమార్, రాజేంద్ర కుమార్, షమ్మీకపూర్, అజిత్ వంటి వారితో కలసి నటించారామె.సరోజాదేవి తరువాత అలా సాగుతున్న కన్నడ సుందరిగా ఇప్పుడు రశ్మిక నిలిచారు. సల్మాన్ ఖాన్ హీరోగా తెరకెక్కుతోన్న 'సికందర్'లోనూ 'థామ' అనే మరో హిందీ చిత్రంలోనూ రశ్మిక నటిస్తున్నారు.

# శివకార్తికేయన్ బహుముఖ ప్రజ్ఞ

ప్రతిభ ఎక్కడ ఉన్నా పట్టుకు వచ్చి పట్టం కట్టడంలో ముందుంటారు తెలుగువారు. అలా ఈ మధ్యకాలంలో తెలుగువారి అభిమానం చూరగొన్న తమిళ హీరో ఎవరంటే శివకార్తికేయన్ అనే చెప్పాలి. గత యేడాది శివకార్తికేయన్ నటించిన 'అమరన్'తమిళంతో పాటు తెలుగులోనూ విజయఢంకా మోగించింది. అలాగే తెలుగు చిత్రం 'కౌసల్యా కృష్ణమూర్తి' లో కీలక పాత్ర ధరించారు శివకార్తికేయన్. 'అమరన్' చిత్రం 300 కోట్లు పోగేయడంతో తమిళ టాప్ స్టార్స్ సరసన చేరిపోయారు శివ కార్తికేయన్. ఫిబ్రవరి 17న నలభై ఏళ్ళు పూర్తి చేసుకున్న శివకార్తికేయన్ పట్టుదల చూస్తే అది భావితరాలకు ఓ స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పవచ్చు.ఇంతకూ కథేమిటంటే – శివకార్తికేయన్ కు సినిమా బ్యాగ్రౌండ్ ఏమీ లేదు. సినిమాల పట్ల ఆసక్తితో చిన్నప్పటి నుంచీ మిమిక్రీ చేస్తూ స్కూల్ లో ఆకట్టుకున్నాడు. తరువాత అదే అతనికి చిత్రసీమలో ఆదరువు అయింది. కొందరు స్టార్స్ కు తమిళంలో డబ్బింగ్ చెప్పారు. ఆ పై నటునిగా ప్రయత్నం చేస్తే కొన్ని సినిమాల్లో అవకాశాలు వచ్చినట్టే వచ్చి చివరి నిమిషంలో మిస్ అయ్యాయి. కొన్నిట్లో ఏదో చిన్న రోల్ అయినా చేద్దామని ఆశిస్తే, సదరు చిత్రాల్లోని క్యారెక్టర్స్ ఎడిటింగ్ కత్తెరకు గురయ్యాయి. అయినా పట్టువదలని విక్రమార్కునిలా ముందుకు సాగి యాంకర్ గా తమిళ ప్రేక్షకుల మన్ననలు పొందిన శివ కార్తికేయన్ ప్రస్తుతం తన బహుముఖ ప్రజ్ఞతో అలరిస్తున్నారు. తొలిసారి 'మెరీనా' సినిమాతో తెరపై కనిపించిన శివకార్తికేయన్ 'రెమో' డబ్బింగ్ మూవీతో తెలుగువారిని ఆకట్టుకున్నారు. అప్పటినుంచీ తెలుగులోనూ మెల్లగా తన మార్కెట్ పెంచుకుంటూ వస్తున్నారు శివకార్తికేయన్. నటునిగా పదమూడేళ్ళ ప్రయాణం పూర్తి చేసుకున్న శివకార్తికేయన్ గాయకునిగా, గీత రచయితగా, నిర్మాతగా విజయం సాధించారు. త్వరలోనే మెగాఫోన్ పట్టే ప్రయత్నంలోనూ శివ ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం 200 కోట్ల బడ్జెట్ తో మురుగుదాస్ దర్శకత్వంలో ఎన్వీ ప్రసాద్ నిర్మిస్తున్న 'మదరాసి' సినిమాలో నటిస్తున్నాడు. అలాగే సుధ కొంగర దర్శకత్వంలో 'పరాశక్తి'లోనూ నటిస్తున్నాడు. ఫిబ్రవరి 17న బర్త్ డే జరుపుకున్న శివ కార్తికేయన్ పై కురిశాయి.




# విజయ్ దేవరకొండ కుంభమేళా




టాలీవుడ్ కథానాయకుడు విజయ్ దేవరకొండ కుటుంబ సభ్యులతో కలిసి ఇటీవల మహా కుంభమేళాలో (%మీఖష్త్రు ఖబఎష్ట్ర% –2025) పాల్గొన్న సంగతి తెలిసిందే! తల్లి మాధవితో కలిసి ఆయన ప్రయాగ్‌రాజ్ వెళ్లి పుణ్యస్నానమాచరించారు. అనంతరం ఆయన కాశీ విశ్వనాథుని దేవాలయాన్ని సందర్శించారు. ఈ ఆధ్యాత్మిక ప్రయాణాన్ని ఉద్దేశించి తాజాగా ఆయన ఎక్స్ వేదికగా ఫొటోలు షేర్ చేశారు. కాశీలో అల్లు అర్జున్ సతీమణి స్నేహారెడ్డి దర్శకుడు వంశీ పైడిపల్లి, స్నేహితులతో ఫొటోలు దిగారు. "2025 కుంభమేళా మన సంస్కృతి సంప్రదాయాలతో మమేకమవుతూ సాగిన ప్రయాణం. ఇందులో నా బృందంతో ఎన్నో మధుర జ్ఞాపకాలు పొందుపరచుకున్నాను. అమ్మతో కలిసి పూజల్లో పాల్గొనడం చాలా ప్రత్యేకంగా అనిపించింది. అదే విధంగా నాకెంతో ఇష్టమైన స్నేహితులతో కాశీకి వెళ్లొచ్చాను" అని విజయ్ దేవరకొండ రాసుకొచ్చారు.మరోవైపు, మహాకుంభమేళా లో సినీ తారలు భారీగా పాల్గొని పుణ్య స్నానమాచరించారు. తాజాగా అల్లు అర్జున్ సతీమణి స్నేహ రెడ్డి కూడా ఇటీవల కాశీ వెళ్లొచ్చిన విషయం తెలిసిందే. తన కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలిసి కాశీ విశ్వనాథుని సందర్శించుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఆమె ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పోస్ట్ చేయగా వైరల్ అవుతున్నారు. జయ్ దేవరకొండ వరుస పరాజయాలతో సతమతమవుతున్నారు. ప్రస్తుతం ఆయన దృష్టి అంతా 'కింగ్‌డమ్'పైనే ఉంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. విజయ్ దేవరకొండ నటిస్తున్న 12వ చిత్రమిది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే సమాచారం.

# టాలీవుడ్‌లో హీరోతో.. టీమ్‌తోనూ ఇబ్బంది పడ్డాను..



అంటూ 'కొత్తబంగారు లోకం'లో డిఫరెంట్ స్లాంగ్‌తో అలరించింది శ్వేతా బసు ప్రసాద్ మొదటి సినిమాతోనే కుర్రకారును హృదయాల్లో ప్రత్యేక క్రేజ్ తెచ్చుకుంది. కొన్నేళ్ళుగా ఆమె తెలుగు సినిమాకు దూరంగా ఉంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్ గురించి మాట్లాడారు. ఒక తెలుగు సినిమా సెట్‌లో దారుణంగా అవమానించారని అన్నారు. ఆ సెట్‌లో ప్రతిఒక్కరూ శరీరాకృతి విషయంలో ఎంతగానె ఎగతాళి చేశారని చెప్పారు. ఆ మాటలు ఎంతగానో బాధించాయని ఆవేదన వ్యక్తం చేశారు."నటిగా నేను సంతృప్తిగానే ఉన్నా. నాకు నచ్చిన సినిమాలు చేశాను. ప్రస్తుతం టెలివిజన్ ఇండస్ట్రీలో రాణిస్తున్నాను. కెరీర్ పరంగా ఇబ్బందిపడిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా ఒక తెలుగు సినిమా సెట్‌లో చాలా ఇబ్బందిపడ్డా. హీరోతో పోలిస్తే నేను ఎత్తు తక్కువగా ఉన్నానని సెట్‌లో ఉన్న ప్రతిఒక్కరూ నన్ను ఎగతాళి చేసేవారు. హీరో ఆరడుగులు ఉంటే ఈవిడేమో 5 అడుగులు ఉందని కామెంట్ చేసేవారు. ఇక, హీరోతో వచ్చిన సమస్య మరో స్థాయిలో ఉండేది. అతను ప్రతి సన్నివేశాన్ని మార్చేస్తుండేవాడు. గందరగోళానికి గురి చేసేవాడు. రీటేక్స్ ఎక్కువగా తీసుకునేవాడు. తెలుగులో డైలాగ్స్ చెప్పలేకపోయేవాడు. నిజం చెప్పాలంటే నాక్కూడా తెలుగు సరిగ్గా రాదు. కానీ, నేను ఏదో ఒకరకంగా డైలాగ్స్ నేర్చుకొని షూట్‌లో నడిపించేదాన్ని. అతను మాత్రం అలా కాదు. మాతృభాష తెలుగే అయినప్పటికీ అతనికి భాషపై పట్టు లేదు కానీ, నన్ను మాత్రం నా కంట్రోల్‌లో లేని నా ఎత్తు గురించి కామెంట్ చేసేవాడు. ఎత్తు అనేది వారసత్వంగా వస్తుంది.

# రాజమౌళి, సందీప్ వంగాపై కరణ్ జోహార్ సంచలన వ్యాఖ్యలు



ట్రిపుల్ ఆర్ చిత్రాలతో జాతీయ స్థాయిలో సత్తా చాటిన దర్శక ధీరుడు రాజమౌళి పై బాలీవుడ్ దర్శక నిర్మాత కరణ్ జోహార్ ఓ ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. చిత్రం ఏమంటే... ఈ సినిమాలను హిందీలో పంపిణీ చేసింది కరణ్ జోహార్ కు చెందిన ధర్మా ప్రొడక్షన్సే! రాజమౌళినే కాదు... పనిలో పనిగా కరణ్ జోహార్... 'యానిమల్' దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ను, 'గదర్' దర్శకుడు అనిల్ శర్మ ను కూడా ఏకిపారేశాడు. అయితే... ఈ కోటింగ్ ను చాలా సుతిమెత్తగా వేశాడు.రాజమౌళి దర్శకత్వం వహించిన సినిమాలను చూస్తే... అందులో అసలు లాజిక్కే ఉండదని తేల్చేశాడు కరణ్ జోహార్. అలానే ఈ మధ్య వచ్చిన 'యానిమల్' సైతం అలాంటి సినిమానే అన్నాడు. ఇక అనిల్ శర్మ తెరకెక్కించిన 'గదర్', 'గదర్ –2' చిత్రాలైతే మరీ దారుణం అన్నాడు. ఓ వ్యక్తి బోర్ పంపుతో వెయ్యిమందిని ఎదుర్కోవడం అనేది ఈ సినిమాలో చూస్తామని, నిజ జీవితంలో ఇలాంటివి సాధ్యామా?అని ప్రశ్నించాడు. మళ్ళీ ఈ ప్రశ్నకు తనే సమాధానం చెబుతూ, 'దర్శకుడు అనిల్ శర్మ... సన్నీడియోల్ మాత్రం అలా ఎదుర్కోగలడనే భావన ప్రేక్షకులకు తెలిపాడు.

# బ్రహ్మానందం కొడుక్కి కలిసిరాని నయా సాల్



పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం అత్యధిక చిత్రాలలో నటించిన హాస్యనటుడిగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లోనూ చోటు దక్కించుకున్నారు. ఆయన పెద్ద కొడుకు రాజా గౌతమ్ తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ నటుడిగా సినిమాల్లో చేస్తుంటే.. చిన్న కొడుకు సిద్ధార్థ్ దర్శకత్వ శాఖలో రాణించేందుకు కృషి చేస్తున్నాడు. రాజా గౌతమ్ ప్రముఖ సినిమాటోగ్రాఫర్ శ్రీనివాసరెడ్డి కుమార్తె ను ప్రేమ వివాహం చేసుకున్నాడు. తన మనవడికి అన్నీ వాళ్ళ తాత పోలికలే వచ్చాయని, సెల్ ఫోన్ లో ఫోటోలను అద్భుతంగా తీస్తుంటాడని బ్రహ్మానందం ఆ మధ్య అన్నారు. ఇదిలా ఉంటే... రాజా గౌతమ్ మాత్రం ఇరవై యేళ్ళు గడిచినా సరైన బ్రేక్ రాక ఇంకా తడబడుతూనే ఉన్నా డు. అప్పుడెప్పుడో 2004లో అతని మొదటి సినిమా 'పల్లకిలో పెళ్ళికూతురు'విడుదలైంది. డాన్స్ మాస్టర్ సుచిత్ర దర్శకురాలిగా పరిచయం అయిన ఈ మూవీకి కె. రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షకుడిగా వ్యవహరించారు. ఈ సినిమా ఫర్వాలేదనిపించింది. ఆ తర్వాత మాత్రం రాజా గౌతమ్ కాన్సెప్ట్ ఓరియంటెడ్ మూవీస్ కే ప్రాధాన్యమిస్తూ వచ్చాడు. నటుడిగా అతనికి ఇందులో కొన్ని సినిమాలు పేరు తెచ్చిపెట్టినా కమర్షియల్ సక్సెస్ ను మాత్రం అందుకోలేకపోయాడు.ఈ యేడాది పరిస్థితి మరీ దారుణం. రాజా గౌతమ్ మూడేళ్ళ క్రితం చేసిన 'బ్రేక్ అవుట్'మూవీ థియేటర్ లో విడుదల కాలేదు. ఎట్టకేలకు ఈ యేడాది జనవరి 9న ఇది ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ అయ్యింది. అయితే... సినిమాలో అత్యధిక సమయం రాజా గౌతమ్ మాత్రమే ఉండటం.... మిగిలిన రెండు మూడు పాత్రలు జస్ట్ ఇలా వచ్చి అలా వెళ్లిపోవడంతో చేయలేకపోయారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861